

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 213 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, నవంబర్, 7, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే

# మాలక్ష్యం..

### తెలంగాణ గురుకుల విద్యార్థులకు

## ముఖ్యమంత్రి కీలక పిలుపు





హైదరాబాద్,నవంబర్,6, తెలంగాణ పత్రిక

తెలంగాణ గురుకుల విద్యార్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యమని అన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్, ఆ స్కిల్స్‌తో ఉద్యోగాలు లభిస్తాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్‌లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్, అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. అందుకే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్లు వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 21 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం, 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని అన్నారు. దేశ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌నిర్మిస్తున్నట్లు చెప్పారు.

## ఫలించిన ట్రంప్

# మ్యాజిక్..



> అధ్యక్ష ఎన్నికల్లో జయభేరి...! రెండోసారి అధ్యక్ష పీఠం అధిరోహించనున్న స్టేబుల్ జీనియస్ అమెరికా ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదు
> \- డొనాల్డ్ ట్రంప్

### అమెరికా 47వ అధ్యక్షుడిగా

# డొనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్,నవంబర్ 06: అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ సత్తా చాటింది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠాన్ని అధిరోహించనున్నారు. ఎన్నికల ఫలితాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉన్నప్పటికీ.. ఇప్పటివరకు అందుతున్న లెక్కల ప్రకారం రిపబ్లిన్ పార్టీ మెజార్టీ మార్క్‌కు అవసరమైన ఎలక్టోరల్ ఓట్లలో ఆధిక్యాన్ని కనబరుస్తోంది. దీంతో అమెరికా తదుపరి అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టడం లాంఛనమే కానుంది. డెమోక్రటిక్ అభ్యర్థి కమల హారీస్ విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగినప్పటికీ అమెరికా ప్రజలు ట్రంప్ వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. 538 ఎలక్టోరల్ ఓట్లు ఉన్న అమెరికాలో అధ్యక్షుడిగా గెలవాలంటే 270 ఓట్లు సాధించాలి. దాదాపు 280 ఓట్లకు పైగా ఆధిక్యాన్ని రిపబ్లికన్ పార్టీ కనబరుస్తోంది. దీంతో అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ఎన్నికలు ఎంతో ఉత్కంఠను, ఆసక్తిని రేపాయి. 2017 నుంచి 2021 వరకు అమెరికా 45వ అధ్యక్షుడిగా ట్రంప్ పనిచేశారు.



## కంగ్రాట్స్

# మై ఫ్రెండ్

### ట్రంప్‌కు మోదీ అభినందనలు

న్యూఢిల్లీ,నవంబర్ 06: అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపుగా ఖాయమైంది. ఆయన మెజార్టీ మార్క్‌కు అతి చేరువలో ఉన్నారు. ఈ సందర్భంగా ట్రంప్‌నకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు తగ్గట్టుగా.. భారత్-యూఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసిపనిచేద్దాం. ప్రపంచ శాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం" అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే గతంలో పలు వేదికల్లో ఇద్దరు కలిసి దిగిన చిత్రాలను పంచుకున్నారు.

ఇదిలా ఉంటే.. ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో విజయానికి అతి సమీపంలో ఉన్నారు. మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే అధ్యక్షుడిగా ట్రంప్ విజయం ఖరారైనట్లే. ఈ సందర్భంగా ఆయన తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు.

"ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను" అని అన్నారు.

## పిఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం

హైదరాబాద్,నవంబర్,6, తెలంగాణ పత్రిక : ప్రతిభావంతులైన విద్యార్థులకు కేంద్రం శుభవార్త చెప్పింది. పిఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోద ముద్ర వేసింది. నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించడంలో ఆర్థిక వనరుల కొరత విద్యార్థులను అడ్డుకోకుండా చూసేందుకు వారికి ఆర్థిక సహాయం అందజేయడం పథకం లక్ష్మని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ పథకం కింద నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థల (క్యుహెచ్ఇఐలు)లో ప్రవేశం పొందే ఎవరైనా కోర్సుకు సంబంధించిన ట్యూషన్ ఫీజు, ఇతర ఖర్చుల పూర్తి మొత్తానికి బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి హామీ రహిత, గ్యారంటర్ రహిత రుణాలు పొందేందుకు అర్హులు అవుతారు. 'నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసనకు దేశంలోని ఏ యువతనూ ఆర్థిక ఇబ్బందులు నిరోధించకుండా చూసేందుకు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసే పిఎం విద్యాలక్ష్మి పథకాన్ని మంత్రివర్గం ఆమోదించింది ' అని వైష్ణవ్ ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

## కమల సిగలోనే కాలిఫోర్నియా..

## సొంత రాష్ట్రం మళ్లీ డెమోక్రట్లదే



వాషింగ్టన్,నవంబర్ 06: అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్‌ల మధ్య హెూరాహెూరీ పోరు కొనసాగుతోంది. ఇద్దరి మధ్య ఓట్ల శాతం, ఎలక్టోరల్ ఓట్లలో స్వల్ప తేడా మాత్రమే కనిపిస్తోంది. ఫలితాలు వెల్లడవుతున్న క్రమంలో కమలా హారిస్ తొలుత వెనకబడినట్లు కనిపించినప్పటికీ.. కాలిఫోర్నియా ఫలితం ఆమె ఖాతాలో పడటంతో ఆధిక్యం ఒక్కసారిగా పెరిగింది.

దేశంలో అత్యధిక ఎలక్టోరల్ ఓట్లున్న కాలిఫోర్నియా (54)లో ఆమె విజయం ఖరారైనట్లు మీడియా సంస్థలు వెల్లడించడం డెమోక్రట్లకు భారీ ఊరట కలిగించింది. ఇక్కడి సెనెట్ స్థానం, ప్రతినిధుల సభ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలోనూ డెమోక్రటిక్ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. గోల్డెన్ స్టేట్‌గా పేరుగాంచిన కాలిఫోర్నియాను అధ్యక్ష ఎన్నికల్లో కీలక రాష్ట్రంగా భావిస్తారు. ఇక్కడ కమలా హారిస్ గెలుస్తారని సర్వేలు ముందుగానే అంచనా వేశాయి.

ఇక్కడ రిపబ్లికన్లతో పోలిస్తే నమోదిత డెమోక్రట్ల సంఖ్య చాలా ఎక్కువ. రాష్ట్రస్థాయిలోనూ, కాంగ్రెస్‌లోనూ డెమోక్రట్ ప్రతినిధుల ప్రాతినిధ్యం అధికంగా ఉంటుంది. అధ్యక్ష ఎన్నికల్లో 1988 నుంచి ఏ రిపబ్లికన్ అభ్యర్థి కూడా కాలిఫోర్నియాలో విజయం సాధించలేదు.

## విద్యార్థుల ప్రాణాలంటే ప్రభుత్వానికి పట్టింపు లేదా..?





### రేవంత్ సర్కార్‌ను నిలదీసిన హరీశ్‌రావు

హైదరాబాద్,నవంబర్,6, తెలంగాణ పత్రిక : వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 60 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటన మరువకముందే నేడు మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరో ఘటన చోటు చేసుకోవడం దారుణమని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన ఘటన బాధ కలిగిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పదేపదే ఇలాంటి ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం శోచనీయం.

## నిద్రమత్తు వీడి.. రోడ్లను రిపేర్లు చేయండి

### ఆర్అండ్ బీ అధికారులపై కోమటిరెడ్డి సీరియస్



హైదరాబాద్,నవంబర్,6, తెలంగాణ పత్రిక : వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్అండ్ బీ ఆఫీసర్లపై అగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ ఆర్అండ్ బీ అధికారులతో రివ్యూ మీటింగ్ అధికారుల తీరుపై మండిపడ్డారు. నిద్రమత్తు వీడి..దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. మాటలు వద్దని రిజల్ట్?మాత్రమే కావాలని అధికారులపై ఫైర్అయ్యాడు. మీరేమో ప్రతి రివ్యూలో రోడ్లు బాగున్నాయని చెబుతారు..ప్రజలు రోడ్లు బాగాలేవంటు న్నారని..ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి..నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ప్యాచ్‌వర్క్ చేయడానికి ఇంత లేట్ ఎందుకు అవుతుందని ప్రశ్నించారు. పార్ట్‌హెూల్స్ నింపకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు.

### ప్రత్యేక హెూదాను పునరుద్ధరించాలనే తీర్మానాన్ని ఆమోదించిన

# జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ

**జమ్మూ అండ్ కాశ్మీర్,నవంబర్ 06:** బిజెపి ప్రభుత్వం 2019ఆగస్టు 5వ తేదీన రాష్ట్ర ప్రత్యేక హెూదాను రద్దుచేసింది. 370 అధికరణ రద్దుతో దాదాపు పదేళ్లకుపైగా జమ్మూకాశ్మీర్ రాష్ట్రం రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజనకు గురైంది. అయితే తాజాగా ఎన్నికైన ప్రభుత్వం మళ్లీ ప్రత్యేక హెూదా పునరుద్ధరణకు పూనుకుంది. బుధవారం జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హెూదాను పునరుద్ధరించాలని కోరుతూ ప్రవేశపెట్టిన చారిత్రాత్మక తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ఉపముఖ్యమంత్రి సురీందర్ చౌదరి ప్రవేశపెట్టారు. అయితే ఈ తీర్మానాన్ని బిజెపి సభ్యులు వ్యతిరేకించారు. అయినప్పటికీ మెజార్టీ సభ్యులు ప్రత్యేక హెూదా తీర్మానానికి ఆమోదం తెలిపారు. కాగా, అసెంబ్లీలో డిప్యూటీ సిఎం సురీందర్ చౌదరి ప్రత్యేక హెూదా తీర్మానం ప్రవేశపెట్టబోయే ముందు మాట్లాడుతూ.. 'జమ్మూకాశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృతి హక్కులను పరిరక్షించే ప్రత్యేక హెూదా రాజ్యాంగ హామీల ప్రాముఖ్యతను శాసనసభ పునరుద్ఘాటిస్తుంది. ప్రత్యేకహెూదా తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేస్తుంది. రాష్ట్ర ప్రత్యేక హెూదా, రాజ్యాంగ హామీలను పునరుద్ధరించడానికి, రాజ్యాంగ యంత్రాలను రూపొందించడానికి జమ్మూ కాశ్మీర్ ప్రజల మద్దతుతో ఎన్నికైన ప్రతినిధులతో చర్చలు ప్రారంభించాలని ఈ అసెంబ్లీ భారత ప్రభుత్వాన్ని కోరింది. పునరుద్ధరణకు సంబంధించిన ఏదైనా ప్రక్రియ జాతీయ ఐక్యతను, జమ్మూకాశ్మీర్ ప్రజల న్యాయబద్ధమైన ఆకాంక్షలను రెండింటినీ కాపాడుతుంది' అని ఆయన అన్నారు. ప్రత్యేక హెూదా తీర్మానానికి స్వతంత్ర పీపుల్స్ కాన్ఫరెన్స్ (పిసి) చీఫ్ సజాద్ లోన్, పిడిపి శాసనసభ్యులు మద్దతు ఇచ్చారు. బిజెపి నేత శర్మ నేతృత్వంలోని నేతలు ఈ తీర్మానానికి అభ్యంతరం తెలిపారు.



# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపాలి. కలెక్టర్ రాహుల్ రాజ్

దళారులకు నమ్మి రైతులు మోసపోవద్దు
సర్వేకు వచ్చే అధికారులకు ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలి
పశువులకు వచ్చే వ్యాధులను అరికట్టడంలో పశువర్ధక సిబ్బంది దృష్టి సారించాలి
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**(మెదక్ జిల్లా టేక్మాల్ నవంబర్ 06: తెలంగాణ పత్రిక** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా నిర్వహించేందుకు పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఎల్లుపేట్ లోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోరంపల్లి గ్రామంలో కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను, టేక్మాల్ మండల కేంద్రంలో పశు వైద్యశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మండలంలో వరి ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా నిర్వహణకు అధికారులకు పలు సూచన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులను ఏమైనా ఇబ్బందులు సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల పరిధిలోని కోరంపల్లి గ్రామంలో కుల గణన సమగ్ర సర్వే ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. కుల గణన సమగ్ర సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈనెల 6 నుండి 8 వరకు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి ఇంటి కుటుంబ జాబితాను రూపొందించడం జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్ల ను అడిగి నివృత్తి సమాచారాన్ని చేసుకోవాలన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇంటి జాబితా తయారీ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించినట్లుగా ఆ ఇంటికి స్టిక్కర్ ను అతికించాలని చెప్పారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమాని నుంచి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సర్వే కు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. అనంతరం టేక్మాల్ మండల కేంద్రంలో పశు వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి పశువులకు కాలా అనుకూలంగా వేయవలసిన వ్యాక్సినేషన్ వివరాలను అడిగి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్య సేవల కార్యకలాపాలను మెరుగుపరచడం విస్తరించడం నాణ్యమైన పశు వైద్య సేవలను అందించడంపై పశువులకు వచ్చే వ్యాధులను అరికట్టడంలో పశువర్ధక సిబ్బంది దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా డిఆర్డిఓ. విడి శ్రీనివాసరావు,టేక్మాల్ తహసీల్దార్ తులసి రామ్, ఎంపిడివో విఠల్,ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఐకేపీ ఏపిఎం రామకృష్ణ, ఎన్యుమరేటర్లు పశువైద్య సిబ్బంది, అధికారులు రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికై ఎల్లవేళలా కృషి

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే





**సుల్తానాబాద్, నవంబర్06 (తెలంగాణ పత్రిక):**సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు సెంటర్ ను స్థానిక నాయకులతో, జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా విజయరమణా రావు మాట్లాడుతూ,జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి, సేకరణను అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 3 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరిస్తారని, 8 నుండి 12 వరకు మ్యాచర్ తో పత్తిని తీసుకువస్తే క్వింటాలు కు రూ. 7,500 లు ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చని అన్నారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 5 వందల చొప్పున బోనస్ చెల్లిస్తామని, ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అటు వడ్లు, ఇటు పత్తి కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను ఫోన్ ద్వారా నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ వైస్ చైర్మన్ లు, మార్కెట్ డైరెక్టర్లు జిల్లా మార్కెట్ అధికారులు, మార్కెట్ సెక్రెటరీ, సీసీఐ అధికారులు, పత్తి మిల్లు యజమాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్,అబ్బయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో మాధవి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, సురేందర్, దాసరి రమేష్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ,మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం

-ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 6, (తెలంగాణ పత్రిక)వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా మల్లారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మణిదీప్ పాల్గొని మల్లారం గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి, ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఒక్కరు పోషక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వ్యాయామం చేయటం ఆటలు ఆడటం ప్రతిరోజు కొంత దూరం నడవటం వంటి ఆరోగ్యకరమైనటువంటి అలవాట్లు అలవర్చుకోవాలి అన్నారు. అనంతరం డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు రాకుండా అదే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. అనంతరం మల్లారం గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం లోని రోడ్ల పక్కన రైతు వేదికలో మొక్కలు నాటారు. ఈ హరితహారం కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమార్ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంపొందించడం భూతాపాన్ని నివారించుటలో పచ్చని చెట్లు ప్రధాన పాత్రను పోషిస్తాయి అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి ఒక్కరూ విధిగా తమ పరిసరాలలో పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలి అన్నారు. తర్వాత విద్యార్థులు రాత్రి జరిగేటువంటి క్యాంపు ఫైర్ సాంస్కృతిక కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమం అధికారులు డాక్టర్ ఎం రాంప్రసాద్, డాక్టర్ పి రెడ్డి ప్రియ, డాక్టర్ టి శ్రావణ్ కుమార్, గ్రామ ప్రజలు, కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.








# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలి

-సర్వేలో బాగంగా ప్రతి ఇంటికి వేస్తున్న నంబర్లు సరిగ్గవేయాలి
-సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిచూసుకుని వేయాలి
-ఉపాధ్యాయులు పాఠశాల సమయం అయిపోయిన తర్వాతే సర్వేలో పాల్గొనాలి
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మదనాపురం మండల పరిధిలోని బాలకిష్టాపూర్, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్, అమరచింత మున్సిపాలిటీ లోని 8 వ వార్డుల్లో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు .స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లో సర్వే మొదలు పెట్టాలని, సర్వే గురించి గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు. ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికీ స్టికర్లు అతికించాలని సూచించారు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిచూసుకుని వేయాలన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ లో ఎన్ని బ్లాక్స్ ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా, 31బ్లాక్స్ ఉన్నాయి, వాటిలో 26బ్లాక్స్ కు టీచర్లు ఎన్యూమరేటర్లుగా ఉన్నారని మునిసిపల్ కమీషనర్ బదులిచ్చారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయం అయిపోయిన తర్వాతే సర్వేలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి,తహసీల్దార్ చాంద్ పాషా,మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే ప్రారంభోత్సవంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:06( తెలంగాణ దినపత్రిక )** నర్సాపూర్ మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన కుల గణన సర్వే ప్రారంభోత్సవంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కుల గణన చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చాము...ఇచ్చిన హామీని నేర వేరుస్తున్నాము నేడు కుల గణన ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. ప్రజలు కూడా కుల గణనకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. నేటి నుంచి ఈనెల 8 వరకు మూడు రోజులపాటు ఇండ్ల జాబితా నమోదు (హౌస్‌లిస్టింగ్) కార్యక్రమం చేపడుతారు అన్నారు. గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామం (ఆవాసం) పేర్లను కోడ్ రూపంలో సేకరిస్తారు. వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి పేరు కూడా హౌస్ లిస్టింగ్‌లో నమోదు చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటిస్తారు. ఈ నెల 9 నుంచి ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. కాగా, ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్‌కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ, వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్‌కు తెలపాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ ఎంపీడీఓ, రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు నీటి సౌకర్యం కల్పించిన సిఎన్ఆర్ ఫ్యామిలీ



**దుబ్బాక ప్రతినిధి,నవంబర్06(తెలంగాణ పత్రిక):**దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు

.తాజాగా ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ గ్రామస్తుల దృష్టికి తీసుకెళ్లగా సిఎన్ఆర్ ఫ్యామిలీ పాఠశాలకు బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ తో కలిసి సిఎన్ఆర్ ఫ్యామిలీ మెంబర్ గన్నెబోయిన సతీష్ గౌడ్ కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు.

విద్యార్థుల సమస్యను దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన సిఎన్ఆర్ ఫ్యామిలీకి విద్యార్థుల పక్షాన హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యువత కండ్లకొయ్య రాజశేఖర్, నవీన్, బాబు, అశోక్ , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో మహిపాల్

కొల్చారం నవంబర్:06 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా కొల్చారం మండలంలో బుధవారం నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ పర్యటించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ధాన్యం తూకం ప్రారంభించి వెను వెంటనే లారీల ద్వారా ధాన్యం బస్తాలను తరలించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గఫర్ మియా, సివిల్ సప్లై డిటి ప్రణతి, ఆర్ ఐ ప్రభాకర్ , సొసైటీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

## ముదురుపాకాన దౌత్యయుద్ధం...!

ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత దౌత్యాధికారులను 'పరిశీలించవలసి ఉన్న వ్యక్తుల జాబితా' లో కెనడా ప్రభుత్వం చేర్చడంతో అసలే అంతంత మాత్రంగా ఉన్న కెనడా– భారత్ సంబంధాలు మరింత క్షీణించాయి. కెనడా ప్రభుత్వ నిర్ణయంతో ఆగ్రహించిన భారత్.. ఆ దేశానికి చెందిన ఆరుగురు దౌత్యవేత్తలను దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఆదేశాలు జారీ చేయడంతోపాటు కెనడాలో ఉన్న భారత దౌత్యవేత్తలను వెనక్కి రప్పించాలని నిర్ణయం తీసుకుంది. బ్రిటిష్ కొలంబియాలోని ఒక గురుద్వారా వద్ద ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను గత ఏడాది గుర్తు తెలియని దుండగులు కాల్చిచంపారు. ఈ హత్యకు భారత ఏజెంట్లే కారణమంటూ కెనడా ప్రభుత్వం చేసిన ఆరోపణలు ఇరు దేశాల మధ్య అగ్గిరాజేశాయి. అది మొదలు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అడపాదడపా భారత ప్రభుత్వంపై నోరు పారేసుకుంటున్నారు. నిజ్జర్ హత్య కేసులో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు అందించవలసిందిగా భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తులను పెడచెవిన పెడుతూ వస్తున్న ట్రూడో, భారత్‌పై తన విమర్శలకు పదును పెడుతున్నారే తప్ప, పకడ్బందీగా దర్యాప్తు జరిపి నిజానిజాలను వెలికితీసే ప్రయత్నం చేయడం లేదు. ట్రూడో 2015లో ప్రధానిగా అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ భారత ప్రభుత్వానికి వ్యతిరేక వైఖరినే అవలంబిస్తున్నారు. ఈ విషయంలో ఆయన తన తండ్రి, మాజీ ప్రధాని పియరే ట్రూడో అడుగుజాడల్లో నడుస్తున్నారు. 1985 లో ఎయిరిండియా విమానం కనిష్కను దారి మళ్లించి, లండన్‌లో దిగడానికి ముందు పేల్చివేసిన ఖలిస్తానీ ఉగ్రవాది పర్మార్‌ను పియరే ట్రూడో వెనకేసుకు వచ్చే ప్రయత్నం చేసి, ఇంటాబయటా అప్రదిష్టపాలయ్యారు. ఇప్పుడు ఆయన కుమారుడు జస్టిన్ ట్రూడో కూడా కెనడాలో తిష్ట వేసుకుకూర్చుని, భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఖలిస్తానీ నేతలకు కొమ్ముకాస్తున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందునుంచే సిక్కు సంతతి ప్రజలు కెనడాకు వలసవెళ్లడం మొదలైంది. 1970 దశకంలో అక్కడి వలస చట్టాలను సరళతరం చేయడంతో సిక్కుల వలసలు మరింత పెరిగాయి. అదే సమయంలో ఖలిస్తాన్ ఉద్యమంపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో అనేకమంది ఉగ్రవాద నేతలు కెనడాకు వలస వెళ్లిపోయారు. నిజ్జర్, పర్మార్ వంటి వారు ఆ కోవకే చెందినవారే. ప్రస్తుతం కెనడాలో ఏడున్నర లక్షల మందికి పైగా సిక్కులు నివసిస్తున్నారు. అక్కడి ఓటు బ్యాంకు రాజకీయాలపై సిక్కుల ప్రభావం ఎంతో ఎక్కువ. దీంతో అధికారంలోకి ఎవరు వచ్చినా సిక్కుల మద్దతుకోసం వెంపర్లాడటం పరిపాటిగా మారింది. ప్రస్తుతం అధికారం లో ఉన్న లిబరల్ పార్టీ మంత్రివర్గంలో నలుగురు సిక్కులు ఉన్నారంటే సిక్కులకు ట్రూడో ప్రభుత్వం ఎంత ప్రాముఖ్యతనిస్తోందో అర్థం చేసుకోవచ్చు. సిక్కుల ఓటు బ్యాంకును సొంతం చేసుకునేందుకు ట్రూడో చేయవలసిందంతా చేస్తున్నారు. ఖలిస్తానీ ఉగ్రవాదుల కొమ్ము కాస్తూ, వారు అక్కడి హిందువులపైనా, హిందూ దేవాలయాలపైనా దాడులకు పాల్పడుతున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అంతేకాదు, భారత్‌ను వేధించేందుకు విదేశీ విద్యార్థులకు ఇచ్చే స్టడీ పర్మిట్లపైనా కెనడా కోత విధిస్తోంది. అమెరికా తరువాత భారతీయ విద్యార్థుల సంఖ్య కెనడాలోనే ఎక్కువ. గత పదేళ్లలో కెనడాలో భారతీయ విద్యార్థుల సంఖ్య ఏకంగా 260 శాతం పెరిగిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. కెనడాలో వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ట్రూడో నాయకత్వంలోని లిబరల్ ప్రభుత్వం వెనుకంజలో ఉన్నట్లు తాజా సర్వేలు చెబుతున్నాయి. దీంతో దిద్దుబాటు చర్యలకు దిగిన ట్రూడో, భారత్‌పై వేధింపు చర్యలకు పాల్పడుతూ, సిక్కు ఓట్లు కొల్లగొట్టేందుకు పదరాని పాట్లు పడుతున్నారు. భారత దౌత్యాధికారులను నిజ్జర్ హత్య కేసులో ఇరికించేందుకు పూనుకోవడం ఇందులో భాగమే. తమ దేశంలోని ఖలిస్తానీ వేర్పాటువాదులను భారతఏజెంట్లు లక్ష్యంగా చేసుకున్నారని, బిష్ణోయ్ గ్యాంగ్ సహకారంతో వారిని తుదముట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు తాజాగా ఆరోపించినా, అందుకు తగిన ఆధారాలను మాత్రం చూపించకపోవడం ప్రభుత్వం ఒంటెత్తు పోకడలకు నిదర్శనం. కెనడాలో స్థిరనివాసం ఏర్పరచుకుని భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను ఎగదోస్తున్న ఖలిస్తానీ ఉగ్రవాదులను అప్పగించాలంటూ భారత ప్రభుత్వం పదేపదే చేస్తున్న విజ్ఞప్తులను పెడచెవిన పెడుతూ, ఒక ప్రణాళిక ప్రకారం భారత్‌పై విషం కక్కుతున్న ట్రూడో వైఖరి గర్హనీయం.

# క్రీడలతో విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి

- ఎమ్మెల్యే విజయరమణ రావు







సుల్తానాబాద్,నవంబర్–06 (తెలంగాణ పత్రిక):క్రీడల పోటీలతో క్రీడాకారుల నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్ 17 బాల బాలికల కోకో పోటీలను బుధవారం స్థానిక నాయకులతో, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. తదుపరి పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, క్రీడలకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ లో రానున్న రోజుల్లోనూ క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి క్రీడాకారులు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో మాధవి, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, సురేందర్, దాసరి రమేష్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ,మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి దురదృష్టకరం -డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు

ఎంజేపీ పాఠశాలను సందర్శించిన నిర్మల్ జిల్లా డీసీసీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–5–తెలంగాణ పత్రిక:– నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పక్కన ఉన్న ఎంజేపీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అయాన్ (14) అనే విద్యార్థి అనుమానస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు, గ్రంథాలయ చైర్మన్ పాఠశాలకు వెళ్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ మరియు మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ జాయింట్ సెక్రటరీ తిరుపతి బాధ్యులను తక్షణమే సస్పెండ్ చేశారు. కుటుంబానికి ప్రభుత్వం తరఫున 2లక్షల రూ. ఎక్సిగ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు ధైర్యంగా ఉండాలని అన్ని విషయాలకు అండగా ఉంటామని వారిలో ఆత్మస్థైర్యం నింపారు. వీరి వెంట నిర్మల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాందేవు చిన్ను, దేవరకోట దేవస్థానం చైర్మన్ కొండ శ్రీనివాస్ నాయకులు కొంతం గణేష్, దా. ఈసవేని మనోజ్ యాదవ్, గడ్డం నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలకు గురికావద్దు

-ఎస్సై మురళీధర్ రాజ్





కేసముద్రం (ప్రతినిధి, నవంబర్ 6( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలం ఆదర్శ పాఠశాల కల్వల నందు కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. డయల్ 100,బాలిక సంరక్షణ, మైనర్ వ్యాహేలు,ఫేస్బుక్, వాట్సప్,ఇన్స్టాగ్రామ్ ను విద్యార్థులు వాడవద్దని సూచించారు. డీపీ ఫోటోలు ఎప్పుడు కూడా పెట్టవద్దని, మార్ఫింగ్ జరిగి చాలా మోసపోతున్నారు కాబట్టి విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లు నేర్చుకొని తెలిపారు. ఇతరులకు తోడ్పడుగా ఉండాలని,ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని,అలా చేసిన మీ తల్లిదండ్రులు జైలుకు వెళ్లే ప్రమాదం ఉందన్నారు.పాఠశాల ఆవరణలో షీ టీం వారు ఎప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అనంతరం ఎస్ఐని కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ ఉపాధ్యాయ బృందం శాలువతో ఎస్సైని సన్మానించారు.

## మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ

పెద్ద గూడూరు/ కొత్తగూడా/ గంగారం:– నవంబరు 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– డీఎస్సీ 2024 ద్వారా ఎంపిక కాబడి గూడూరు మండలానికి కేటాయించబడినటువంటి నూతన ఉపాధ్యాయులు, ఎస్ టి ఓ. మహమ్మద్ రఫీ ని కలిసి, నూతన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి నెంబర్లు త్వరితగతిన ఇప్పించినందుకుగాను, ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా ఎస్ టి ఓ. మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఎన్నికైనందుకు గాను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ టి ఓ. మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. నూతనంగా విధుల్లోకి వచ్చిన ఉపాధ్యాయులు శ్రద్ధతో విధులు నిర్వహించాలని, మా శాఖ తరఫున అందించవలసినటువంటి సహాయ సహకారాలను సకాలంలో అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, చింత అర్జున్ రావు, జె. రేణుక, కుమార్, నాగరాజు, మధు, రమేష్, సుమలత, యాదలక్ష్మి , హరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్మన్...





రాయికల్ నవంబర్ 6 (తెలంగాణ ప్రతిక ):రాయికల్ మండల కుర్మపల్లె గ్రామంలో శ్రీ ఆంజనేయ, శివ పంచాయతన యంత్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలు చేశారు.ఆలయం వద్ద విద్యుత్ స్తంభాలు వేయించాలని ఆలయ కమిటీ సభ్యుల మరియు గ్రామప్రజల విజ్ఞప్తి మేరకు జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్ఈ తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని దావ వసంత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,పాక్స్ చైర్మన్ రాజలింగం,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్,మండల ఉపాధ్యక్షుడు మహేష్,నాయకులు సాగర్ రావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06నిజామాబాద్ నగరంలోని 8వ తేదీన శుక్రవారం వంశీ ఇంటర్నేషనల్ లో ట్రాస్మా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో ప్రైవేట్ పాఠశాలలు యజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాష్ట్ర బాధ్యుల సందేశాలు జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని ట్రస్మ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇట్టి సమావేశానికి రాష్ట్ర ట్రస్మ గౌరవ అధ్యక్షులు కందల పాపి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ అతిథులుగా హాజరుకానున్నారు.ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని పాఠశాల యజమాన్యులు మిత్రులు శ్రేయోభిలాషులు కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరినారు. సత్యనారాయణ రెడ్డి రాఘవేంద్ర. శ్రీనివాస్ రెడ్డి. ప్రవీణ్ . బి బి సి . ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## రామక్కపేట పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడుగా శ్రీరామ్ రాజు



దుబ్బాకప్రతినిధి,నవంబర్06(తెలంగాణ పత్రిక)దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ కమిటీ సభ్యులు నూతనపద్మశాలి సంఘం అధ్యక్షులుగా శ్రీరామ్ రాజు నియామకం కాగా ఉపాధ్యక్షులుగా శ్రీరామ్ విజయకుమార్, కోశాధికారిగా కొండబోయిన, సెక్రటరీగా చౌకి భాను కుమార్,సహ సెక్రటరీ మంతెన రాజున,దైవశెట్టి శ్రీరామ్ హరిబాబులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీరామ్ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో కమిటీ సభ్యులు అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సమాజ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన ఎస్సై పోశయ్య




రేగోడ్ నవంబర్ :06 (తెలంగాణ పత్రిక) సైబర్ నేరాలపై మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పోచయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన రేగోడ్ గ్రామంలో మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులకు తమ బ్యాంకు ఓటీపీ వివరాలు తెలపకూడదని ప్రజలకు సూచించారు. ఆన్లైన్ మోసాలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రజలు తదితరులు ఉన్నారు.

## కాలువలో బైక్ బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు మృతి



నర్సాపూర్ (ప్రతినిధి నవంబర్:06( తెలంగాణ దినపత్రిక )బైక్ బోల్తా పడి ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన నర్సాపూర్ లో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మండల శివారులోని రామారావు చెరువు కట్ట కాలువలో బైక్ బోల్తా పడింది. మంగళవారం రాత్రి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. బుధవారం మృతదేహాలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతులు కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన భోగ రాములు తండ్రి అంజయ్య, సహారి నర్సింలు తండ్రి పెంటయ్య నర్సాపూర్ చెరువు కాలువలో పడి మృతి చెందారని పోలీసులు గుర్తించారు.

## నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06నిజామాబాద్ జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖాధికారిగా అశోక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఉన్న డిఇఓ దుర్గా ప్రసాద్ ను మోడల్స్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ గా బదిలీ అయ్యారు. డీఈవో అశోక్ ఆసిఫాబాద్ నుంచి నిజామాబాద్ కు బదిలీపై వచ్చారు. వీరికి విద్యాశాఖ కార్యాలయం అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

## ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ నందు నూతనంగా "నైని టీ కేఫ్ "ప్రారంభించిన తంబూరు దయాకర్ రెడ్డి".



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 6):–ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ నందు రాయపాటి నాగరాజు, బంధం రాంబాబు ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నైని టీ కేఫ్ ని ప్రారంభించిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇంచార్జి తంబూరు దయాకర్ రెడ్డి ఆయనతో జిల్లా నాయకులు ఆజ్మీర అశోక్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, ఎటుకూరి సుధాకర్, కందుకూరి వెంకట నారాయణ, వెంకట నారాయణ, మెండే వెంకటేష్ యాదవ్,గురు నారాయణ, అంజయ్య, భూక్యా సురేష్ నాయక్, బానోత్ సాయి, గుగులోత్ శ్యామ్ లు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల నుండి వరి ధాన్యం రవాణా కాకుండా కట్టడి చేయాలి

-అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 6. తెలంగాణ పత్రికబుధవారం. రోజున మద్నూర్ మండలం సలాబత్పూర్ వద్ద గల చెక్ పోస్ట్ ను పరిశీలించారు. ఇతర ప్రాంతాల నుండి ధాన్యం అక్రమంగా రవాణా కాకుండా గట్టి నిఘా చేయాలని అన్నారు. అనంతరం మద్నూర్ మార్కెట్ యార్డు లో పత్తి కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియ

## స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటి,మూడు జర్నలిస్టు సంఘాల ఉమ్మడి సమావేశం తీర్మాణం



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 6):** ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కే పక్రియను మరింత వేగవంతం చేయాలని బుధవారం ఖమ్మం నగరంలో జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ ,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త సమావేశం నిర్ణయించింది .జర్నలిస్ట్ సొసైటీ చైర్మన్ కనకం సైదులు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు పల్లా కోండల్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సొసైటీ ద్వారా వీలైనంత తొందరగా అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం గురించి,ప్రభుత్వం కేటాయించిన స్థలాన్నికి నగదు జమ అంశంపై చర్చించారు.వీలైనంత త్వరగా అర్హులైన వారికి సభ్యత్వాలను చెల్లించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది సొసైటి పాలకవర్గం,మూడు జర్నలిస్టు సంఘాలు ఉమ్మడి గా ,ఐక్యంగా కలిసి పనిచేసి జర్నలిస్టుల అకాంక్షను వీలైనంత తొందరగా నేరవేర్చేందుకు క్రీయాశీలంగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడుతూ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందడమే లక్ష్యంగా మూడు యూనియన్లు సోసైటీకి వెన్నుదన్నుగా నిలబడటం అభినందనీయమని పేర్కొన్నారు ,మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు సొసైటి వెనక నిలబడటం సొసైటికి కొండంత బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సోసైటి డైరెక్టర్లతో పాటు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సొసైటి సభ్యులు పాల్గొన్నారు .

# మహిళా కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు

## - తమ కూతురుని చంపిన నిందితుడిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని వేడుకోలు






**వేలేరు నవంబర్ 6 (తెలంగాణ పత్రిక):** తమ కూతురుని చిత్రహింసలకు గురిచేసి చంపిన వ్యక్తిని కఠినంగా శిక్షించి మాకు న్యాయం చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి తండాకు చెందిన భూక్య సమ్మయ్య సత్తమ్మల రెండవ కూతురు మౌనికను సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన గుగులోతు లక్ష్మణ్ మోసపూరితంగా నమ్మించి వివాహం చేసుకొని కుటుంబ సభ్యులతో కలసి చిత్రహింసలకు గురిచేసి వరకట్నం తీసుకురావాలంటూ ఒత్తిడి చేసి చంపారని తమ కూతురిని అన్యాయంగా చంపిన వ్యక్తికి శిక్ష పడాలని ఉద్దేశంతో తాము వేలేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని న్యాయం చేస్తామంటూ జాప్యం చేస్తూ నిందితులపై కేసు నమోదు చేయకుండా స్టేషన్ చుట్టూ చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కమిషనరేట్ లో హనుమకొండ కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేసినా కూడా మాకు న్యాయం జరగ లేదని చివరగా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర మహిళా కమిషన్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లామని వారు మాతో మీకు న్యాయం జరిగేలా చూస్తామని మీ కూతురి మరణానికి కారకులైన వారిని శిక్షిస్తామని విధుల్లో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించని వారిపై చర్యలు తీసుకుంటామని మాట ఇచ్చారని మృతురాలు మౌనిక తల్లిదండ్రులు తెలియజేశారు. ఇప్పటికైనా నిందితులకు శిక్ష పడుతుందా? అలసత్వం వహించిన అధికారులపై చర్య తీసుకుంటారా అనేది వేచి చూడాలి.

# సర్వేలో ఒక్క ఇల్లు కూడా తప్పొద్దు

## - ఇండ్ల వివరాలను నమోదు చేసి స్టిక్కర్ వెయ్యాలి
## - జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):** జిల్లాలో చేపట్టిన సర్వేలో ఒక్క ఇల్లు కూడా తప్పకుండా పగద్భాందిగా ఇండ్ల వివరాలను నమోదు చేసి స్టిక్కర్ వెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లిలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంను పరిశీలించారు. ఏ ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండ ఇండ్ల వివరాలను నమోదు చేసి 9 వ తేదీ నుండి కుటుంబ సభ్యుల సామజిక, విద్యా, ఉపాధి, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, కుల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని గణన ఎన్యూమరేటర్లకు, సూపరవైజర్లకు సూచించారు. అనంతరం జిల్లాలోని నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ సదానందం, తహసీల్దార్ సలీమ్ మియా తదితరులు ఉన్నారు.

# కులగనణ,ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన

## యన్.గిరిధర్ రెడ్డి గారు మహమ్మద్.తన్వీర్ గారు



**జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి తేదీ** 06-11-2024 న,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనణ,ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ మండలం కోత్తూరు బి గ్రామంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి గారు,మాజీ %ు+×ణజ% చైర్మన్ మహ్మద్ తన్వీర్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సర్వేను ప్రారంభించారు.ఈ యొక్క కార్యక్రమంలో జహీరాబాద్ మండల %ఫీణూ% మహేందర్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్,గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్,మాజీ %ూవీజ% వైస్ చైర్మన్ అక్బర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ,తాజా మాజీ సర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అధికారులు మరియు తదితరులు హాజరయ్యారు.

# ప్రవీణ్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో తాపీ మెస్త్రిలకు అవగాహన ...





**తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రం లో మంగళ వారం నాడు మండలం లోని తాపీ మేస్త్రిలకు మహా సిమెంట్ వారు ప్రవీణ్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో మహా సిమెంట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో తమ సిమెంట్ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని అన్నారు . గృహ నిర్మాణాల్లో తమ సిమెంట్ వాడటం వల్ల జీవిత కాలం నాణ్యతను ఇస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ట్రేడర్స్ యజమాని గంగ ప్రవీణ్ , మహా సిమెంట్ సిబ్బంది మరియు తాపీ మేస్త్రి లు పాల్గొన్నారు .

# ఈనెల.9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



**కొల్చారం నవంబర్ 06 తెలంగాణ పత్రిక**కొల్చారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఈనెల తొమ్మిదో తేదీన రైతు సమస్యలపై ధర్నా చేసేందుకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రానున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా కొల్చారం బస్టాండ్ నుంచి మండల కాంప్లెక్స్ ఆవరణలో బుధవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన చిన్నగంపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలతో గద్దెనెక్కి రైతులకు రైతుబంధు నిలిపివేయడం, రుణమాఫీ సక్రమంగా చేయకపోవడం, వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే వెంట కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌడ శంకర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారు సంతోష్ కుమార్, కొరబోయిన కాశీనాథ్, చిట్యాల యాదయ్య, తుక్కాపూర్ ఆంజనేయులు, పాండ్ర వెంకటేశం,ఆరే రవీందర్,సురేష్ గౌడ్,ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్,యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి,సొసైటీ చైర్మన్ నాగూర్ మనోహర్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించి

# పోలంలోన రైతు ప్రదర్శన నిర్వహించారు"



**(తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా నవంబర్ 6):** వేసముద్రం మండలంలోనిఅన్నారం గ్రామానికి చెందిన. నల్లయాస. అశోక్ అనే రైతు నాది సీడ్స్ వారి శ్వేత. 43 అనే వరి రకం సాగు చేసాడు. ఈ మొక్క వరి రకం అన్ని రకాల తెగుళ్లను, దోమ పోటును తట్టుకునే శక్తి కలిగి ఉండి 120 రోజులక పంట చేతికి వస్తుందని నాథ్ కంపిని మేనేజర్ జి. ఊశయ్య, తెలిపారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతు నాథ్ కంపిని సీట్సు వాడటం ద్వారా అన్ని రోగాలు తట్టుకుని వాకకనిని 45 బస్తాల దిగుబడి వస్తుందని వెల్లడించారు. కాగ ఈత్తితు ప్రదర్శన క్షేత్రాన్ని పరిసర ప్రాంత గాయల రితులు విక్షించి సంధృతి వ్యక్తం చేస్తారు.అనంతరం రైతు అశోక్ ని శాలియాలో ఘనంగా సత్యరించరు. ఈ కార్యశ్రమంలో కంపెనీ సిబ్బంది సైదేశ్వరావు రవి. రైతులు తదితరులు పాల్గన్నా

# హెగ్డోలిలో పొద్దుతిరుగుడు, సెనగలు విత్తనాలు పంపిణీ



**తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్6.**పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో రైతు వేదిక కార్యాలయంలో పొద్దుతిరుగుడు, సేనగలు (మినీ కిట్స్) విత్తనాలను కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ రైతులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ....రైతులకు ఉచితంగా 100% సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎస్ఎం. డిస్టిక్ కన్సల్టెంట్ అధికారి నజీముద్దీన్, మండల వ్యవసాయధికారి శ్రీనివాస్ రావు ఏఈవోలు శంకర్ గౌస్ సుప్రియ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఎస్సారెస్పీ కాలువలు పరిశీలన



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 6** మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలకు మీరందించే ఎస్సారెస్పీ కాలువలను బుధవారం నీటిపారుదల శాఖ అధికారులు సందర్శించి పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా సంబంధిత కాలువలకు నీరు రాకపోవడంతో గ్రామానికి చెందిన యువకులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంబంధిత డి ఇ రాందాస్,ఎ ఇ వినయ్ కుమార్ కాలువలను విసిట్ చేసి నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో అశోక్,భూపాల్, వినేష్, సంతోష్ ,శ్రీను పాల్గొన్నారు.

## కబ్రస్థాన్ లో లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్

# కమిషనర్ కు వినతి పత్రం అందించిన ముస్లిం సోదరులు



**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:06( తెలంగాణ దినపత్రిక )**ముస్లిం కబ్రిస్తాన్ లైట్లు అరేంజ్ చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది, రాత్రిపూట వెల్తూరి లేనందున వలన పాముల వల్ల ప్రమాదకరంగా ఉన్నందున వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ మెంబర్ మహ్మద్ రషీద్ , సీనియర్ న్యాయవాది ఇక్బాల్ అలీ జఫర్,మహమ్మద్ ఇక్బాల్ , మహమ్మద్ ఇసుఫ్, సయ్యద్ అల్తాఫ్,షేక్ అంజాద్, జమీల్ మరియు ముస్లిం పెద్దలు పాల్గొనడం జరిగింది.

# నర్సాపూర్ కాలువలో బైక్ బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు మృతి



**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:06( తెలంగాణ దినపత్రిక )**బై బోల్తా పడి ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన నర్సాపూర్ లో జరిగింది.స్థానికుల వివరాల ప్రకారం మండల శివారులోని రామారావు చెరువు కట్ట కాలువలో బైక్ బోల్తా పడింది. మంగళవారం రాత్రి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం మృతదేహాలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతులు కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన భోగ రాములు తండ్రి అంజయ్య, నపారి నర్సింలు తండ్రి పెంటయ్య నర్సాపూర్ చెరువు కాలువలో పడి మృతి చెందారని పోలీసులు గుర్తించారు.

# గృహప్రవేశానికి హాజరైన మాజీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 06**న్యాల్కల్ మండల్ హద్నూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు హద్నూర్ మధుసూదన్ గృహప్రవేశానికి హాజరైన సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, తాజుద్దీన్, అక్బర్, ఇమాం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన

## - 1 కోటి 34.80 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం






**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 6, (తెలంగాణ పత్రిక)**అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో కోటి 30 లక్షల 80 వేల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు అనుసంధానంగా 24.50 లక్షలతో మార్చురీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఊట్లపల్లి గ్రామంలో ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ శాతం తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు పారదర్శకంగా జరగాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఒక్కొక్క క్వింటాలుకు అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిదంగా వినాయకపురం గ్రామంలో 18.30 లక్షలతో కల్వర్టుల నిర్మాణం 17 లక్షలతో పంచాయతీ కార్యాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ దిశలోనే తిరుమల కుంట పంచాయతీ పాకల గూడెం గ్రామంలో 7 లక్షలతో అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొద్దులమడ గ్రామంలో గత వారం అగ్ని ప్రమాదంలో కాకా వీరయ్య కాలిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి తాత్కాలిక ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించారు. గుంటిమడుగు గ్రామంలో 15 లక్షల నిధులతో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేశారు. నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18 లక్షలతో నిర్మించే వంట షెడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సూర్యంపేట గ్రామంలో గత పర్యటనలో కరెంటు వ్యవస్థ సరిగా లేదని గమనించి నాలుగు లక్షల నిధులు కేటాయించి నూతనంగా విద్యుత్ లైను ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభోత్సవం చేశారు. దత్తత గ్రామం చెన్నాపురం లో అంగన్వాడీ కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణానికి ఆరు లక్షలతో పనులు ప్రారంభించారు. కావడిగుండ్ల గ్రామంలో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణం కోసం 10 లక్షల నిధులు కేటాయించి భూమి పూజ చేశారు. గోపన్న గూడెం గ్రామంలో 15 లక్షల వ్యయంతో సిసి రోడ్లు రిటర్నింగ్ వాల్ పనుల ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వే ప్రారంభోత్సవంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**నర్సాపూర్ నవంబర్:06తెలంగాణ దినపత్రిక** నర్సాపూర్ మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం చేపట్టిన కుల గణన సమగ్ర సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కుల గణన సమగ్ర చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చారు. ఇచ్చిన హమీని నేర వేరుస్తున్నాము నేడు కుల గణన సమగ్ర సర్వే ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని ఆయన అన్నారు. కుల గణన సమగ్ర సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. బుధవారం నుంచి మూడు రోజులపాటు ఇంటింటి కుటుంబ జాబితా నమోదు (హౌస్ లిస్టింగ్) కార్యక్రమం చేపడుతారు అన్నారు. గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామం (ఆవాసం) పేర్లను కోడ్ రూపంలో సేకరిస్తారు. వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి పేరు కూడా హౌస్ లిస్టింగ్‌లో నమోదు చేసి అధికారులు ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటిస్తారు. ఈ నెల 9 నుంచి ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. కాగా, ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్‌కు అధికారులకు సమయం ఇచ్చి సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ఈ సర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ, వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్‌కు తెలపాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ ఎంపీడీఓ, రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎన్యుమరేటర్లు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విస్డం స్కూల్లో స్కూల్లో ఎఫెక్టివ్ పేరెంటింగ్ కౌన్సెలింగ్ కార్యక్రమం...






**రాయికల్ నవంబర్ 6 (తెలంగాణ ప్రతిక):**రాయికల్ పట్టణంలోని విస్డం హై స్కూల్లో పోషకులకు విద్యార్థులకు ప్రత్యేకంగా " కౌన్సిలింగ్ సెషన్స్ ఫర్ ఎఫెక్టివ్ పేరెంటింగ్" అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు ప్రత్యేకంగా ఒక్కొక్కరికి ప్రముఖ సైకాలజిస్టులు శ్రీహరి తిరునగరి, రాజేష్, నరహరి నాయక్, రమేష్, మహేందర్ లు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సర్వాంగీన వికాసం, వ్యక్తిగత భావోద్వేగ, విద్యాపరమైన ఎదుగుదలను అర్థం చేసుకోవడానికి తల్లిదండ్రుల పిల్లల సంబంధాలు బలోపేతం చేయడానికి ఈ ప్రత్యేకమైన కౌన్సిలింగ్ చాలా సహకరిస్తుందని, మొబైల్ అడిక్షన్, డ్రగ్ అడిక్షన్, చదువు పట్ల లక్ష్యం పట్ల శ్రద్ధ కోల్పోతున్న ఈ కాలం పిల్లల పట్ల తల్లిదండ్రులకు ఈ అవగాహన కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందన్నారు. నవంబర్ 7న ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు,8వ తేదీన నర్సరీ నుండి యూకేజీ పిల్లలకు ప్రత్యేకంగా ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 200 మంది పోషకులు, పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ నవంబర్ 6,తెలంగాణ పత్రిక** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలు కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ కాలనీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ అంజయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని, సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ ల ప్రకారం ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల పరిశీలన తుంబూరు దయాకర్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మంఖమ్మం రూరల్ :** మద్దులపల్లి మార్కెట్ , నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

# కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి/** ఖమ్మంసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు ప్రజలందరూ సహకరించి వివరాలను అందించాలని అన్న అదనపు కలెక్టర్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ డా .పి శ్రీజ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వే కు ఖమ్మం నగరపాలక సంస్థ ప్రజలు వివరాల అందించి సహకరించాలని దీనివల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహ పడవద్దని ఎవరి వివరాలు వారు ఎటువంటి అపోహలు లేకుండా నిర్భయంగా వచ్చినటువంటి సిబ్బందికి అందించి సహకరించాలని ఏమైనా ఫిర్యాదులు ఉంటే 1077 నెంబర్ కి కాల్ చేయొచ్చని కంప్లైంట్ చేయొచ్చని అంతే మున్సిపల్ గ్రీవెన్స్ నెంబర్ 7901298265 కి కూడా కాల్ చేసి ఏమైనా మీకు ఉన్న ఎటువంటి సందేహాలు ఉన్న ఆ నెంబర్ కి కాల్ చేసి నిలుపుతూ చేసుకోవచ్చని గాని ఫిర్యాదులు ఉన్న తెలపవచ్చని అన్నారు ఈ సర్వేలో ఎవరైనా ఇంటి దగ్గర లేకుండా ఉన్న రోజు సర్వే సిబ్బంది వచ్చినచో వారి ఇంటికి మరల వేరొక రోజు వచ్చి సర్వే చేస్తారని అందువల్ల ఎవరు కూడా మేము లేనప్పుడు సర్వే కి వచ్చారు అని భయాందోళనలకు గురి కావద్దని మళ్లీ వచ్చినప్పుడు మీకు సంబంధించిన వివరాలను వారికి అందించవచ్చని ఈ సర్వే కోసం రెవెన్యూ డివిజన్ సంబంధించిన బిల్ కలెక్టర్ ఆ డివిజన్లోని ఉన్నందున వారినైనా సంప్రదించవచ్చని అంతే కాకుండా శానిటేషన్ జవాన్లు కూడా ఈ సర్వేలో పాల్గొంటున్నందున వారినైనా సంప్రదించి మీ వివరాలు నమోదు చేసుకోవచ్చని చెప్పడం జరిగినది ఈ సర్వే వల్ల ఎవరి పథకాలేనా ఆగిపోతాయి అపోహ చెందొద్దని డాక్టర్ పి శ్రీజ ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చెప్పడం జరిగినది ఈ సర్వే కోసం ఎస్ హెచ్ జి సిబ్బంది . ఆర్పీలు ,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, టీచర్లను, నియమించడం జరిగినది వీధితోపాటు శానిటేషన్ సిబ్బంది కూడా ఉంటారు వచ్చేవారు ఐడి కార్డ్ వేసుకొని వస్తున్నందున ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని తెలియజేయడం జరిగినది

# బసంత్ నగర్ టోల్ ప్లాజా సిబ్బందికి దీపావళి బోనస్




**పాలకుర్తి, అక్టోబర్ -6(తెలంగాణ పత్రిక ):**-బసంత్ నగర్ టోల్ ప్లాజా సిబ్బంది గత పది సంవత్సరాలు గా విధులునిర్వర్తిస్తున్నా వారికి సరైన ప్రోత్సహకం ( దీపావళి బోనస్ ) ఇవ్వకుండా వ్యవహారిస్తున్నారు.దానికి టోల్ ప్లాజా సిబ్బంది స్థానిక తాజా మాజి సర్పంచ్,డిసీసీ ప్రధాన కార్యదర్శి సుర సమ్మయ్య కు మొర పెట్టుకొనగా అయన టోల్ ప్లాజా యాజమాన్యంతో చర్చలు జరిపి ప్రతి ఒక్కరికి 5000 రూపాయల బోనస్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సమ్మయ్య మాట్లాడుతూ కార్మికులకు వచ్చే ప్రతి హక్కులను కూడా అందిచడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం టోల్ ప్లాజా కార్మికులు శాలువాతో సత్కారించి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ అధికార ప్రతినిధి తలారి శంకర్, బడుగు మహేందర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్చరి క్రీడాకారుడిని అభినందించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-06 (తెలంగాణ పత్రిక):** జాతీయ స్థాయి ఆర్చరీ క్రీడలకు ఎంపికైన సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అభినందించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నవంబర్ 4న జరిగిన 68వ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ ఆర్చరీ పోటీలలో పాల్గొన్న సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ అండర్ 17 బాయ్స్ కాంపౌండ్ విభాగంలో 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. గుజరాత్ రాష్ట్రం నాథ్యాడ్ లో నవంబర్ 11, 12 తేదీలలో జరిగే జాతీయ స్థాయి క్రీడలకు మన పెద్దపల్లి జిల్లా విద్యార్థి ఎంపిక కావడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ నూతన అధ్యక్షుడు నాశెట్టి సుమన్




**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06**ఉద్యోగుల శ్రేయస్సే తమ లక్ష్యమని టీఎన్జీవోస్ జిల్లా నూతనఅధ్యక్షుడు నాశెట్టి సుమన్ అన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనితెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్‌యూనియన్(టీఎన్జీవోస్) భవన్ లో బుధవారంసుమన్ తోపాటు సహాధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజుబాధ్యతలు చేపట్టారు. యూనియన్ పూర్వఅధ్యక్షుడు, టీజీవో ప్రస్తుత అధ్యక్షుడు అలుక కిషన్‌సుమన్ ను అధ్యక్షుడి కుర్చీలో కూర్చబెట్టారు. ఈసందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. తనకు అవకాశం కల్పించిన పెద్దలకు రుణపడి ఉంటానని, వివాదాలకుతావులేకుండా టీఎన్జీవోస్ ను ముందుకు తీసుకెళ్తాననిఅన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ రాష్ట్ర, జిల్లానాయకత్వానికి, సీనియర్లకు ఆయన కృతజ్ఞతలుతెలిపారు.

# ఖమ్మంలో నూతనంగా బిజెపి పార్టీలో చేరికలు వరుస కడుతున్న బిజెపి కార్యకర్తలు"బీ



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబరు 6):-**ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 9వ డివిజన్ నుంచి బిజెపి పార్టీలోకి చేరికలు, షేక్ హుస్సేన్ ,షేక్ జమీల్ అహ్మద్, చండాల నరేందర్ నీ బిజెపి పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన పార్లమెంట్ ఇంచార్జ్ తాండ్ర వినోద్ రావు గారు. ఈ కార్యక్మంలో అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, 7 వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, %శీఎఽ% మూర్చ జిల్లా ఉ పాధ్యక్షుడు కంపసాటి అంజన్న, మహిళా మూర్చ జిల్లా కార్యదర్శి నీలిమ, సీతారాములు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన తాసిల్దార్ ఎంపీడీవో...

## సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలి తహసీల్దార్ గ్రేసిబాయ్




**పెద్ద శంకరంపేట నవంబర్: 06 (తెలంగాణ పత్రిక)**పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో పలు గ్రామాల్లో గ్రామాలలో మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రారంభమైన కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పెద్ద శంకరంపేట తహసీల్దార్ గ్రేసి బాయ్, ఎంపీడీవో రఫిక్ , అధికారులతో కలిసి పరిశీలించారు.. ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన కుటుంబ సమగ్ర సర్వేలో సంబంధిత ఎన్యుమరేటర్లకు అధికారులు కుటుంబ యజమానుల పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు ఇంటింటికి సమగ్ర సర్వే స్టిక్కర్లను అంటించారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ శరణప్ప, పంచాయతీ కార్యదర్శులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ నవంబర్ 6, తెలంగాణ పత్రిక** బాలికల విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు ఎస్.పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ లతో కలిసి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు లేకపోతే మానవజాతికి మనుబడలేదని, మహిళల అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాలికలు, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, విద్య, శాస్త్ర, సాంకేతిక, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడి రాణిస్తున్నారని, ఇటీవల సివిల్ పరీక్షలలో మహిళలే ప్రథమ స్థానాలు సాధిస్తున్నారని అన్నారు. బాలికలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఏకాగ్రతతో కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంక్షేమంలో భాగంగా విద్య, వైద్యం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయని, భేటీ బచావో – భేటీ పడవు కార్యక్రమం ద్వారా బాలికల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో బాలికల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులకు బహుమతులు అందజేశారు. జిల్లాలోని 32 బాలికల ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థినులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాలికలు చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ బాలికల సంక్షేమం పట్ల అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుని బాలికలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. బాలికలు వారి తల్లిదండ్రులపై ప్రేమతో



కష్టసుఖాలలో భాగస్వాములు అవుతారని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జి. సి. డి. ఓ. శకుంతల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, సి. డి. పి. ఓ. లు, సూపర్వైజర్లు, అంగన్వాడి, సఖి సిబ్బంది, జిల్లా మహిళా సాధికారత సంస్థ సిబ్బంది, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల గణన ఇండ్ల గుర్తింపు పరిశీలన..



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 6:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన లో భాగంగా ఎనిమినేటర్లు ఇంటింటి సందర్శన, స్టికరింగు చేస్తున్న క్రమాన్ని మండల ఆఫీసర్స్ బుధవారం విజిట్ చేశారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రం లో గృహాలకు స్టిక్కరింగ్ వేయడాన్ని తహసిల్దార్ కోని చింతల రాజు, ఎంపీడీవో బాలరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంటింటి సందర్శనతోపాటు కుల గణన లో తప్పులు దొరలకుండా పారదర్శకత పాటించాలని సూచించారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వేద రాజేశ్వర్, ఎనిమినేటర్ బైరు కవిత పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలి

### - చిగురుమామిడి ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..
### - విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..



**చిగురుమామిడి,నవంబర్ 06(తెలంగాణ పత్రిక):**సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు రేకొండ గ్రామంలోని పలు ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్,అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు.చిగురుమామిడి మండలం రేకొండ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో,చిగురుమామిడి మండల కేంద్రంలోని 10వ వార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు.అనంతరం చిగురుమామిడి ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని,అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈనెల 6నుండి 8వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు.ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు. సర్వే ఫారంలో



ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని,ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు.సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని,ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకువివరించి చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్,ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ జాగృతి దివస్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్

### సీనియర్ సిటిజన్స్ కు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-6-తెలంగాణ పత్రిక:-** సైబర్ జాగృతి దివస్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జీ. జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్ చించోలి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సీనియర్ సిటిజన్స్ పై సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న తీరును వారికి వివరించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న అంశాలు ఫేక్ యు ఆర్ ఎల్ స్కాం, డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ సైబర్ జాబ్ ఫర్ సోషల్ మీడియా ఫ్రాడ్ లాంటి అంశాలపై సీనియర్ సిటిజన్లకు సవివరంగా వివరించారు. అదేవిధంగా 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ జరిగి డబ్బులు కోల్పోయిన ఎడల వెంటనే 1930 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎంత తక్కువ సమయంలో ఫిర్యాదు చేసినట్లయితే అంత ఖచ్చితంగా డబ్బులు తిరిగి పొందవచ్చని తెలిపారు

# సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### ప్రభుత్వ గుర్తింపు కార్డు కలిగిన వారికి మాత్రమే వివరాలు తెలపాలి





**తెలంగాణ పత్రిక నల్లగొండ నవంబర్ 06:**సమగ్ర కుటుంబ సర్వే ను తప్పులు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.కుటుంబాలు,వంటలు వేరుగా వున్నప్పుడు మాత్రమే రెండు కుటుంబాల కింద పరిగణించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో సర్వే వివరాలు తప్పుగా నమోదు చేయవద్దని, పూర్తి జాగ్రత్తగా ఆలోచించి వివరాలు నింపాలని అన్నారు.బుధవారం కలెక్టర్ నల్గొండ జిల్లా, మునుగోడు మండలం, గూడాపూరు గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ మరియు కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను తనిఖీ చేశారు.రెండు కుటుంబాలను రాయించినంత మాత్రాన ఎక్కువ పథకాలు వస్తాయని అనుకోవద్దని,ఈ సర్వే కేవలం సమాచారం కోసం మాత్రమేనని తెలిపారు.ఒక కిచెన్ ఉంటే ఒకటే కుటుంబం కింద తీసుకోవాలని, కుటుంబాలు వేరు వెపుగా ఉంటే వాటిని మాత్రమే వేరువేరు కుటుంబం కింద తీసుకోవాలని సూచించారు.ఒకవేళ ఎవరైనా కుటుంబం గుడిసెలో నివసిస్తున్నట్లయితే వారిని ప్రత్యేక కుటుంబం కింద పరిగణించాలని చెప్పారు.ప్రభుత్వం నియమించిన, గుర్తింపు కార్డులు ఉన్న, ప్రభుత్వ టీచర్లు మాత్రమే గుర్తింపు కార్డులు ధరించి సర్వేకు వస్తారని, వారికి మాత్రమే వివరాలు తెలియజేయాలని ఆమె ప్రజలకు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా ఇండ్ల జాబితా తయారీలో పాటించిన అంశాలు, పూరించిన ఖాళీలు , ఎన్యుమరేషన్ బ్లాక్ కోడ్ ,మండలం సంఖ్య ,తదితర వివరాలు అన్నింటిని పరిశీలించారు. మునుగోడు తహసిల్దార్ నరేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

# గుమ్మడం కృష్ణానది బ్యాక్ వాటర్ లో (10లక్షల) చేప పిల్లలను వదులుట

### -వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వరి
### -వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి
### - జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్
### -ముదిరాజులు (తెలుగు వాళ్ళు)



**పెబ్బేరు, నవంబర్ 06 ( తెలంగాణ పత్రిక)** పెబ్బేరు మండల పరిధి గుమ్మడం గ్రామంలో వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూ డి మేఘారెడ్డి ఆదేశానుసారంతో,కృష్ణానది బ్యాక్ వాటర్ ముదిరాజు, (తెలుగు వాళ్ళు )చేపలు పట్టే వృత్తిపై బతుకుతున్న వారికి, బుధవారం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ముదిరాజు బిడ్డల అభివృద్ధి కొరకై (10 లక్షల) చేప పిల్లలను ఉమ్మడి మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వరి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ అదేవిధంగా తదితరులు పాల్గొని చేపలను వదలడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు , మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ , మండల యువజన అభ్యర్థి యం. రాజేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి , డైరెక్టర్ నరసింహ , మాజీ డైరెక్టర్ రాములు , బుర్రమోని రాములు , శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు , బీరం రాజశేఖర్ రెడ్డి,గుమ్మడం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి కురుమన్న ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల వెంకటరామిరెడ్డి , పరశురాముడు వెంకటేశ్వర్లు, మల్లయ్య , రాజు మహేష్ , తెలుగు వాళ్ళు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు విక్రయించిన రైతులు నష్టపోవద్దు సొసైటీ అధ్యక్షులు మోహన్ రావు

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు





**వెంకటాపురం,( తెలంగాణ పత్రిక )నవంబర్ 6**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలను ధాన్యం విక్రయించు కొని రైతులు లభి పొందాలని పిఎసిఎస్ అధ్యక్షులు మోహన్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ అవరణాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని ఫలితంగా రైతాంగం నష్టపోతున్నారు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని మద్దతు ధరకు పొందాలని కోరారు పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండలంలో ఐదు కొనుగోలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు రైతులకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి వి వి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి పాయం రమణ, సొసైటీ డైరెక్టర్ పల్నాటి ప్రకాష్ రావు,రైతులు జక్కుల సమ్మయ్య, సీడం శివ,సుందపల్లి సత్యనారాయణ,మద్దుకూరి ప్రసాద్, సెంటర్ ఇంచార్జ్ సుధారాణి,సిబ్బంది తోట పూర్ణ,సిబ్బంది రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ఎం పి చామల,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఎల్ ఈ డీ లైట్లు





**యాచారం నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):-**భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో,ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో మాల్ గ్రామ పంచాయతీ కి 28 ఎల్ ఈ డి బల్బులు మంజూరు చేయడం జరిగింది.ఇట్టి బల్బులను సిబ్బంది తో గ్రామపంచాయతీలో అక్కడ అక్కడ బుధవారం రోజు బిగించడం జరిగింది.ఎల్ ఈ డి లైట్లు అడిగిన వెంటనే మంజూరు చేయించినందుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి కి మాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో దశలవారీగా మాల్ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్,చిన్నోళ్ల పద్మజా జాంగిర్,యాచారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ గెనమోని మాధవి గోపాల్,కాంగ్రెస్ పార్టీ మాల్ టౌన్ అధ్యక్షులు గిరి గాలయ్య,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్,మాస బాలరాజు,గుండ్లపల్లి మురళీ,గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ దాసరి యాదయ్య,హై స్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ,ముద్దం శ్రీనివాస్,గడల సాయి,ఉత్తర పల్లి మహేష్,మహమ్మద్ సిరాజ్,మెట్టు బుచ్చయ్య,ఎల్లపల్లి రాజు,మచ్చ ఐలయ్య,గిరి ముత్యాలు,చిన్నోళ్ళ జంగయ్య,యాపర్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోస్రా పాఠశాలల్లో డీఈవో ఆకస్మిక తనిఖీలు...

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06**నిజామాబాద్ లోని మోస్రా పాఠశాలల్లో డీఈవో అశోక్ బుదవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పదవ తరగతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించారు. విద్యార్థులతో కలిసి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అలాగే పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు.



# కార్తీక మాసంలో బోసిపోయిన వైన్ షాపులు

**తుంగతుర్తి: నవంబర్ 6. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.కార్తీకమాసం ఎఫెక్ట్.. వెలవెలబోతున్న వైన్ షాపులుకార్తీకమాసం పురస్కరించుకొని వైన్ షాపులు వేలవేల బోతున్నాయి. తుంగతుర్తి మండల కేంద్రంలోని బుధవారం రోజున పలు వైన్ షాపులలో మిగతా రోజులతో పోల్చుకుంటే కార్తీకమాసంలో గణనీయంగా గిరాకీ తగ్గిందని నిర్వాహకులు తెలుపుతున్నారు. కార్తీక మాసం మొత్తం ఇలాగే ఉంటుందని తెలిపారు. వైన్ షాపుల నిర్వాహకులకే కాక ప్రభుత్వంపై కూడా భారం పడే అవకాశం ఉ ంది. మద్యం విక్రయాలు సగానికి పైగా పడిపోయాయని తెలిపారు.



# గ్రామంలో కుటుంబ వివరాలు సేకరణ



తెలంగాణ పత్రిక నవంబర్ (06) వట్టిపల్లి సంగారెడ్డి:గ్రాస్తులు పూర్తిగా సహకరించాల్నికుటుంబీకుల ఆధార్ కార్డులు రేషన్ కార్డ భూమి పట్టా పాస్ బుక్కులు అందుబాటులో ఉంచుకోవాలి కుటుంబీకులు ఎవరైనా వలస వెళ్తే వారి వివరాలు చెప్పాలి మరవెల్లి గ్రామం లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయనే విషయం మీద బుధవారం సర్వే లో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి స్టీకరింగ్ చేస్తున్నారు తదుపరి కార్యక్రమం ఈ నెల 9వ తేది నుండి పూర్తి వివరాల సర్వే ఉంటుంది ప్రస్తుతానికి గ్రామంలో కుటుంబాలు ఎన్ని ఉన్నాయి అనే విషయంపై వివరాలు సేకరిస్తున్నారు ఫొటోలు తీసుకోరు, పత్రాలేమీ తీసుకోరు నేటి నుంచి ప్రారంభం కానున్న కుటుంబ సర్వేలో ప్రశ్నలను అడగనున్నారు. అయితే సర్వేలో భాగంగా కుటుంబ ఫొటోలు ఏమీ తీసుకోరు. ఎలాంటి పత్రాలు తీసుకోరు. ఇంట్లో అందరూ ఉండాల్సిన అవసరం కూడా లేదు. కుటుంబ యజమాని వివరాలు చెబితే సరిపోతుంది. కుటుంబీకుల్లో ఎవరైనా , ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తే ఆ వివరాలు నమోదు చేస్తారు. ఈ సర్వేలో భాగంగా కుటుంబ పెద్ద ఒకరు ఉండి వచ్చినటువంటి ఎన్యూమారేటర్ కు సహకరించి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు రేషన్ కార్డు భూమి ఉంటే పట్టా పాస్ బుక్ మరియు ఏదైనా మీకు ఆస్తి వివరాలు మీ దగ్గర ఉంచుకొని వచ్చినటువంటి ఎన్యుమరేటర్ కు సహకరించగలరు ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ లు టీ.నర్సింలు. సి.హెచ్. చంద్రశేఖర్ మిగతా ఎన్యుమరేటర్ లు పాల్గొన్నారు మరియు మరవెల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ ఈ సర్వే నీ గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని చెప్పుకొచ్చారు

# 'డిజిటల్ అరెస్టు'అన్నది పెద్ద ఆన్లైన్ కుంభకోణం...

**-ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు**

**-లాటరీ తగిలిందనే సందేశాలు వస్తే గుడ్డిగా నమ్మి,దురాశకు పోతే సులువుగా దోచేస్తారు**

**-డిజిటల్ అరెస్ట్ లాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 తెలంగాణ పత్రిక డిజిటల్ అరెస్ట్.. ఇప్పుడి భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి పెను భూతంలా వెన్నాడుతోంది.అనేకులు మోసపోతున్నారు.బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు.ఇలాంటి ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి.మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి.ఓ రకంగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు.డిజిటల్ అరెస్టుల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు,తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయోగించవు.ఎవరైనా ఫోన్ కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు.ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి.చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు.సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి.తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం,ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు.పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా,ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం.ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు.లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం,దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు.వైద్య చికిత్సల కోసమని,ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు,చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్లను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు.త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు,ఫేక్ ఆన్లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి.పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు,తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు.దేశంలో ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్టీ–ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది.భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్లైన్ కుంభకోణమని సీఈఆర్టీ – ఐఎన్ తెలిపింది.నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్టీ– ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది. 'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్లైన్లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్ కీ బాత్ లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది.ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది.దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్లు, ఇన్వెస్ట్మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు.వాటిల్లో పొరుగున్న మయన్మార్,లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది.



ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి.ఇలాంటి మోసపూరిత కాల్స్.. బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు.వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్ షాట్ తీసి, కాల్ ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సలు పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగవద్ద, సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదిరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

# కాల్ మనీ వేధింపులకు తండ్రీకూతురు బలి..?

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06 వడ్డీ వ్యాపారుల వేధింపులకు ఓ కుటుంబం గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది.అందులో తండ్రి,కుతురు గల్లంతు కాగా భార్యను స్థానిక జాలర్లు కాపాడారు.ఈ ఘటన నిర్మల్ జిల్లా బాసరలో చోటు చేసుకుంది.భాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని న్యాల్ కల్ రోడ్డు కు చెందిన వేణు,అనురాధ దంపతులు తమ అవసర నిమిత్తం ఇద్దరు వ్యక్తుల వద్ద రూ.3 లక్షలు అప్పుగా తీసుకుని వడ్డీతో సహా చెల్లించారు. కానీ వడ్డీ వ్యాపారులు వికాస్, రోషన్ అదనపు వడ్డీ కోసం వేధించారు.అక్కడితో ఊరుకోకుండా వారి కూతురు పూర్ణిమతో అనుచితంగా ప్రవర్తించారు. దీంతో కుటుంబం మొత్తం బుధవారం ఉదయం గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. వేణుతోపాటు అతడి కూతురు పూర్ణిమ గల్లంతు కాగా అనురాధను స్థానిక జాలర్లు కాపాడారు. తండ్రీకూతురు ఆచూకీ కోసం గాలింపు



చర్యలు కొనసాగుతున్న బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎలిగేడు, నవంబర్06, (తెలంగాణ పత్రిక) – సామాజిక సేవకులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎలిగేడు మండలం కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆయన మరిన్ని సేవలు నియోజకవర్గంలో చేయాలని రానున్న రోజుల్లో ఆయన ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా అభిమానులు కోరుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో నాయకులు కవ్వంపల్లి బాపయ్య, కవ్వంపెల్లి అనిల్, జక్కుల దేవేందర్, నారగోని విజయ్, కట్ల ప్రతాప్, ఆశాడపు వెంకటేష్, కుడుదుల శ్రీనివాస్, కోట ప్రశాంత్, మాదరవేణి లోకేష్, సంధవేణి అరుణ్ కుమార్, అడ్డగుంట కొమరవెల్లి, బొమ్మ చంద్రమౌళి, తాటికొండ కిషన్, కాశి పాక సచిన్, సాగర్, రమేష్, సంపత్, నరేష్, లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా బద్దెనపల్లి స్టేజి

తంగళ్లపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్6: రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి స్టేజి నుండి సిరిసిల్ల కి సిద్దిపేట వెళ్లే ప్రధాన రహదారి ·లో ఉన్న బద్దెనపల్లి స్టేజి వద్ద వాహనాలు అతివేగం తో రావడ%శీ% వలన రోడ్డు దాటలి అంటేనే భయం వేస్తుందని అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు రోడ్డు దాటే మహిళలు, వృద్దులు మరియు స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దయచేసి ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని స్పీడ్ బ్రేకర్ ని ఏర్పాటు చేయగలరని కోరుతున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాయల

మధిర / ముదిగొండ తెలంగాణ పత్రిక న్యూస్ :– ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకుని గిట్టుబాటు ధర పొందాలన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు.. వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, సాంకేతిక ఇబ్బందులు ఉంటే సరిచేసి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ముదిగొండ



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, సొసైటీ చైర్మన్ తూపాకుల యలగోండ స్వామి, పసుపులేటి దేవేందర్, పుల్లారెడ్డి, వనం బాబు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి ప్లేట్ల వితరణ...



**- అయ్యప్ప స్వాముల బిక్ష లో ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని దృష్టిలో ఉంచి**

**- నరసింహ నాయుడు స్వామి వారు ప్లేట్లు వితరణ చేయడం చాలా గొప్ప విషయం**

**- ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 తెలంగాణ పత్రిక పెబ్బేరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి పెబ్బేరు పట్టణ వాసులు శ్రీ వివేకానంద విద్యాలయం %డ% కోచింగ్ సెంటర్ అధినేత ఆర్ నరసింహనాయుడు మరియు వారి కుటుంబ సభ్యులు ప్లేట్లను వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని



ఉద్దేశించి ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల భిక్ష లో ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని దృష్టిలో ఉంచుకొని నరసింహ నాయుడు స్వామి వారు ప్లేట్లు వితరణ చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.ఈ సందర్భంగా నరసింహనాయుడుని ఆలయ కమిటీ తరఫున అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన్ చారి,తిమ్మాపురం నారాయణ గురు స్వామి,పున్న శ్రీనివాసులు,కర్నాటి శ్రీనివాస్ గౌడ్, బీసీ వెంకట్,వై మల్లికార్జున్ రెడ్డి,డి చిన్న రాములు,నారాయణ,దిలీప్ రెడ్డి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రభుత్వ కార్యక్రమం ,పార్టి కార్యక్రమం కాదు ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి



జమ్మికుంట కరీంనగర్ అక్టోబర్ 6బీ (తెలంగాణ పత్రిక) ఆబాది జమ్మికుంట గుండ్ల చెరువులో చేప పిల్లలను కలిపే కార్యక్రమంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ గత లో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ గారు ఎంతో అభివృద్ధి చేశారని మాట్లాడుతున్న సందర్భంగా దేశిని స్వప్నకోటితో పాటు కాంగ్రెస్ లీడర్ లందరూ అడ్డుకొని మరి టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూములు ఎందుకు ఇవ్వలేదు దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు బీసీ బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించడం జరిగింది. ఇది ప్రభుత్వ కార్యక్రమము టీఆర్ఎస్ పార్టీ ప్రోగ్రాం కాదు అని అడ్డుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులందరికీ న్యాయం జరిగే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణాశాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి ప్రజలందరికీ న్యాయం జరిగేలాగా చేస్తున్న సందర్భంగా ఇంత మంచి పనులు చేస్తుంటే ఓర్వలేని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రతిసారి విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్టు మాట్లాడుతున్నాడు ఇంకోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పైన అధికార కార్యక్రమంలో మాట్లాడితే సహించబోమని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న. సుంకరి రమేష్ పట్టణ అధ్యక్షులు గౌరవ కౌన్సిలర్లు స్వరూప శ్రీహరి. పిట్టల శ్వేత రమేష్. శ్రీపతి నరేష్. పొనగంటి సారంగం. పొనగంటి రాము. కుదాడి రాజన్న. దిడ్డి రాము. రవి కంటి రాజు. గుల్లి పుల్లమ్మ కాంగ్రెస్ నాయకులు గంగారం మహేష్ ముదిరాజ్ సహకార సంఘం జిల్లా కార్యదర్శి రాకేష్ ఎండి సలీం ముద్దమల్ల రవి అజయ్ లింగారావు వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## బీసీ హాస్టల్‌ను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తెలంగాణ పత్రిక బుధవారం 6 నవంబర్ పెబ్బేర్ టౌన్ కేంద్రంలో ప్రభుత్వ బీ.సీ బాలుర హాస్టల్‌ను పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ మరుగుదొడ్లను పరిశీలించారు. భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు వార్డెన్ అమృత సాగర్ హాస్టల్‌లో ఉన్నటువంటి పలు సమస్యలతో పాటు మరుగుదొడ్లు సమస్యలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేశారు. సమస్యలు విన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలుగు ఫ్యాన్లను అందజేస్తామన్నారు. బీసి బాలుర విద్యార్థుల హర్షం ప్రభుత్వ హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడంతో బీ.సీ బాలుర విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులు సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు మోతే రాముడు, రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్రమోని రాములు యాదవ్,యుగంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ ఆర్.వీ.కర్ణన్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఎన్ హెచ్ ఎం డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఉన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**- 16 వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి**

కోరుట్ల తెలంగాణ పత్రిక నవంబర్ 6 సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి వార్డు ప్రజలను కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు వార్డులో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చూసేందుకు ఈ సర్వే చే పడుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు పొందని, వారు పొందే వారిని గుర్తించడం ద్వారా అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలని వార్డు ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను దోచుకుందని



ఆరోపించారు. ఇల్లు లేని పేదలకు కచ్చితంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు రూ 5 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్ పి పావని, అంగన్వాడీ టీచర్ ప్రభ, కాంగ్రెస్ యూత్ నాయకుడు బలిజ శివప్రసాద్ తదితరులు ఉన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఫాషా.**

కోనరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 6:రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన లక్కం కీర్తి సిఎం సహాయ నిధి నుండి 60 వేల చెక్కు ను ఆయన అందించాడు. లింగంపల్లి స్రవంతి 18000/- వేల చెక్కును అందించారు అనంతరం సీఎం సహాయ నిధి పేదలకు ఆసరాగా ఉంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వీటిని లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. లబ్ధిదారుడు మాట్లాడుతూ సీఎం ఆర్ఎఫ్ చెక్కు రావడానికి కృషి చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చెప్యాల



రాజు పుంగం గౌడ్ దాదే సత్తయ్య దీటి దేవయ్యనాగరాజు మధు మల్లేశం రాములు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతులు నిరాశ చెందవద్దు



ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య బుధవారం తెలిపారు. సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వడ్ల కొనుగోలు విషయంలో రైతులు అధైర్య పడవద్దు అన్నారు గత వారం రోజుల నుండి వడ్ల కొనుగోలులో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని రైతులు సంయమనం పాటించాలన్నారు ఇన్ని రోజులు రైస్ మిల్లర్లకు ప్రభుత్వానికి ఒప్పందం కుదరక ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు ఇక నుండి ప్రభుత్వం కేటాయించిన పారా బాయిల్ రైస్ మిల్ కానీ రా రైస్ మిల్లు కానీ ధాన్యం సేకరణలో పూర్తిగా రైతులకు సహకరించడం జరుగుతుందన్నారు సన్న వడ్లు పండించిన రైతులు వడ్లను కొనుగోలు కేంద్రంలో తూకం వేయగానే మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు వారికి 500 రూపాయల బోనస్ ఇవ్వడంలో ఎలాంటి అనుమానం లేదన్నారు రైతులు ఒకేసారి తూకం వేయడానికి ప్రయత్నించవద్దని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలన్నారు రైతులు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని వ్యాపార లావాదేవీలన్నీ సక్రమంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డి డైరెక్టర్ మిండేటి శ్రీనివాస్ బండారి బాల్ రెడ్డి రైతులు ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఉన్నారు

## సీజనల్ వ్యాదులు,సంక్షేమ పథకాల పై కళా ప్రదర్శన

బోయినిపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్6: రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి



రాజు. కళాకారులు గడ్డం దేవయ్య,పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత అనుముల శిరీష , గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- గ్రామ శాఖ అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో పంపిణీ**

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 6:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామం చెందిన పెంజర్ల అంజయ్య %o/శీ% మల్లయ్య 9000 వేల చెక్కు అందించారు.అందే. దేవయ్య %o/శీ% పెద్ద మల్లయ్య 18000/- వేల చెక్కును అందించారు.మొత్తం 27,000/-చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ పెంజర్ల నారాయణ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు కొండ రమేష్ గౌడ్, ల్యాగల శ్రీనివాస్ రెడ్డి, పాశం దేవరెడ్డి, ఉప ల్ దేవయ్య, ఎండి జబ్బర్, పాటి దేవయ్య, నాయకులు ఎండి సద్దాం, కొండ అంజయ్య, కొండ దాసు, దొంత మనోహర్, సామర్ల సత్తయ్య, పాశం సాయికుమార్, పాశం హరీష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,



ఈ సందర్భంగా లబ్ధిదారులు నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీ రామారావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో అందె చంద్రయ్య మృతి

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 06 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన అందే చంద్రయ్య (60 ) అనే వ్యక్తి గుండెపోటుతో బుధవారం ఉదయం మరణించారు,బుధవారం ఉదయం స్నానం చేస్తుండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు, అక్కడ డాక్టర్లు పరీక్షించే లోపే మరణించాడు,అతని కి బార్య సుగునవ్వ, కుమారులు సతీష్ ప్రశాంత్ కూతురు బాల్ లక్ష్మి ఉన్నారు,బుధవారం సాయంత్రం లోగా గ్రామ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఏర్పాటు చేస్తున్నారు



## సామాజిక ఆర్థిక కుల సర్వేను పరిశీలించిన గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ బాలు

నూతనకల్ నవంబర్ 6 (తెలంగాణ పత్రిక) నూతనకల్ మండల కేంద్రంలోని సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే లో భాగంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ డైరెక్టర్ గ్రౌండ్ వాటర్, శ్రీ బాలు పరిశీలించినారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పారదర్శకంగా ఏ ఒక్క ఇల్లు కూడా వదలకుండా సర్వే నిర్వహించాలని హౌస్ లిస్టు చేసిన ప్రతి ఒక్క ఇంటికి స్టిక్కర్ను తప్పనిసరిగా అంటించాలని పేర్కొన్నారు. ఇట్టి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరినారు. కార్యక్రమంలో తహసిల్దారు, శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఎస్సీ ఫెడరేషన్ వారి ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక నవంబర్ 6 బుధవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన డప్పు కళాకారుడు జల్లాపురం అబ్బులయ్య 29-10-24 నాడు మరణించాడు విషయము తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల ఎస్సీ పెడరేషన్ సభ్యులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు రేపు వారి దినకర్మ సందర్భంగా వారి కుటుంబానికి అంబేద్కర్ కాలనీ కులపెద్దల ఆధ్వర్యంలో 5400/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు బి.రమేష్, జె.పర్వతాలు, జె.ఆశన్న, కె.రవి, బి.సంపత్ కుమార్, జె.గోల్డెన్ బాయ్.వంశీ, పి.శ్రీనివాసులు, కె.రవికుమార్, జె.రాముడు, జె.లక్ష్మణ్, కె.శ్రీనివాసులు మరియు ఎస్సి పెడరేషన్ కుల పెద్దాలు మరియు యువకులు పాల్గొన్నారు.



## శ్రీ నల్ల పొచమ్మ అమ్మవారి ఆలయం పునఃనిర్మాణానికి విరాళం అందించిన మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్న వంబర్ 6 ( తెలంగాణ పత్రిక) రామాంతపూర్ డివిజన్ విశాల్ దగ్గర ఉన్న శ్రీ నల్ల పొచమ్మ అమ్మవారి ఆలయ పునఃనిర్మాణానికి విరాళంగా, గురువారం 7 తన జన్మదినం సందర్భముగా రూ .1,50,000/- ఒక లక్ష యాభై వేలరూపాయలను మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ఆలయ కమిటీకి ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్ ,చాంద్ పాషా ,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ,శంకర్ అన్న,తూట్ నరసింహ , చంబు సాయి ,మనీష్ , మద్దురి శ్రీనివాస్ , సాగర్, ఆపిల్ శ్రీనివాస్, నందు,సురేష్ తదితరులు పాల్గోన్నారు,నా



## వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు నిరసన..

తెలంగాణ పత్రిక, జుక్కల్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కుర్తి గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద బుధవారం రైతులు నిరసన తెలిపారు. కాంటాలు మందకోడిగా సాగుతున్నాయని, కేంద్రాల్లో కనీస వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.



కొనుగోళ్లలో వేగం పెంచాలని కోరారు. మిల్లర్లు అదనంగా తరుగు తీయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కలిపి వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు.

## ఓటింగ్ యంత్రాల గోదామును పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 06: ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాం వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీని , పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు విజయ్, కృష్ణమూర్తి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 06:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని బి.టి.ఎస్ కాలనీలో కలెక్టర్ తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని,అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు



అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని పునరుద్ఘాటించారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు.సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని,ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై



విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు,మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ , జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మికతనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత...



తెలంగాణ పత్రిక పొతంగల్ నవంబర్6. పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామం నుండి అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోతంగల్ తహసిల్దార్ మల్లయ్య పట్టుకున్నారు. ట్రాక్టర్లను భద్రత కొరకు కోటగిరి పోలీస్ స్టేషన్ తరలించారు. అనుమతి లేకుండా ఇసుక తరలించిన ట్రాక్టర్ యజమానుల పై కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అవసరం ఉన్న వారు తహసిల్దార్ కార్యాలయానికి సంప్రదించినచో డిడి కట్టిన వారికి ఇసుక అనుమతులు ఇస్తామని తహసిల్దార్ మల్లయ్య తెలిపారు.

# నూతన ఎంజి గ్రాండ్ హోటల్ ప్రారంభించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక మిర్యాలగూడ నవంబర్ 06: మిర్యాలగూడ పట్టణంలో గాంధీ బొమ్మ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన ఎంజి గ్రాండ్ హోటల్ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.హోటల్ అధినేత గుడిపాటి శ్రీనివాస్ దంపతులు అతిధులకు స్వాగతం పలికారు. వేదమంత్రాలు నడుమ పురోహితులు అతిథులతో లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి హోటలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే హోటల్ సౌకర్యాలను పరిశీలించారు అన్ని రకాల అత్యంత విశాలమైన సౌకర్యాలు కల్పించడం పట్ల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు,నాయకులు వ్యాపార ప్రముఖులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మమత ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఘనంగా నందమూరి తారకమరామారావు జన్మదిన వేడుకలు

**- వృద్ధులకు బెడ్ సీట్లు పంపిణీ చేసిన గడ్డం రవికుమార్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్, నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక ) స్వర్గీయ నందమూరి జానకి రామ్ తనయుడు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను మమత ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఎం.డి. షర్ఫుద్దీన్( శబ్బు ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సినీ రంగంలో అడుగుపెడుతున్న నందమూరి జానకి రామ్ తనయుడు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలకు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామంతపూర్ మమత ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం రవి కుమార్ , స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గంటాడి కృష్ణ , ఎండి ముస్తాక్ లతో కలిసి వృద్ధులకు బెడ్ సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ లు మాట్లాడుతూ శని రంగంలో



అరగ్రేటం చేస్తున్న నందమూరి తారకమరామారావు తాత రామారావు లాగే అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోడుప్పల ఘనంగా ప్రారంభమైన "సమగ్ర కుటుంబ సర్వే"

**- ముఖ్య అతిథిగా మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణాలో కుల గనన దేశానికీ ఆదర్శముగా నిలుస్తుంది అని ఏ కులం వారు ఎందరు ఉన్నారో తెలిస్తేనే రిజర్వేషన్ సక్రమంగా అమలవుతుంది మరింత మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగ పడుతుంది, దేశంలో కులాల లెక్కలు సమగ్రంగా ఏ రాష్ట్రంలో కూడా లేవు స్థానిక సంస్థలైన పంచాయతీ మున్సిపల్ ఎన్నికలలో ఏ కులం వారికి ఎన్ని స్థానాలు రిజర్వేషన్ చేయాలన్నది ఈ కులగనన ఉపయోగపడుతుంది అని మేయర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమంలో భాగంగా బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్



యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ కమీషనర్ రామలింగం, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి ,కొత్త చందర్ గౌడ్ ,సుమన్ నాయక్,బింగి జంగయ్య యాదవ్,చీరాల నర్సింహా,అంజలి శ్రీధర్ గౌడ్,బొమ్మక్ కళ్యాణ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, డి.ఈ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ కొత్త నాటకం

**- ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక)ఘట్కేసర్ లో ఆయన ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ భారతదేశంలో నూతనంగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి గోబెల్స్ ప్రచారాల ద్వారా ప్రజలను ఎప్పటికీ మత్తులో ఉంచుతూ ముఖ్యమైన అంశాల నుండి పక్కదారి పట్టిస్తూ తాము దోచుకుతిన్న గత ప్రభుత్వము బారాస చాంపియన్ అయితే వారిని వారి మాటల మాయాజాలాన్ని మైమరపించి ప్రజలను మోసం చేయడంలో నయా చాంపియన్గా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు.గతంలో ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తూ ఒక్కరోజులో చేసిన సమగ్ర కుటుంబ సర్వే చేసిన కెసిఆర్ తన సొంత పార్టీ ప్రయోజనాల కొరకు ప్రత్యర్థుల ప్రజల ఆస్తిపాస్తులు వివరాలను తన గుప్పిట్లో ఉంచుకొని నియంత పాలన కొనసాగించిన విధంగానే నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము స్థానిక సంస్థల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కేటాయిస్తామని ఆయా వర్గాలను మోసం చేస్తూ కులగణన పేరిట కొత్త డ్రామాకు తెరలేపింది అని ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు.కుల గణన పేరుతో చిత్రవిచిత్రమైన ప్రశ్నలు దాదాపు 33 పేజీలతో కూడిన వివరాలు సేకరణలో చిత్తశుద్ధి కనిపించడం లేదు అని ఇదే విధంగా కర్ణాటక రాష్ట్రంలో కులగణను జరిపినప్పటికీ వాటి అమలు జరపకుండా కర్ణాటక ప్రజలకు వంచంచిన ఇప్పటికే తేటతెలమైంది. దేశవ్యాప్తంగా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకి పతనావస్థకు చేరుతున్న దీన స్థితి నుండి ఆయా వర్గాల ప్రజలకు లేనిపోని హామీలు ఇచ్చి విభజన రాజకీయాల ద్వారా గద్దెనెక్కి దేశాన్ని మరోసారి దోచుకునే ఉద్దేశము కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత కుటుంబం గాంధీల కుటుంబానిదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో 6 గ్యారంటీలు మొదలుకొని సమాజంలో ప్రతి వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయలేక కులగణన పేరుతో కొంతకాలం పబ్బం గడుపుకొని, ఆయా రిపోర్టులు అమలులో మళ్లీ చేతులెత్తేసే పరిస్థితే ఉంటుంది తప్ప తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వలన ఎటువంటి ప్రయోజనం ఉండదని ఆయన విమర్శించారు..

# పెద్ద వంగర పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 6( తెలంగాణ పత్రిక) పెద్ద వంగర పాత పోలీస్ స్టేషన్ ను ఇంకొక స్థలానికి బుధవారం మార్చడం జరిగినది.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా



చూసుకోవాలని అన్నారు.ఫిర్యాదుదరుల పట్ల మర్యాదపూర్వకము గా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రుర్ సీఐ జగదీష్, పెద్దవంగర ఎస్.ఐ క్రాంతి కిరణ్, తొర్రుర్ ఎస్.ఐ ఉపేందర్, దంతాలపల్లి ఎస్. ఐ రాజు, నర్సింహులపేట ఎస్.ఐ సురేష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 06) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఇటీవలే నూతన తహసీల్దార్ గా నియమితులైన . కే నారాయణ రెడ్డి ని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కారించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ఉయ్యాలా శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ బాబు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 6( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండలం ధనసరి గ్రామ మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్ అన్న ధరావత్ లక్ష్మణ్ మరణించిన విషయం తెలుసుకొని బిచ్చా నాయక్ తండ లోని ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అర్పణ పెల్లి గ్రామంలో భోగ అనిల్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంధసరి శ్రావణ్, వారితో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగొల్లపెల్లి మహేందర్, బేరువాడ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్,, ముధుగిరి సాంబయ్య, భీముడు, జూకంటి కుమారస్వామి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి మండల కార్యదర్శి, కాముని కుమారస్వామి మండల సహాయ కార్యదర్శి, ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా రమేష్, లింగాల నేతాజీ మండలయూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, జాటోత్ లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి, పుట్ట ప్రభాకర్,బిచ్చ నాయక్ తండ మాజీ సర్పంచ్ గుగులోతు రాములు,



గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు యాకూబ్, మాలు నాయక్, లాకావత్ భద్య, బోరెడ్డి వీరారెడ్డి, కంచ శ్రీను, బబ్బురు సతీష్, తగురు వెంకట నర్సు, గంధం సంతోష్, గంధసిరి వెంకన్న, అశోక్, బబ్బురు సందీప్, బుర్ర సుధాకర్, వెంకటేష్ పాల్గొన్నారు

# నూతన తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 06) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఇటీవలే నూతన తహసీల్దార్ గా నియమితులైన . కే నారాయణ రెడ్డి ని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ఉయ్యాలా శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ బాబు పాల్గొన్నారు.



# ఘనంగా ట్రాక్టర్ యజమానుల దినోత్సవం....

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 06) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల లో ఈ రోజు ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం పురస్కరించుకొని బోయినిపల్లి మండల కేంద్రంతో పాటు తడగొండ లో ట్రాక్టర్ యజమానులు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో పెద్దమ్మ అలయం నుండి గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీగా నిర్వహించడం జరిగింది అలాగే తడగొండ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా గ్రామంలో డీజే చప్పుడుతో ట్రాక్టర్ లను ర్యాలీగా తిప్పుతూ సంబరాలు జరుపుకున్నారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ ఎన్నోరకాలు గా ముఖ్య పాత్ర పోషిస్తూ రైతుకు వెన్నుముఖగా ఉంటుందని అన్నారు. రైతుతోపాటు ట్రాక్టర్ యజమాని సైతం మట్టిని నమ్ముకుని బతుకుతున్నమన్నారు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నామని అలాంటి ట్రాక్టర్ యజమానులను ప్రభుత్వాలు సబ్సిడీ పరంగా రుణాల పరంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, గుంటి శంకర్, సింగరేణి డైరెక్టర్ గుడి



శ్రీనివాసరెడ్డి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు రేండ్ల గంగరాజు,బొజ్జ ప్రభాకర్ ఉపాధ్యక్షులు గోగురి తిరుపతిరెడ్డి, బొయిని పరశు రాములు,ప్రధాన కార్యదర్శి శీలం గంగారెడ్డి, క్యాషియర్ మహేష్, బొజ్జ రవి, చిందాం శ్రీనివాస్,నరేందర్ రెడ్డి, కన్నం రాజు ,ఎడపల్లి లచ్చయ్య యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా..

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబా నగర్ లో 22 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్ , ఏ ఈ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డిఓ వినతి...

హుజురాబాద్ నవంబర్ 6 (తెలంగాణ పత్రిక) హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డు లో గల ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన కాలువను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ డి ఓ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి ఎస్ ఆర్ ఎస్ పి కి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణాలు చేపడుతున్నారు ఇప్పటికే చాలా వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేశారు ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడంతో యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు తక్షణమే సదురు నిర్మాణాలను



తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని లేని పక్షంలో ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత ఉన్నతాధికారులను సంబంధిత శాఖ మంత్రిని కలుస్తామని కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలకు మరియు వివిధ శాఖల కార్యాలయాలకు కేటాయిస్తే నియోజకవర్గ ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు.

# ఎన్యుమరేటర్లకు ఇంటింటి కుటుంబ సర్వే కిట్లను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక) సైనిక్ పూరి లోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో సామాజిక ,ఆర్థిక , ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రశ్నపత్రాలను విడుదల చేసి అనంతరం ఎన్యుమరెటర్ లకి ఇంటింటి కుటుంబ సర్వే కిట్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డీసీ జగన్ జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.



# ప్రారంభమయ్యిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

వనపర్తి జిల్లా,చిన్నంబావి ప్రతినిధి(తెలంగాణ పత్రిక)06 తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు ప్రారంభించారు. మండలంలోని కొప్పునూర్ గ్రామంలో ఎంపిడివో రమణారావు మరియు అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఉన్న కుటుంబాల సంఖ్యకై ప్రతి ఇంటికి ప్రభుత్వం ఇచ్చిన స్టిక్కర్ ను అధికారులు అంటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్వేకు సహకరించాలని,కుటుంబంలో ఎవరో ఒకరు ఉంటే సరిపోతుందని ఎలాంటి పత్రాలు తీసుకోమని కాబట్టి ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడివోతో పాటు ఇతర అధికారులు పంచాయితీ కార్యదర్శి రవి,



అంగన్వాడీటీచర్ లక్ష్మి,గ్రామ పంచాయితీ సిబ్బంది అక్తర్ పాషా,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 20 క్వింటాల్ల రేషన్ బియ్యం పట్టివేత

మెట్పల్లి నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక ) జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వేంపేట గ్రామ శివారులో టాటా ఏసీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటల్ల రేషన్ బియ్యాన్ని మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి పట్టుకున్నారు.. వేంపేట్ గ్రామ శివారులో పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టగా మెట్పల్లి నుంచి నిర్మల్ జిల్లా వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనాన్ని తనిఖీ చేయగా 20 కింటల్లా బియ్యం కనిపించాయని సిఐ పేర్కొన్నారు...



# 27న జాతీయ ప్రార్థన మహోత్సవం

## - మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వరరావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక): ఈనెల 27న హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 3గంటలకు క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జాతీయ ప్రార్థన మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని క్రిస్టియన్ మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వరరావు తెలిపారు. క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సిద్దిపేట జిల్లా కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కమ్యూనిటీ భవనంలో జాతీయ ప్రార్థన దినోత్సవం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులందరూ ఒకరోజు ప్రార్థనలో పాల్గొంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని తెలిపారు. మన భారత దేశం, తెలంగాణ రాష్ట్రం నాయకులు, పాలకులు, అధికారులు, ప్రజలందరి సంక్షేమం కోసం ప్రత్యేకముగా ప్రార్థన చేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో యుపిసిఎఫ్ చైర్మన్, సీసీటీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రెవ.బియస్. రూబెన్, సీసీటీ జిల్లా చైర్మన్ కాస సత్యానందం, నాయకులు రెవ.



ఓరుగంటి రాజారత్నం, రెవ.యం.రాజా జోసెఫ్, రెవ.టి.యాకోబు, రెవ.యం.జయంత్, రెవ.జి.జీవన్ రాజు, కే.సీమోను, జి. గాబ్రియేల్ ఎస్.స్వామిదాస్, డి.సాగర్, మాణిక్యం, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం పచ్చదనం ప్లాస్టిక్ నిషేధం పై కళా జాత

రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో ముస్తాబాద్ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది మానవజాతి మనుగడకు మూలం చెట్లు పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారు చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ ఇంటి ముందర పెంచుకోవాలని ప్లాస్టిక్ కవర్లను వాడకం ఆరోగ్యానికి హానికరమని బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని మన సిరిసిల్లా పట్టణం నుండి తరిమి వేయాలని అలాగే వర్షకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని తగుజాగ్రతలు తీసుకోవాలని మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగాఉంచుకోవాలని స్వచ్ఛత పాటించి ఈగలు దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం స్వచ్ఛ ధనం పై గ్రామ ప్రజలకుపాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది.



ఈకార్యక్రమములోసాంస్కృతిక సారథి టీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్ ,గుగ్గిల్ల పర్శ రాములు ,వంతడుపుల గణేశ్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# శిదిలమైన కల్వర్టును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 06, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప నగర్ కాలని పార్కు రోడ్డులో గల రోడ్ కల్వర్టు ఇటీవల పగిలిపోయింది. దీంతో కాలనీవాసులు గతంలో సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందజేశారు. అయినా పనులు పూర్తి కాలేదని, మీరు స్వయంగా వచ్చి చూడాలని చైర్మన్ ను కోరడంతో ఆ రోడ్డును కాలనీ అసోసియేషన్ నాయకులతో కలిసి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి శిదిలమైన రోడ్డు కల్వర్టును వీలైనంత త్వరగా మరమ్మతులు చేపిస్తానని కాలనీవాసులతో తెలిపారు. చైర్మన్ తో కాలనీ అసోసియేషన్ నాయకులు గుజ్జేటి రామచంద్రం, వగ్గు మల్లేశం, బండ్ల స్వామి తదితరులు ఉన్నారు.



# శ్రీ చండీక అమ్మవారికి బంగారు పుస్తెలతాడు సమర్పణం



## -29 గ్రాముల 540 మిల్లీగ్రాముల -బంగారు పుస్తెలతాడు విలువ రూ. 2.20 లక్షలు

పాలకుర్తి,నవంబర్ 06(తెలంగాణ పత్రిక): శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామిఆలయంలోని చండిక అమ్మవారికి బుధవారం 29 గ్రాముల 540 మిల్లీ గ్రాముల బంగారు పుస్తెల తాడు ను భక్తుడు సమర్పించి నట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా,దంతాలపల్లి మండలం, దాట్ల గ్రామానికి చెందిన గోలి వెంకన్న,సుజాత గోలి అరవింద్, భానుప్రియ,చల్లా మనోహర్ భవాని వారి కుటుంబ సభ్యులు చండిక అమ్మవారికి రూ. 2,20,000 విలువైన 29 గ్రాముల 540 మిల్లీగ్రాముల బంగారు పుస్తెలతాడును ఆలయానికి బహుకరించినట్లు ఈవో తెలిపారు. శ్రీసుక్తి విధానేనా పూజ చేసి అమ్మవారికి అలంకరించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# నల్ల పోచమ్మ దేవాలయ భూమిని కాపాడండి...

**- గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో గుండన్నపల్లి గ్రామస్తుల పిర్యాదు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 06, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గుండన్నపల్లి గ్రామస్తులు తమ గ్రామ నల్ల పోచమ్మ ఆలయ భూమిని కాపాడాలంటూ మంగళవారం రాత్రి గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు జేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామస్తులపైన ఆడ, మగ తేడా లేకుండా రాత్రీ, పగలు అనేది చూడకుండా, మా పైన పోలీసులు కేసులు పెట్టి, భయబ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన చీదరమైన తిరుపతమ్మ తన భూమిలోని కొంత భాగాన్ని నల్ల పోచమ్మ ఆలయానికి విరాళంగా ఇచ్చిందన్నారు. దశాబ్దాలుగా తిరుపతమ్మ వంశస్థుల నిర్ణయం మేరకు నల్ల పోచమ్మ గ్రామ దేవతను అదే భూమిలోని ఊడుగు చెట్టు కింద ఏర్పాటు చేసి పూజలు చేస్తూ, ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకుంటున్నామని వారు అన్నారు. ఇటీవల కొందరు దళారులు తిరుపతమ్మ భూమిని కరీంనగర్ కు చెందిన ఒక వ్యక్తికి విక్రయింపజేశారని, నల్ల పోచమ్మ ఆలయ భూమి కూడా తిరుపతమ్మ విక్రయించిందంటూ దళారులు గ్రామస్తులను ఇబ్బంది



పెడుతున్నారని అన్నారు. వంద సంవత్సరాల నుండి తిరుపతమ్మకు చెందిన భూమిలోనే నల్ల పోచమ్మ దేవతను పూజించు కుంటున్నామని భూమిని విక్రయింపజేసిన రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు కూడా ఈ విషయం తెలుసని, వారు కూడా ఇక్కడ పూజలు చేశారని తెలిపారు. తిరుపతమ్మ భూమి ఇచ్చిన కారణంగా ఆలయాన్ని పటిష్టంగా నిర్మించడం కోసం బేస్మెంట్ వరకు ఆలయ పనులు



జరిగాయని, రాత్రి మేస్త్రినీ పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చారని, దళారులు నల్ల పోచమ్మ భూమిని కబ్జాచేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎలాగైనా నల్ల పోచమ్మ గ్రామ దేవత భూములను కాపాడాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

---

## ప్రైవేట్ పాఠశాల విద్యాసంస్థల జిల్లా అధ్యక్షులుగా కోడలి కిషోర్ ఎన్నిక



బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి నవంబర్ 06 ( తెలంగాణ పత్రిక ) బోధన్ పట్టణం నందు ఉన్న ఇందూర్ మోడల్ హై స్కూల్ అధినేత కొడాలి కిషోర్ ను జిల్లా ప్రైవేట్ పాఠశాల విద్యాసంస్థల కార్యవర్గం జిల్లా అధ్యక్షులు గా కొడాలి కిషోర్ ను ఎన్నుకున్నారు. కార్యవర్గనికి ముందుకు తీసుకొని వెళ్తానని తనను జిల్లా అధ్యక్షులు గా ఎన్నుకునందుకు కొడాలి కిషోర్ ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## గంభీరావుపేటలో వడ్ల కొలుగోలు కేంద్రం ప్రారంభం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వార్యములొ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి ఆదేశాలతో డైరెక్టర్ లు కోట లింగం ఎడబోయన ప్రభాకర్ కె డి సి సి సెంటర్ ఇంన్చార్జ్ అక్కపెల్లి మంజుల రిబ్బన్ కట్ చేసి వడ్ల కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు, ఈ సందర్భంగా డైరెక్టర్ లు కోట లింగం ఎడబోయిన ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనుగోలు సెంటర్లను ప్రారంభించి రైతులకు సరైన మద్దతు ధరను ప్రకటించింది రైతులు నేరుగా వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు సెంటర్లకే అమ్ముకొని మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు తూకం విషయంలో ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు కాంట వేయబడును కొనుగోలు సెంటర్లలో అన్ని వసతులను ప్రభుత్వమే సమకూరుస్తుంది ఎవరైనా రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవాని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గౌరి శంకర్, పెద్దవేణి మల్లయ్య ఎర్ర నరసయ్య, కె రాంరావు, జంగం రాజు అక్క పెల్లి బాలయ్య యువ నాయకుడు దేశెట్టి రాజశేఖర్,డి దేవయ్య, జి లింగం యాదవ్. డి లచ్చయ్య,కె దేవయ్య యం మహేష్,, పి వెంకటి యాదవ్ ,జి శంకర్ ,కె ముత్యం రావు తోపాటు రైతులు హమాలీలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు,

## అభివృద్ధిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని నిలదీసిన కాంగ్రెస్ నాయకులు.



**- మున్సిపల్ వైస్ చైర్మన్ దేశం స్వప్న కోటి**

హుజురాబాద్ నవంబర్ 6 (తెలంగాణ పత్రిక)బుధవారం రోజు ఆబాది జమ్మికుంట గుండ్ల చెరువులో చేప పిల్లలను కలిపే కార్యక్రమంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ గత లో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని మాట్లాడుతున్న సందర్భంగా దేశిని స్వప్నకోటితో పాటు కాంగ్రెస్ లీడర్ లందరూ అడ్డుకొని మరి టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూములు ఎందుకు ఇవ్వలేదు దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు బీసీ బందు అందరికీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించడం జరిగింది. ఇది ప్రభుత్వ కార్యక్రమము టీఆర్ఎస్ పార్టీ ప్రోగ్రాం కాదు అని అడ్డుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులందరికీ న్యాయం జరిగే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణాశాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి ప్రజలందరికీ న్యాయం జరిగేలాగా చేస్తున్న సందర్భంగా ఇంత మంచి పనులు చేస్తుంటే ఓర్వలేని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రతిసారి విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్టు మాట్లాడుతున్నాడు ఇంకోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పైన అధికార కార్యక్రమంలో మాట్లాడితే సహించబోమని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న. సుంకరి రమేష్ పట్టణ అధ్యక్షులు గౌరవ కౌన్సిలర్లు స్వరూప శ్రీహరి. పిట్టల శ్వేత రమేష్. శ్రీపతి నరేష్. పొనగంటి సారంగం. పొనగంటి రాము. కుదాడి రాజన్న. దిడ్డి రాము. రావికంటి రాజు. గుల్లి పుల్లమ్మ కాంగ్రెస్ నాయకులు గంగారం మహేష్ ముదిరాజ్ సహకార సంఘం జిల్లా కార్యదర్శి రాకేష్ ఎండి సలీం ముద్దమల్ల రవి అజయ్ లింగారావు వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# గురుకులాలని పట్టించుకోని ప్రభుత్వం తీవ్రంగా మండిపడ్డా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 31 న ఫుడ్ పాయిజన్ జరిగింది అని .మొదట 30మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారు రెండు మూడు రోజుల తర్వాత బాధిత విద్యార్థిని ల సంఖ్య 60 కి చేరిందని అస్వస్థకు గురైన కొంతమంది విద్యార్థులను అక్కడ ఉన్న ఆస్పత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో నిమ్స్ కు తరలించారు అని . ఎనిమిదో తరగతి చదువుతున్న మహాలక్ష్మి అనే విద్యార్థిని వెంటిలేటర్ పైన చికిత్స పొందుతుందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారు వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని బాధితులకు అండగా బీ ఆర్ ఎస్ పార్టీ వుంటుంది అని ధైర్యం చెప్పడం జరిగింది. బిఆర్ఎస్ రాష్ట్ర నేత విలేకరి సమావేశం లొ మాట్లాడుతూ అని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కినా 11 నెలల కాలంలో 30 మందికి పైగా విద్యార్థులు మరణించారని 450 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని గిరిజన సంక్షేమ శాఖ విద్యాశాఖ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే అంటి పెట్టుకున్నా కూడా ఇంతవరకు పట్టించుకున్న పాపను పోలేదని విద్యార్థులు అంటే ఈ ప్రభుత్వానికి చిన్న చూపు వుందని గద్దె నెక్కక ముందూ ఒక మాట గద్దే నెక్కక వారి సమస్యలు గాలి కి వదిలేశారు అని . హరీష్ రావు వెళ్లి పరామర్శించేదాకా ఇట్టి విషయం అధికారులకు కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రులకు తెలియకపోవడం చాలా సిగ్గుచేటు అని . విద్యార్థుల పరిస్థితి ఇలా విషమంగా ఉండగా మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులను డైట్ చార్జీల పెంపు పై సీఎం దగ్గరికి తీసుకెళ్లి కృతజ్ఞతలు చెప్పించారని . కానీ ఇలాంటి సంఘటనలు ముఖ్యమంత్రి గారికి కనిపించడం లేదా అని



ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి పేద బలహీన బడుగు వర్గాల విద్యార్థులను గురుకుల సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సమీక్షించాలని అధికారులతో రివ్యూ చేయించాలని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్. నాయకులు కోడం వెంకటేష్. అనిల్ గౌడ్. సామల శ్రీకాంత్. నవీన్. సాయి తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ ఆర్టీసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కారించండి

**- టీజీ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 6:తెలంగాణ ఆర్టీసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కారించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మెన్ ఎల్. రాంరెడ్డి కోరారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాం రెడ్డి మాట్లాడుతూ! గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులకు పలు హామీలు ఇచ్చిందన్నారు. 11 నెలలు గడుస్తున్న, ప్రభుత్వం హామీల అమలు చేయలేదన్నారు. కార్మికులు, సమస్యల పరిష్కారం కోసం నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు, సామూహిక నిరాహార దీక్షలు చేస్తున్న, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందనలేదన్నారు. సమస్యల పరిష్కారానికి దశలవారీ ఉద్యమాలకు జాయింట్ యాక్షన్ కమిటీ శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గెజిట్ విడుదల అయినందున అపాయింటెడ్ డేట్ ప్రకటించి జీవో విడుదల చేయాలన్నారు. ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించేసి, 2021 వేతన సవరణ చేయాలన్నారు. 2017 వేతన సవరణ ఎరియర్స్ ఇస్తూ అలవెన్సును పెంచి, ప్రైవేటు బస్సులు రద్దు చేస్తూ, ఆర్టీసికి కొత్త బస్సులు కొనుగోలు చేయాలని కోరారు. కొత్త నియామకాలు చేపట్టి,మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రతినెల 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలన్నారు. మహాలక్ష్మి మహిళా ప్రయాణీకులకు జీరో టికెట్ బదులు, ఉచిత బస్ పాస్ కార్డు ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ జీవో నెం.30 లో పేర్కొనబడిన ఉత్తర్వుల ప్రకారం ఆర్టీసి ఉద్యోగులకు కూడా వయసు పరిమితిని 44




సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కార్మికులకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో చైర్మన్ ఎం . లక్ష్మణ్, జి. పి సింగ్, సభ్యులు పి . దేవయ్య, ప్రకాష్, శ్రీనివాస్, రఘు నాయక్, మదన్, గణేష్, బి. శ్రీనివాస్, శ్రీహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

---

# పేదింటి ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే మట్టెల అందజేత..

**-మానవత్వాన్ని చాటిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా..**

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 6. తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కిభగవతి భగవాన్ ఆలయంలో పేదంటి ఇద్దరు ఆడపిల్లల పెళ్లిల కోసం ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేసిన పుస్తె,మట్టేలను లను గుర్రాల సుజాత స్వామి ల కుమార్తె కళ్యాణికి,లింగంపల్లి పుష్ప శివకుమార్ ల కుమార్తె శివాని లకు ఆలయ దాసాజీ ప్రణయజి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల కుటుంబ సభ్యులు వారి పెళ్లిళ్ల కోసం పుస్తె,మట్టేలు కావాలని అడగడంతో ఈ విషయాన్ని ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు తెలియజేయడంతో వెంటనే స్పందించి



పుస్తే,మట్టేలను అందజేయడం జరిగిందని అన్నారు. కులం,మతం అనే తేడా లేకుండా పేదింటి ఆడపిల్లలకు సహకారాన్ని అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటివరకు 7000 మంది ఆడపిల్లల పెళ్లిలకు పుస్తె,మట్టేలను అందజేయడం సాధారణ విషయం కాదని,నేటి సమాజంలో డబ్బు చాలా మంది



దగ్గర ఉంటుందని ఆ డబ్బులు పేదవారికి, ఆపదలో ఉన్నవారికి అందజేసే మంచి మనసు కొందరికి ఉంటుందని అలాంటి కొందరు వ్యక్తుల్లో ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఒకరిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ దాసాజీ ప్రణయజి,కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు భాస్కర్ గుప్త లు పాల్గొనడం జరిగింది.

## వీడీ 12 షూటింగ్‌లో హీరో విజయ్‌కి గాయాలు..!



రౌడీ స్టార్ విజయ దేవరకొండ షూటింగ్‌లో గాయపడ్డారని సమాచారం. యాక్షన్ సీన్స్‌ని షూట్ చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని తెలుస్తున్న ది. వెంటనే చిత్రయూనిట్ చికిత్స కోసం విజయ్‌ని ఆసుపత్రికి తరలించారని, వైద్యులు ఫిజియో థెరఫీ చేస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు తెలిసింది. దీనిపై చిత్రబృందం స్పందించలేదు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం వీడీ12 మూవీలో నటిస్తున్నాడు. ఈ మూవీకి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నది. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ డిజాస్టర్ తర్వాత రౌడీ స్టార్ ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన మూవీ పోస్టర్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. దాంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ మూవీలో విజయ్ డబుల్ రోల్‌లో కనిపించనున్నట్లు టాక్. ఓ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషించనున్నట్లు ఫిలింనగర్ సర్కిల్స్‌లో వార్త చక్కర్లు కొడుతున్నది. ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 28న విడుదల కానున్నది.



## ముచ్చటగా.. మూడో రోజు

అనుష్క లీడ్‌రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు 'ఘాటి' అనే పేరుని ఖరారు చేశారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటైర్టైన్మెంట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ మూడు రోజులు మాత్రమే మిగిలివుంది. సరిగ్గా మూడో రోజు అనుష్క పుట్టినరోజు. అదే రోజు ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుండటంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకొని సినిమా ఫస్ట్‌లుక్‌తోపాటు, స్పెషల్ గ్లింప్స్‌ని కూడా మేకర్స్ విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు కూడా ఆ రోజే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. 'వేదం' తర్వాత క్రిష్ దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న సినిమా ఇదే కావడం విశేషం.

## ఈ సారి నార్తిండియాలో శంకర్ భారీ ప్లాన్..!



రాంచరణ్ గేమ్ ఛేంజర్ టీజర్ లాంచ్ డేట్, వెన్యూ ఫిక్స్.. గ్లోబల్ స్టార్ రాంచరణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తు న్నారు. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీజర్ అప్‌డేట్ రానే వచ్చింది. తాజా టాక్ ప్రకారం నవంబర్ 9న గేమ్ ఛేంజర్ టీజర్ లాం చ్ చేయబోతున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను లక్నోలో నిర్వహించను న్నట్టు టాలీవుడ్ సర్కిల్ టాక్. మొత్తానికి శంకర్ ఈ సారి రూటు మార్చి ఏకంగా నార్తిండియాలో ప్లాన్ చేసి భారీ స్కెచ్ వేశాడని అర్థమవుతోంది. ఈ మూవీని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్ర ఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## దేవర వచ్చేస్తున్నాడు..

### ఓటీటీ ప్లాట్‌ఫాంలో తారక్ మూవీ స్ట్రీమింగ్ టైం ఫిక్స్




జూనియర్ ఎన్టీఆర్ టైటిల్‌రోల్ పోషించిన చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవర రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై.. బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. కాగా సూపర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రాన్ని థియేటర్లలో మిస్సయిన వారి కోసం ఓటీటీ స్ట్రీమింగ్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ చిత్రం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. నవంబర్ 8న దేవర నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది. ఇంకేంటి మరి థియేటర్లలో మిస్సయిన వారు డిజిటల్ ప్లాట్‌ఫాంలో చూసి ఎంజాయ్ చేసేందుకు రెడీగా ఉండండి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటించగా.. ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మించారు.

## రకుల్ ప్రీత్ సింగ్‌పై... దారుణమైన ట్రోలింగ్..?

రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. కన్నడ మూవీ 'గిల్లి'తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో తొలిసారిగా 'కెరటం'లో నటించింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో మంచి గుర్తింపును సాధించింది. ఆ తర్వాత సూపర్ స్టార్ మహేశ్‌బాబు, మెగా హీరో రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల్లో అవకాశాలను దక్కించుకొని.. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో అగ్ర హీరోయిన్‌గా ఎదిగింది. ప్రస్తుతం టాలీవుడ్‌కు దూరమైంది. చివరగా తెలుగులో కొండపొలం మూవీలో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో బిజీగా మారింది. ప్రస్తుతం పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది. పెళ్లయిన బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ వస్తున్నది. అయితే, ప్రస్తుతం సోషల్ మీడియాలో రకుల్ ప్రీత్ సింగ్‌పై ట్రోలింగ్ జరుగుతున్నది. దీపావళి పండుగ ఫైర్ క్రాకర్స్ గురించి చేసిన వ్యాఖ్యలను పలువురు సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేస్తున్నారు. ఇంటర్వ్యూలో ఓ ప్రశ్నకు రకుల్ బదులిస్తూ.. 'దీపావళికి అంతా ఫైర్‌కాకర్స్ కాలుస్తుంటారు. చిన్నప్పుడు దీపావళి పండుగ సమయంలో మా పాప రూ.500 నోట్ ఇచ్చాడు. ఇప్పుడు రూ.500 ఎందుకిస్తున్నారు? అని అడిగాను. ఈ డబ్బుతోనే కదా నువ్వు ఫైర్ కాకర్స్ కొని కాలుస్తావు. దాంతో ఎంత కాలుష్యమో తెలుసా? అని ప్రశ్నించారు. అదే డబ్బును అవసరం ఉన్న వారికి పేదవారికి ఇవ్వొచ్చని.. లేకపోతే చాక్‌లెట్స్, ఇంకా ఏమైనా కొని ఇవ్వచ్చని చెప్పారు. ఆయన చెప్పింది నిజమేనని అనిపించిందని, ఆ సమయంలో 5వ తరగతి చదువుతున్నాను. అప్పటి ఇప్పటి వరకు మళ్లీ బాణాసంచా కాల్చలేదు' అంటూ రకుల్ వివరించింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. పలువురు ఆమెపై ట్రోల్ చేస్తున్నారు. ఓ యూజర్ ఖరీదైన బట్టలు



ఎందుకు ధరిస్తున్నారు ? అదే డబ్బును పేదలకు దానం చేస్తారా? అని ఒకరు ప్రశ్నించారు. మరొకరు చికెన్ తినే సమయంలో నోట్లు కూడా తింటారా? మరో యూజర్ కామెంట్ చేశాడు. 'దేవుడికి ధన్యవాదాలు. నా తల్లిదండ్రులు ఇలా కాదు. నా బాల్యాన్ని ఎంజాయ్ చేసేందుకు అనుమతించారు. మంచి చెడులకు మధ్య తేడాను కూడా నేర్పించారు' మరో నెటిజన్ అంటూ స్పందించాడు. ఇదిలా ఉండగా.. రకుల్ ప్రీత్ సింగ్ చివరగా ఇండియన్-2 మూవీలో నటించింది. ప్రస్తుతం, హిందీలో అజయ్ దేవగన్‌తో 'దే దే ప్యార్ దే 2' మూవీలో నటించనున్నది. ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానున్నది.

## 'తండేల్' జనవరికి సిద్ధమే.. కానీ..?



నాగచైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'తండేల్' చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి కథానాయిక. సరికొత్త కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌పై దర్శకుడు అప్‌డేట్ ఇచ్చారు. 'షూటింగ్ దాదాపు పూర్తయింది. జనవరికి సిద్ధంగా ఉన్నాం. ఇంకా 10 రోజుల చిత్రీకరణ మాత్రమే ఉంది. సంక్రాంతికి రామ్‌చరణ్, వెంకటేశ్ సినిమాలు వస్తే.. ఈ సినిమా కొంచెం వాయిదా పడుతుంది. జనవరి 26న విడుదల చేద్దామంటే అది ఆదివారం కాబట్టి చేయలేకపోతున్నాం. సంక్రాంతి కంటే ముందు విడుదల చేయాలంటే సినిమా కంప్లీట్ కాదు. ఇక ఈ సినిమాలో ఎన్నో భావోద్వేగాలు ఉన్నాయి. కచ్చితంగా అందరూ ఈ చిత్రాన్ని ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. దీంతో వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అల్లు అరవింద్ సమర్పిస్తున్న 'తండేల్' దేశభక్తి అంశాలతో నిండిన రా రస్టిక్ ప్రేమకథతో తెరకెక్కుతోంది.

## బ్రౌన్ రైస్ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసా?

చాలా మంది కూడా వైట్ రైస్ ఎక్కువగా తింటూ ఉంటారు. కానీ ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. దీన్ని రోజూ ఎక్కువగా తింటే ప్రయోజనాల కంటే నష్టాలే చాలా ఎక్కువగా ఉంటాయి.అయితే వైట్ రైస్ కంటే బ్రౌన్ రైస్ తినడం ఆరోగ్యా నికి చాలా మంచిది. ముడి బియ్యం అని కూడా పిలువబడే బ్రౌన్ రైస్ శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలతో నిండి ఉంటుంది.దీన్ని తక్కువగా ప్రాసెస్ చేయబడటం వల్ల బ్రౌన్ రైస్ లో ఫైబర్, విటమిన్లు, మినరల్స్ వంటివి చాలా ఎక్కువగా ఉం టాయి. నిజానికి బ్రౌన్ రైస్ అనేది తక్కువగా ప్రాసెస్ చేయబ డుతుంది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. పైగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.బ్రౌన్ రైస్ అనేది ఒక పోషకమైన, ఆరోగ్యకరమైన ఆహార ఎంపిక. ఇది మీ ఆహారంలో చేర్చడానికి మంచి మార్గం. ఇది మీ శరీరానికి అవసరమైన విటమిన్లు ఇంకా ఫైబర్‌ను అందిస్తుంది. ఇది మొత్తం ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది.అంతేగాక చర్మానికి చాలా మంచిది.

## దళపతి 69 రైట్స్‌కు రికార్డ్ ధర...

### బాక్సాఫీస్‌ను రూల్ చేయబోతున్న విజయ్-హెచ్ వినోథ్..!

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా దళపతి 69. హెచ్ వినోథ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్ర పోషిస్తోంది. ఈ మూవీలో ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, బాబీడియోల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే దళపతి 69 కొత్త షెడ్యూల్ షురూ అవగా.. విజయ్‌తోపాటు ప్రధాన తారాగణం పాల్గొంటున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. కాగా ఇప్పుడొక ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతూ.. విజయ్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రం ఓవర్సీస్ థియాట్రికల్ రైట్స్ భారీ మొత్తానికి అమ్ముడుపోయాయన్న వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం రూ.78 కోట్లు పలికాయి. ఈ ధర ది గోట్, లియో చిత్రాల కంటే ఎక్కువ కావడం విశేషం. విజయ్ సినిమాకు క్రేజ్ ఎలా రేంజ్‌లో ఉందో ఈ ఒక్క వార్త చెప్పకనే చెబుతోంది. దళపతి-హెచ్ వినోథ్ కాంబో బాక్సాఫీస్‌ను రూల్ చేయడం పక్కా అని అర్థమవుతోంది. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం 2025 దీపావళి కానుకంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో దళపతి 69 చివరి సినిమా కానుందని తెలిసిందే. మరి విజయ్ లాస్ట్ సినిమా ఎలాంటి జోనర్‌లో ఉండబోతుందో అంటూ.. ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం

**-మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలి**

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**

పాలకుర్తి,నవంబర్06(తెలంగాణ పత్రిక): పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ గురువారం రోజు ఉదయం 11:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు యూత్ నాయకులు అనుబంధ సంఘల నాయకులు అందరు,మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించబోతున్న హనుమండ్ల తిరుపతి రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పిలుపు నిచ్చారు.

# కొడిమ్యాలలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా ఇంచార్జ్ కమిషనర్ ఆర్వీ కర్ణన్




కొడిమ్యాల, ప్రతినిధి నవంబర్ 06. (తెలంగాణ పత్రిక) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం వహించకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జ్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కొడిమ్యాల మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు. కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా సేకరించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తర్వాత ఇంటి గోడకు స్టిక్కర్ తప్పనిసరిగా అంటించాలని, సర్వేలో అలసత్వం వహించరాదని పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డిఓ మధు సుధన్, డిఎమ్ఓ, డిఆర్డిఓ రఘు వరన్, ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో స్వరూప, గ్రామ కార్యదర్శి వంశీవర్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య-శాఖ ముస్తాబాద్‌లో ఆకస్మికంగా తనిఖీలు

**- మొబైల్ స్కానింగ్ పరీక్షలు నిషేధింపబడినవి**

**- ఆడబిడ్డ మగ బిడ్డ అని చెప్పవద్దు**




ముస్తాబాద్ నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ అంజలి, ఆఫ్రెడ్, స్కానింగ్ సెంటర్ లను ముస్తాబాద్ మండలంలో ఆకిస్మికంగా తనిఖీ చేసినారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ లలో మొబైల్ స్కానింగ్ పరీక్షలు నిషేధించబడినవి. గర్భాధారణ, జన్యు సంబంధమైన గర్భస్థ పిండానికి సంబంధించిన కనుగొనడానికి, రెండు లేదా ఎక్కువ గర్భ సావము జరిగినప్పుడు , కుటుంబ ములో ఎవరైనా మానసిక బుద్ధి మాంద్యము శరీరక వై పల్యము ఉన్నప్పుడు మాత్రమే పరీక్షలు నిర్వహించాలి . ఏ విధమైన సైగలు బొమ్మలు ఇతర పద్ధతులలో ఆడబిడ్డ ,మగ బిడ్డ తెలియజేయకూడదు. తెలియజేసిన చట్ట ప్రకారము పదివేల జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని మరియు డాక్టర్ యొక్క పట్టా రద్దు సిఫారసు చేయబడుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించినారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజ్ కుమార్, హెచ్ ఈ బాలయ్య , సి హెచ్ ఓ బాలచంద్రము పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హాండ్ బాల్ పోటీల్లో గాయత్రి విద్యార్థినికి కాంస్య పతకం

**- గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-06 (తెలంగాణ పత్రిక): తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2 వ తేది నుండి 4 వ తేది వరకు ఆసిఫాబాద్ లో నిర్వహించిన 38 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ - 2024 లో, పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆకుల అక్షిత పాల్గొని,అత్యుత్తమ ఆటతీరుతో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తక్కువ సమయంలోనే ఎక్కువగా సాధన చేసి, తన అత్యుత్తమ ఆటతీరు కనబరిచి రాష్ట్ర స్థాయి లో తృతీయ స్థానం సాధించడం అనేది మా పాఠశాలకు, పెద్దపల్లి జిల్లా కి గర్వకారణమని, కాంస్య పతకం సాధించిన విద్యార్థినిని, పతాక సాధనలో కృషి చేసిన పిఈటి స్రవంతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొని అభినందించారు.

# నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**



సుల్తానాబాద్,నవంబర్-06 (తెలంగాణ పత్రిక):పెద్దపల్లి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి, భూపతి పూర్, ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని , ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ 2024 పోస్టర్ ఆవిష్కరణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 6:జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు-2024 సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 8వ, 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందిఇందుకు సంబంధించిన పోస్టర్ రాజన్న సిరిసిల్ల విద్యాధికారి ఏ రమేష్ కుమార్ ఆవిష్కరించారు తదనంతరం డిఈఓ వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫి క్ టెంపర్ ను కల్పించడంలో జనవిజ్ఞాన వేదిక పాత్ర చాలా ఘన నీయమైన పాత్ర పోషిస్తుంది విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు జిల్లా అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 1) పాఠశాల స్థాయిలో తేదీ: 07-11-2024 గురువారం,2) మండల స్థాయిలోతేదీ: 21-11-2024 గురువారం,3)జిల్లా స్థాయిలో తేదీ 28-11-2024 గురువారం,4) రాష్ట్రస్థాయిలో 2024డిసెంబర్ 14 -15 -16 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది పాఠశాల స్థాయిలో 8వ 9వ మరియు 10 వ తరగతి విద్యార్థులకు తరగతుల వారిగా విడివిడిగా టెస్ట్ కండక్ట్ చేసి ఎనిమిదవ తరగతి నుండి ఒకరిని,తొమ్మిదవ తరగతి నుండి ఒకరిని, పదవ తరగతి నుండి ఒకరిని,ఎంపిక చేసి మండల స్థాయిలో ఈ ముగ్గురు పాల్గొంటారు తెలుగు మీడియం నుండి ముగ్గురుని అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం నుండి ముగ్గురిని ఎంపిక చేసి మండల స్థాయి పోటీ కి పంపవలసి ఉంటుంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇవే టీములు జిల్లా స్థాయిలో రాష్ట్ర సాయిలు పాల్గొంటాయి అని తెలియజేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్వాడి గంగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం ఆంజనేయులు,జిల్లా కోశాధికారి మెడపట్ల కిషన్, జిల్లా కార్యదర్శి రాజలింగం, జిల్లా ప్రచార కమిటీ బాధ్యులు కులేరి ప్రేమ్ సాగర్, పిట్టల దేవరాజు ,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి కబడ్డీ మరియు యోగ పోటీలకు ఎంపిక




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల గీతానగర్ సిరిసిల్ల లో చదువుతున్న విద్యార్థులు కబడ్డీ టీ. రీశ్వంత్, ఐ. దీపక్ మరియు యోగ లో లిఖిత ఎంపిక, విద్యార్థులు ఆటలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ూ%. శారదా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టీ. సురేష్ ను ప్రధానోపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ,పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు. వీరు ఈనెల 7 నుండి 9 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే కబడ్డీ పోటీల లో విద్యార్థులు పాల్గొనడం జరుగుతుంది %ూ+ఖీ% సెక్రటరీ నర్రా శ్రీనివాస్ రెడ్డి తెలియజేయడం జరిగింది వీరి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# ఘనంగా నల్ల మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



సుల్తానాబాద్,నవంబర్-06 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం నల్ల యువసేన ఆధ్వర్యంలో నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వీట్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బైరగోని ప్రభాకర్ మాట్లాడుతూ, నల్ల మనోహర్ రెడ్డి ఆపదలో ఉన్నవారికి దేవుడని,మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు.

# కుల గుణన కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ కులం అని చెప్పాలి



పాలకుర్తి,నవంబర్06(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ కులబాంధా వులకు మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి, ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో నమస్కారాలతో.... విన్నవించు విషయం ఏమనగా నేడు 06-11-2024 నుండి తెలంగాణ ప్రభుత్వం కులగణన చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.....కులగణన తదితర వివరాలు సేకరించుటకు మీ ఇంటికి చ్చే(ఎన్యూమరేటర్)వారికిమన కులం విశ్వబ్రాహ్మణ కులమని మాత్రమే చెప్పండి మన కులం పేరు కమ్మరి, వడ్రంగి,క%శీ%చరి, కాశే(శిల్పలు)అవుసుల(స్వర్ణకార) అని చెప్పకండి అవి కేవలం వృత్తికి సంభందించినవి మాత్రమే మన కులం విశ్వబ్రాహ్మణ అని నమోదు చేయించటం వలన రాష్ట్ర జనాభాలో మన సంఖ్య ఎంత అనేది తేటతెల్లం అవుతుంది తద్వారా రాజకీయ-ప్రభుత్వ పదవులలో , విద్యా, ఉద్యోగాల్లో ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మన వాటాను మనము దక్కించుకోవచ్చు ఎప్పటి లాగే... మన%శీ% చేస్తున్న వృత్తుల పేర్లనే మన కులమని చెప్పి మన సంఖ్యను తగ్గించు కోవద్దు ఇలా చేస్తే మనల్ని ఏ రాజకీయ పార్టీలు గుర్తించవు తగు ప్రాతినిధ్యం కల్పించవు నేటి రాజకీయాలన్నీ ఓట్ల చుట్టు తిరుగుతన్నవి ఏకుల%శీ%లో ఎక్కువ ఓట్లు ఉంటే ఆ కులం భజన చేస్తున్న రోజులు ఇవి మనం మారుదాం మన బలాన్ని.. బలగాన్ని... పెంచుకుందాం .ఐకమత్యమే బలం అదే మన ఆయుధం. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండి కులం పేరు కచ్చితంగా విశ్వబ్రాహ్మణ కులం అని రాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొమ్రోజు సోమన్న , కోశాదికారి కాసోజు సమ్మయ్య చారి , ఉపాధ్యక్షులు ఉపేంద్ర చారి ,రమేష్, సహాయ కార్యదర్శి కడార్ల భానుచందర్, అరేంద్రా అరవింద్, పట్టణ అధ్యక్షుడు గాంధరీ సంపత్ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ గా ఎల్లయ్య చేసిన సేవలు మరువలేనివి

**- బెజ్జంకి రాంబాబును పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు..**



చిగురుమామిడి,నవంబర్ 06(తెలంగాణ పత్రిక): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచారకార్యదర్శి,న్యాయవాది బెజ్జంకి రాంబాబు తండ్రి చిగురుమామిడి మాజీసర్పంచ్ బెజ్జంకి ఎల్లయ్య బుధవారం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా ఎల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఎల్లయ్య మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందించారని,ఎల్లయ్య మృతి చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాంబారి కొమురయ్య,మాజీ ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం,నాగెల్లి రాజిరెడ్డి,ఎస్కే సిరాజ్,మహంకాళి కొమరయ్య,దేశిని రాజయ్య,తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన గృహాలకు స్టిక్కరింగ్




పాలకుర్తి,నవంబర్06 (తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గ్రామాలలో గణకుల ద్వారా చేపడుతున్న గృహాల గుర్తింపు, గృహాలకు స్టిక్కరింగ్ ను పరిశీలిస్తున్న, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది పాల్గొన్నారు

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన్న మాజీ జెడ్పీ చైర్మన్ వసంత



రాయికల్ నవంబర్ 6(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంత పరిశీలించారు.ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకునే సమయంలో రైతన్నకు ఎలాంటి కష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం,అధికారులదే.తెలంగాణ రాష్ట్రంలో ఈ 11 నెలల పాలన ఒక విధ్వంసం.మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా,వారికి అండగా నిలిచి కొనుగోలు జరిపిన ఘనత కేసీఆర్ సర్కార్ దే.కానీ 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన చుసిన రైతులు కన్నెర్రా జేసీ,కాలదన్నిన పరిస్థితి కనిపిస్తుంది.అధికారంలోకి వస్తే వరికి మద్దతూ ధరతో పాటు బోనస్ కల్పిస్తాం అని పేర్కొన్న రేవంత్ రెడ్డి,నేడు సీఎం అయ్యాక సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని రైతుల ఆశలపై నీళ్ళు చల్లారు.బోనస్ ప్రకటన,రైతు బంధు పెంపు, రుణమాఫీ,కౌలు రైతుల సహాయం కోసం ఎలాంటి అర్జీలు రైతులు పెట్టలేదన్నారు.బోనస్ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి ది రెండు నాలుకల ధోరణి.సీఎం స్థాయిలో ఇచ్చిన ఆయన మాటలకు ఆయనకే విలువ లేదు.ప్రభుత్వం పనితీరుతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితి.రైతు బోనస్ అన్న ప్రభుత్వం నమ్మిన రైతు కి బోగస్ ప్రభుత్వం అయ్యింది.ఆరు గాలం కష్టపడి పండించిన పంటను రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే తూకం వెయ్యాలి. రైతులకు ఇబ్బంది కలిగిస్తే బీఆరెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.బోనస్ పేరుతో ప్రభుత్వం బోగస్ హామీలు,కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.చివరి గింజ కొనే వరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటది ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాణిసాయికుమార్,రాయికల్ పట్టణ అధ్యక్షుడు అనిల్,బిఆర్ఎస్ నాయకులు నారాయణ గౌడ్,రాజేందర్ గౌడ్,వేణు, శ్రీను,రుక్కు,శ్రీనివాస్ గౌడ్,మండల సమన్వయ కమిటీ సభ్యులు మల్లేష్, గంగారాం,కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,సాయికుమార్ మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన రాయికల్ విద్యార్థి....



రాయికల్ నవంబర్ 6 (తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణానికి చెందిన చిట్యాల రాజేశంలావణ్యల కూతురు చిట్యాల అర్చన సురభి మెడికల్ కాలేజీ సిద్ధిపేటలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. అర్చన ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు వివేకవర్ధని ఉన్నత పాఠశాలలో,ఆరు నుంచి పదవ తరగతి వరకు విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో చదివింది. ఇంటర్ అల్ఫోర్స్ కళాశాలలో పూర్తి చేసింది. సీటు సాధించిన అర్చనను పలువురు అభినందించారు.

## ఓటర్ అవగాహన సదస్సు



**- యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు.... సబ్ కలెక్టర్ నారాయణ అమిత్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 06:మీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్ అవగాహన(చైతన్య ) సదస్సును ఎస్వీఈఈపి నోడల్ అధికారి మిర్యాలగూడ డిఎల్పిఓ రాఘవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఓటు రూపంలో దానిని సక్రమంగా వినియోగించుకొని సుపరిపాలన అందజేసే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని, కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంతలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు మీ పరిసరాలలో ఉన్న వ్యక్తులను కూడా చైతన్యవంతం చేయవలసిన బాధ్యత అంబాసిడర్స్ పై ఉందని, అందుకోసం భారత ఎన్నికల సంఘం పౌరులకు కల్పించిన వివిధ రకాలైన యాపులను వినియోగించుకొని ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత అంబాసిడర్స్ గా యువతపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరి బాబు,ఎంఈఓ బాలు, మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, డి టి కల్పన,ఫణి మీనా ఇంజనీరింగ్ కాలేజీ సిబ్బంది, డివిజనల్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి.. రైతుకు రాబడి...

**- నూజివీడు వారి కొత్త వరి వంగడం తో రైతుకు అద్భుతమైన ఫలితాలు**

**- నూజివీడు సీడ్స్ వారి కొత్త రకం వరి విత్తనం సంధ్యతో సాగయిన పొలాల్లో మెగా ఫీల్డ్ విజిట్**

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 6( తెలంగాణ పత్రిక)నూజివీడు సీడ్స్‌వారి ఎన్ పి-9359 -9 సంధ్య" సన్నరకం వరి విత్తనంతో రైతులు చాలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించొచ్చని, దీనివల్ల రైతుకు రాబడి పెరుగుతుందని నూజివీడు సీడ్స్ సెంట్రల్ తెలంగాణ రీజినల్ ఇన్‌ఛార్జ్ రమణారెడ్డి చెప్పారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మేగ్య తాండలో ఏర్పాటు చేసిన "మెగా ఫీల్డ్ విజిట్ లో ఆయన పాల్గొన్నారు.వ్యవసాయంలో 50 సంవత్సరాల పరిశోధన అనుభవం కలిగిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ సంస్థ, తెలంగాణ రైతుల కోసం కొత్త వరి విత్తనం ఎన్ పి-9359-9 సంధ్య" వరి రకాన్ని పరిచయం చేసింది. 130-135 రోజుల్లో కోతకు వచ్చే ఈ విత్తనం, చలికి ఏమాత్రం చలించని సూపర్ ఫైన్ వరి రకం. అధిక దిగుబడితో పాటు అగ్గి తెగులును తట్టుకునే శక్తి తో ఖరీఫ్ మరియు రబీ రెండు సీజన్లకూ అనుకూలంగా ఉంటుందని తెలిపారు.మేగ్య తాండలో 250 ఎకరాల్లో ఎన్ పి-9359 -9 సంధ్య" విత్తనం రకాన్ని సాగు చేసినట్లు రమణారెడ్డి చెప్పారు. నూజివీడు సీడ్స్ బృందం, ఎన్ పి-9359 -9 సంధ్య" విత్తన రకాన్ని సాగు చేసిన పొలాలకు గ్రామంలోని రైతులను తీసుకెళ్లి, విజయవంతమైన ఫలితాలను చూపించింది. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది రైతులు మరియు నూజివీడు సీడ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్ పి-9359 -9 సంధ్య" విత్తన రకంతో వరి పైరు సహజంగానే బలంగా పెరుగుతుందని, యూరియా, కాంప్లెక్స్ ఎరువుల వంటివి చాలా తక్కువ మోతాదులో అవసరమవుతాయని, ఎన్ పి-9359-9 సంధ్య" విత్తనంలో ఉన్న అనేక మంచి గుణాల్లో ఇది ఒకటని రమణారెడ్డి చెప్పారు. మిగిలిన సన్న రకాలతో పోలిస్తే ఎన్ పి-9359 -9 సంధ్య" రకానికి తెగుళ్ల బెడద చాలా తక్కువన్నారు. మిగిలిన వరి విత్తనాలతో పోలిస్తే, ఎన్ పి-9359-9 సంధ్య"తో దిగుబడి కూడా దాదాపు 20 శాతం పెరుగుతుందని వివరించారు. మార్కెట్‌లో రైతుకు ఒక్కో బస్తాకు రూ.100 నుంచి రూ.200 వరకు ఎక్కువ మిగులుతుందని వెల్లడించారు. "తక్కువ పెట్టుబడి, ఎక్కువ దిగుబడి, మరింత రాబడి" కోసం ఎన్ పి-9359-9 సంధ్య" విత్తనం వేసుకోవాలని రమణారెడ్డి రైతులకు సూచించారు.రైతులకు ఏ ప్రాంతంలో ఏ వెరైటీలు అవసరం, ఏ వాతావరణ పరిస్థితుల కోసం ఎలాంటి బలమైన రకం ఉండాలి, నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చేందుకు ఎలాంటి వంగడం అవసరం అనే విషయాలపై నూజివీడు సీడ్స్‌లో ఎప్పుడూ పరిశోధనలు జరుగుతూనే ఉంటాయని కూడా రమణారెడ్డి చెప్పారు. పరిశోధనల్లో అభివృద్ధి చేసిన ఎన్ పి-9359 -9 సంధ్య" వంటి విత్తనాలను మార్కెట్‌లోకి తీసుకురావడానికి కనీసం ఐదేళ్లు పడుతుందని వివరించారు. ఈ ఐదేళ్లు కంపెనీలో అంతర్గతంగా సాగు చేసి ఫలితాలను అధ్యయనం చేస్తామన్నారు. ఆ తర్వాత, శాంపిల్స్ రూపంలో కొందరు రైతులకు ఇచ్చి, పైరు పెరుగుదల మరియు దిగుబడిని మరో రెండేళ్ల పాటు నిశితంగా పరిశీలిస్తామన్నారు.ఎన్ పి-9359-9 సంధ్య" రకం మార్కెట్‌లోకి వచ్చి ఇది మూడో సంవత్సరమని రమణారెడ్డి వెల్లడించారు. తొలి ఏడాది 10 మంది రైతులకు శాంపిల్స్ రూపంలో ఇచ్చామన్నారు. విత్తనం పనితీరు బాగుండడంతో రెండో సంవత్సరం మరికొందరికి ఇచ్చి సాగు చేయించామన్నారు. వాళ్ల దగ్గర కూడా మంచి ఫలితాలు రావడంతో ఎన్ పి-9359 -9 సంధ్య" విత్తనాన్ని పూర్తిస్థాయిలో మార్కెట్‌లోకి తీసుకొచ్చామని రమణారెడ్డి తెలిపారు.ఎన్.పి-9359-9 సంధ్య" సన్నరకం విత్తనాన్ని నూజివీడు సీడ్స్ గత రెండేళ్లుగా రైతులకు



శాంపిల్‌గా ఇస్తూ వచ్చిందని. ఆశించిన ఫలితాలు వచ్చి, రైతుల మన్ననలు అందుకోవడంతో రైతులందరి కోసం విత్తనాన్ని ఈ ఏడాది నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి అందిస్తుందని. ఎన్.పి-9359 -9 సంధ్య" సన్నరకం వరి విత్తనాన్ని ఇప్పటికే సాగు చేసిన రైతులు చెప్పిన ప్రకారం, వరి పంటకు పురుగుమందుల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, తక్కువ పిచికారీలు సరిపోతాయని. సాధారణం కంటే తక్కువ ఎరువులతోనే పైరు బలంగా పెరిగిందని తెలిపారు.మెగాఫీల్డ్ విజిట్‌కు వచ్చిన రైతులు, ఎన్.పి-9359 -9 సంధ్య" విత్తనంతో సాగయిన పొలాల కళను, పైరు ఎదుగుదలను, నిండుగా ఉన్న వరి కంకులను చూసి ఆశ్చర్యపోయారు, ఆనందం వ్యక్తం చేశారు. నూజివీడు సీడ్స్ వారి ఎన్ పి-9359 -9 సంధ్య" పనితీరుపై ఏర్పాటు చేసిన మెగా ఫీల్డ్ విజిట్‌లో ముఖ్య అతిథిగా ప్రముఖ జానపద గాయని మొగిలి దుగ్గంటి కొమరమ్మ (బలగం మూవీ జానపద పాట గాయని) పాల్గొన్నారు. తన పాటలతో అలరించారు. " ఎన్ పి-9359 -9 సంధ్య" వరి రకం విత్తనం ప్రయోజనాల గురించి కూడా ఒక చక్కటి పాట పాడి రైతుల్లో ఉత్సాహం నింపారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ చూపాలి**

**- ఏబీవీపీ డిమాండ్**

హుస్నాబాద్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 06(తెలంగాణ పత్రిక)రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్ అంబేద్కర్ కూడలిలో ఏబీవీపీ చేపట్టిన మహాధర్నా కార్యక్రమంలో సావుల ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా విద్యారంగ సమస్యలు మాత్రం తీరడం లేదంటూ వాపోయారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 300 రోజులు గడుస్తున్నా ఐదవ గ్యారంటీ యువ వికాసం పేరున విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో అంతర్జాతీయ స్థాయి పాఠశాలల ఏర్పాటు హామీలను విస్మరించడం సరికాదన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సుమారు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా చొరవ చూపాలని కోరారు. లేనియెడల మంత్రులు శాసనసభ్యుల పర్యటనలకు ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్, సంయుక్త కార్యదర్శులు రాహుల్, చరణ్, భాను, నవీన్, కల్యాణి తోపాటు అధికసంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి**

**- నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి**

**- శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-06 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గంగారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం,శ్రీరాంపూర్ లో నిర్మాణం అవుతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను కలెక్టర్ పరిశీలించారు.కాల్వ శ్రీరాంపూర్



మండలం పెగడపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ఏ ఇండ్లు మిస్ కాకుండా సమగ్ర సర్వే నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల మరిన్ని సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు.కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తూ, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ధాన్యం తేమ శాతాన్ని



ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల పర్యటన సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం,సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాల లో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ.శ్రీ మాల తహసీల్దార్ వకిల్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలు భాగంగా జిల్లా కలెక్టర్ ఇంటికి చేరుకున్న బృందాలు**

పెద్దపల్లి, నవంబర్ -06 (తెలంగాణ పత్రిక):పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే హౌస్ లిస్టింగ్ లో భాగంగా బృందాలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష క్యాంపు కార్యాలయానికి చేరుకున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇంటికి హౌస్ లిస్టింగ్ చేస్తూ స్టిక్కర్ ను బృందాలు అతికించాయి.నవంబర్ 6 నుంచి నవంబర్ 8 వరకు మూడు రోజులపాటు ప్రతి ఎనిమిరేటర్ తన పరిధిలోని 150 ఇండ్లను చెక్



చేసుకుని స్టిక్కర్ అతికించడం జరుగుతుందని, తరువాత ప్రతిరోజు 10 ఇండ్ల చొప్పున 15 రోజులలో సర్వే పూర్తి చేయాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు అవసరమైన సమాచారం సేకరించి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యు-14 వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్ 68వ ఎస్ జి ఎఫ్

- విజేతలకు బహుమతులు ప్రదానం
-ఎస్ ఐ సౌదం సందీప్.మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి. లావణ్య










**కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 06.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో బుధవారం 68వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14 బాలికలు మరియు బాలుర వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఒలంపిక్ పతాకం ఆవిష్కరించారు.కొడిమ్యాల ఎస్ఐ సౌదం సందీప్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి లావణ్య తో కలిసి ఎస్ జి ఎఫ్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై సౌధం సందీప్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని విద్యార్థిని విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడల పట్ల అభిమానాన్ని పెంచుకొని ఆరోగ్యంగా ఉండాలని,ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడం లో భాగస్వామ్యం కావాలని ప్రతి ఒక్క క్రీడాకారునికి ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లను ఉపయోగించుకొని ఉన్నత విద్యాభ్యాసం ఉద్యోగ అవకాశాలను పొందాలని తెలిపారు.ప్రిన్సిపల్ బి. లావణ్య మాట్లాడుతూ మాడల్ స్కూల్ కి క్రీడోత్సవాల్లో భాగంగా వచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని వచ్చిన క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.ఎస్ జి ఎఫ్ క్రీడలకు కొడిమ్యాల మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల వేదిక కావడం ఆనందదాయకం అన్నారు.మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉండాలని ప్రతి విద్యార్థి ప్రతిరోజు కొంత సమయం ఆటలకు కేటాయించాలన్నారు .కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ పాఠశాలల క్రీడాకారులు బాలురు బాలికల విభాగంలో పాల్గొన్నారు.ఈ క్రీడ ల కార్యక్రమానికి మెమోంటోస్ బహూకరణకు శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో విజేతలకు అందచేయడం జరిగింది.భోజనం సహకారం ఎం. రాకేష్ అందచేశారు.ఈ క్రీడా పోటీలలో ఉమ్మడి జిల్లా వాలీబాల్ జట్లు హొరాహొరీగా పోరాడే ప్రథమ స్థానంలో బాలికల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా ద్వితీయ స్థానం జగిత్యాల జిల్లా జట్లు నిలువగా బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో జగిత్యాల జట్టు ద్వితీయ స్థానంలో రాజన్న సిరిసిల్ల జట్టు నిలిచాయి గెలుపొందిన క్రీడాకారులకు కొడమ్యల మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్ మరియు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి లావణ్య ఏఎంసి వైస్ చైర్మన్ ల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి లావణ్య ఎస్ఐ సౌదం సందీప్ ఎంఈఓ ఐత శ్రీనివాస్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి ,ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మీ నాయక్ పేట ప్రెసిడెంట్ విశ్వప్రసాద్ సెక్రెటరీ అశోక్, శ్రీనివాస్ రెడ్డి ,జి లక్ష్మణ్,సంపత్ రావు,కృష్ణ,ఎ . శ్రీనివాస్ ,కొడిమ్యల మండలం సెక్రెటరీ బి.రాజ మల్లయ్య పీడీలు అనుప్ రెడ్డి, వీరుపాల్ రెడ్డి ,దేవయ్య, హరీష్, రాజకుమార్, శ్రీనివాస్,మహేష్, అజీమ్ , ప్రభాకర్, అనిల్, రాము, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు పకడిబందీగా జరగాలి

-ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయాలి
-వరి కొనుగోలు చేసిన తర్వాత విను వెంటనే లోడింగ్ చేయాలి
-ఇలా చేయడం ద్వారా రైతులకు నగదు పడుతుంది కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలి -వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాబి



వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 తెలంగాణ పత్రిక : వనపర్తి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తేమ శాతం పక్కడ బందిగా చెక్ చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాభి ఆదేశించారు. బుధవారం మదనాపురం మండల పరిధిలోని గోపన్ పేట.ఆత్మకూర్. మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పి ఎ సి ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాబి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు.గన్ని బ్యాగులు.టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కలెక్టర్ స్వయంగా డిజిటల్ కాలిబార్ మీటర్ ద్వారా సన్న లను టెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు. తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.తాలు చెక్ చేసే విధానాన్ని ప్రతి ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ తెలుసుకోవాలని అన్నారు.తాలు చెక్ చేసే విషయమై పి పి సి ఇంచార్జులకు అందరికీ మరోసారి సమగ్ర ట్రైనింగ్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు బుధవారం సాయంత్రానికి హార్వెస్టార్ అందరితో మీటింగ్ ఏర్పాటు చేయాలని వరి కోతల అంశం పై వారికి అవగాహన కల్పించాలని చెప్పారు.ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత విను వెంటనే లోడింగ్ జరిగి మిల్లర్లు అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలని అన్నారు. అనంతరం కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపులో పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. ఆత్మకూరు మండల పర్యటన లో భాగంగా



కలెక్టర్ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఆభరణాలు ఊరేగింపులో పాల్గొన్నారు.మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి. దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి.స్వామివారి ఖండువాతో కలెక్టర్ ఊరేగింపులోకి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి.దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన రెడ్డి.వనపర్తి జిల్లా బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి.వనపర్తి జిల్లా సివిల్ సప్లై డిఎం ఇర్ఫాన్. వనపర్తి జిల్లా డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్.ఆత్మకూరు ఎంపీడీవో సుజాత.ఆత్మకూర్ తహశీల్దార్ చాంద్ భాష.ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన.సాయిప్రసన్న



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06** నిజామాబాద్ జిల్లా లో – అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ఎస్ జీ ఎఫ్ జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఇందూరు బిడ్డ సాయి ప్రసన్న ఎంపిక కావడం పట్ల అర్బన్.ఎమ్మెల్యే.ధన్ పాల్ సూర్యనారాయణ ప్రసన్నను అభినందించారు.అక్టోబర్ 26,27 తేదీలో వికారాబాద్ లో రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో బాలికల విభాగం అండర్ – 29 వెయిట్ కేటగిరి లో గోల్డ్ మెడల్ సాధించిన నిజామాబాద్ బోర్గం జడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న సాయి ప్రసన్న ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి టైక్వాండలో ఘనవిజయం సాధించడం ఎంతో గర్వకారనమని అన్నారు.ఈనెల 7 నుండి 12వ తేదీ వరకు మధ్యప్రదేశ్ విదిశ లో జరగబోయే ఎస్జీఎఫ్ జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికై మన జిల్లా క్రీడాకారిణి సాయి ప్రసన్న జాతీయ స్థాయిలో కూడా మెడల్ సాధించాలని ప్రతి పిల్లలు చదువుతోపాటు క్రీడాల్లో కూడా రాణించాలని మన తెలంగాణకు మన జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు.కోచ్ మనోజ్ కుమార్ ను అభినందించారు .ఈ సందర్భంగా సాయి ప్రసన్న తండ్రి గంగాధర్ పాల్గొన్నారు.

# పిప్రి ఎత్తిపోతల పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే - మండలవాసుల చిరకాల వాంఛ నెరవేరింది - ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన పిప్రి గ్రామస్తులు

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక):** పిప్రి ఎత్తిపోతల పథకం ద్వారా 4200 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తెలియజేశారు. బుధవారం లోకేశ్వరం మండలం లోని పిప్రి గ్రామంలో ఎత్తిపోతల పథకం పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.. గత ప్రభుత్వ హయాంలో పాలకుల నిర్లక్ష్య ధోరణితో పిప్రి ఎత్తిపోతల పథకానికి 58కోట్లు మంజూరు కాగా అప్పటి ఎమ్మెల్యే పిప్రి పేరున ఉన్న ఎత్తిపోతల పథకం ద్వారా ఆ గ్రామానికే నిధులు కేటాయించ లేదన్నారు. ఇట్టి విషయమై గత అసెంబ్లీ ఎలక్షన్లలో తాను ప్రచారానికి వచ్చిన సమయంలో గ్రామస్తులు తమ సమస్యను తనతో విన్నవించుకున్నారని తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పిప్రి గ్రామానికి సాగునీరు అందేలా కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వంతో కొట్లాడి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానన్నారు..మొత్తం 77 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపడతామన్నారు. రైతాంగ సంక్షేమమే తన ధ్యేయమని తలాపున ఉన్న గోదావరి జలాలను వినియోగించుకొని మన ప్రాంతం సస్యశ్యామలం అయ్యేందుకు ముందుకు సాగుతానన్నారు. ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో పూర్తయితే పిప్రి,లోకేశ్వరం, నగర్ బాగాపూర్, ధర్మోరా, గోడిసేరా, రాయపూర్ కాండ్లి, మొహలా గ్రామాల్లో 4200 ఎకరాల భూమికి సాగునీరు అందుతుందన్నారు. ప్రతి గుంటకు సాగునీరు అందించడమే తన ధ్యేయమన్నారు. ఇప్పటివరకు పాలకులు సాగునీటిపై దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరం అని



అన్నారు. రైతులంతా సంఘటితంగా ఉండి పిప్రి ఎత్తిపోతల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం తమ చిరకాల వాంఛను నెరవేర్చిన ఎమ్మెల్యే రామారావు పటేల్ను పిప్రి గ్రామస్తులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెండే శ్రీధర్, చిన్నారావు, తేలు విలాస్ మరియు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట మండలం లో పర్యటన చేయనున్నా గ్రంధాలయ సంస్థ చైర్మన్.బానోత్ రవి చందర్, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు మైల జయరాం రెడ్డి,

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 6,(ములుగు జిల్లా ప్రతినిధి)**మంగపేట మండలం లో 07.11.2024 గురువారం రోజున ఉదయం 11.00 గంటలకు మంగపేట మండల కేంద్రం లోని గ్రంధాలయం ను విజిట్ చేయనున్నా జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీ బానోత్ రవి చందర్ అనంతరం షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులుపంపిణీచేయనున్నారు కావున ఈ కార్యక్రమానికి మండలంలోని .జిల్లానాయకులు, నియోజకవర్గనాయకులు,బ్లాక్.కాంగ్రెస్ నాయకులు, మండలనాయకులు, అన్ని గ్రామాలలోనీ అధ్యక్ష %డ% ప్రధాన కార్యదర్శి లురావాల్సిందిగాకోరుతూన్నారు,




# అన్ని రకాల ధాన్యానికి బోనస్ రు.500 ప్రకటించాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

**మునగాల – ప్రతినిధి, నవంబర్ 6, (తెలంగాణ పత్రిక)**కలకోవ గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభలు సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లూరు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అట్టాసంగా ప్రారంభించిన ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడమే తప్ప ధాన్యం కొనుగోలను ప్రారంభించలేదని ఇప్పటికే రైతులు పండించిన పంట చేతికి వచ్చిన పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని సెంటర్లలో ధాన్యం ఆరబోసి ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బొనస్ రు.500 సన్న వడ్ల కు మాత్రమే వస్తానని చెప్పటం సరైనది కాదని అన్ని రకాల వడ్లకు ధాన్యముకు ప్రకటించిన విధంగానే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అమ్ముతున్నారనిఅన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చారు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచారని కార్మికుల పై పని భారం పెంచేందుకు పెంచు తున్నారని అన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న,
ఎస్కే సైదా, జె విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, స్టాలిన్ రెడ్డి, బోళ్ల కృష్ణారెడ్డి,వెంకట కోటమ్మ, వెంకటాద్రి, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గురవయ్య, అనంతరం గ్రామ కన్వీనర్ సురభి వెంకటనారాయణ నూతన గ్రామ శాఖ కార్యదర్శిలుగా కాసాని ముత్తయ్య, మండవ శాంతి, పడిసిరి నరసింహారావు, వెంకట కోటమ్మ. ఎన్నుకోవడం కోడం జరిగినది.

# 11 వరకు డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు

**బెల్లంపల్లి, నవంబర్ 6 (తెలంగాణ పత్రిక )** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 1, 3, 5వ సెమిస్టర్ల రెగ్యులర్ బ్యాక్లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించడానికి గడువును ఈనెల 11వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పరీక్షల నిర్వహణ అధికారిని రేష్మ ఎం ఏ, తెలిపారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని పేర్కొన్నారు. పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 11వ తేదీ వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని వివరించారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్లాగ్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పని దినాల్లో,




పని వేళల్లో సంప్రదించాలని కోరారు. ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పరీక్షల నిర్వహణ అధికారిని రేష్మ ఎం ఏ సూచించారు. 9959269975 నెంబర్ను కాంటాక్ట్ చేయగలరని తెలుపడం జరుగుతుంది అని తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించిన.మెదక్ ఆర్డిఓ రమాదేవి

సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

చిన్నశంకరంపేట నవంబర్ 06 తెలంగాణ పత్రికప్రభుత్వం చేపట్టిన కుల గణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో అధికారులతో కలిసి మెదక్ ఆర్డీఓ రమాదేవి ప్రారంభించారు. కాగా సర్వే చేయడానికి శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు , సూపర్వైజర్లు తమకు కేటాయించిన బ్లాక్ లో ఇంటింటికి తిరుగి ఆర్డిఓ రమాదేవి సర్వేను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సర్వే చేసిన తర్వాత ఇంటింటికి స్టిక్కర్లు వేసి కుటుంబ సభ్యుల వివరాలు రాయాలని కుల గణన



సమగ్ర కుటుంబ సర్వేకు మండల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని ఆర్డీఓ రమాదేవి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఎంపిఓ గిజ్జారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి పోటీలకు హబ్సీపూర్ గురుకుల విద్యార్థుల ఎంపిక

దుబ్బాక ప్రతినిధి,నవంబర్06(తెలంగాణ పత్రిక):ఇటీవలే జిల్లా స్థాయిలో జరిగిన వివిధ పోటీలలో దుబ్బాక మండలం హబ్సిపూర్ గురుకుల పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాస్కెట్ బాల్ పోటీలో పదవతరగతి విద్యార్థులు సుచిత్,శ్రవణ్ కుమార్,ఖోఖో అండర్ 17 విభాగంలో ఏ సంజయ్ కుమార్ 9వ తరగతి,కబడ్డీ అండర్ 17 విభాగంలో ఎ భాను పదవ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.ఎంపికైన విద్యార్థులు ఈనెల 8 నుండి 10 వరకు మహబూబ్ నగర్ లో జరిగే 68వ రాష్ట్ర స్థాయి బాస్కట్ బాల్ పోటీల్లో 7నుంచి 9 వ జరిగే యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో 11 నుంచి 13 వరకు వికారాబాద్ జిల్లా తాండూరు లో



జరిగే రాష్ట్ర ఖోఖో పోటీ లలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి తెలిపారు.ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పీఈటి తరుణ్ రాజ్ అభినందించారు.

# సన్నరకం ధాన్యం బోనస్ విషయంలో ఆపోహలొద్దు

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)**సన్న రకం ధాన్యానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ విషయంలో ఎలాంటి అపోహలొద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద డిఆర్డిఏ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. వరి కోతలు, ధాన్యం గురించి స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఆరబోసిన ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం గురించిన వివరాలతో పాటు సుమారుగా ఎంత ధాన్యం రానుందనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సన్న దొడ్డు రకం దాన్యం ఎంత మేరకు వచ్చిందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వాతావరణ వివరాలను రైతులకు తెలియజేస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసు కున్నారు. రైతులు సన్న రకం ధాన్యం బోనస్ అంశాన్ని గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా దానిపై కలెక్టర్ వివరణ ఇచ్చారు. అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎక్కువ శాతం సన్న రకం దాన్యం వస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తెలిపారు . ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన అనంతరం దాన్యాన్ని వెంటనే తరలించేందుకు మిల్లుల ట్యాగింగ్ తో పాటు గోదాంల ట్యాగింగ్ కూడా చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 154 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా వందకు పైగా దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్ద కేంద్రాలలో డ్రయ్యర్లను కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చామని, డ్రయ్యర్ల ను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులోకి తీసుకురావడం వలన నిబంధనల మేరకు మాయిశ్చర్ రావడానికి అవకాశం ఉన్నందున ఈసారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ. 500లు ఓపీఎంఎస్ ట్యాబ్ ఎంట్రీ అయిన వెంటనే సంబంధిత రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికి సంబంధించిన బోనస్ విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు పోవద్దన్నారు. హనుమకొండ జిల్లాలో కమలాపూర్, ఎల్కతుర్తి, ధర్మసాగర్, వేలేరు మండలాల్లో చాలావరకు వరి కోతలు పూర్తయ్యాయని, ఈ మండలాల నుండే ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వరి కోతలు పూర్తి చేసుకుని ముమ్మరంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ జగత్ సింగ్, వ్యవసాయ, డిఆర్డిఏ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తీర్ణత సర్టిఫికెట్స్ అందజేత



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 06(తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని దేవన్నపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 2023-24 కి చెందిన విద్యార్థులకు పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. రమాదేవి అధ్యక్షత వహించగా హసన్పర్తి మండల విద్యాధికారి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొనీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రామిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా సిలువేని మల్లేశం



**చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక.నవంబర్ 06**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు మ్యాకల పర్శ రాములు ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శిగా అరేపెల్లి మాజీ సర్పంచ్ సిలువేని మల్లేశంను బుధవారం నియమించారు. బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయలలో అన్యాయం జరుగుతుందని, బీసీల హక్కుల కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బైరాగోని గోపి గౌడ్, కార్యదర్శి ఎడ్ల నరేందర్ నాయకులు సర్ఫుద్దీన్, దేవయ్య, యాస స్వామి పాల్గొన్నారు.

# జీవో 164 రద్దు చేయాలి.!

### -వివోఏల మాదిరిగా ప్రత్యేక నిధులు కేటాయించాలి

### -మెప్మా అర్పీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంకణాల శ్రీమతి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి , నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో విధులు నిర్వహిస్తున్న ఆర్పీలకు సంభందించిన జీవో 164 రద్దు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంకణాల శ్రీమతి అన్నారు. ఆమె మాట్లాడుతు సిద్దిపేట మున్సిపల్ ప్రతి అవార్డ్ కు అర్పిలు కృషి తో రావడం జరిగింది ఎక్కడ లేని విదంగా స్టీల్ బ్యాంక్ సెంట్రలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన ఘనత అర్పిలదే అని ఆమె ఆవేదన వ్యాఖ్యాతం చేశారు. మెప్మా లో సుమారు 6000 మంది ఆర్పీలుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెప్మా అర్పీల జీవో 164 రద్దు చేయాలని వివోఏల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలనీ కోరారు. జీవో నెంబర్ 164 మార్చాలని గత పురపాలకశాఖ మంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. విఓఏల మాదిరిగా ప్రభుత్వము ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతినెల మెప్మా ఆర్పిలకు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ ల్లో, కార్పొరేషన్లలో మెప్మా అర్పిలు మహిళా సంఘాలను బలోపేతం చేయడం, ఆర్థిక పురోగతిని సాధించడం లో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నమన్నారు. ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం ఇచ్చే సర్వేలను తాము చేస్తున్నమన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా చేస్తున్నా తమకు తగిన గుర్తింపు లేదని, శ్రమకు తగిన ఫలితం రావడం లేదన్నారు. శ్రీనిధి విఎల్ఆర్ నుండి మెప్మా ఆర్పీల గౌరవ వేతనం ఐదారు నెలలకు ఒకసారి ఇస్తున్నారన్నారు. పండుగలు పబ్బాల పూట తమ గౌరవ వేతనం కోసం పోరాటం చేస్తే తప్ప రిలీజ్ కావడం లేదన్నారు. మెప్మాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఐకెపి వివోఏ లకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిదని తమకు ఎందుకు కేటాయించర ని ఆమె ప్రశ్నిచారు.



ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో సర్వేలకు అధికారులు అందజేసే ఆర్డర్ కాపీలో మెప్మా ఆర్పిల పేర్లు ఉండవని, అయినా అధికారులు మాత్రం తమతో అన్ని సర్వేలు చేయించు కుంటున్నారన్నారు. మెప్మా కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 164 జీవో ద్వారా తాము నష్టపోతున్నామన్నారు. 164 జీవోను మార్చాలని మెప్మా ఆర్పీల రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తం కూమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ లకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. పురపాలక శాఖ సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని అది తమ పరిధిలో లేదని మంత్రులు చెబుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న క్యాబినెట్ సమావేశా లలో 164 జీవోను రద్దు చేయాలనీ ఆమె కోరారు.

## ఉరివేసుకుని ఒకరు మృతి



చిన్న శంకరంపేట నవంబర్:06 తెలంగాణ పత్రిక అనారోగ్యం కారణంగా ఓ వ్యక్తి చెట్టు ఉరివేసుకుని బుధవారం మృతి అందినట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో కొర్వి పల్లి గ్రామానికి చెందిన ముత్తిగల లాలు (25) అనారోగ్య కాండంగా ఇంటి నుండి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు పోలీస్ కు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిసిన సమాచారం మేరకు ఘటనా స్థలాన్నికి చేరుకుని శవాన్ని పంచనామా చేసి పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

### ధాన్యం సేకరణలో తేమ శాతాన్ని ప్రతిరోజు నమోదుకలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 06**:కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.బుధవారం ఆమె మునుగోడు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలను సరిగా నిర్వహించకుంటే కమిషన్ కట్ చేయడం జరుగుతుందని ఆమె కొనుగోలు కేంద్రం నిర్వాహకులను హెచ్చరించారు.రైతులు ధాన్యం తీసుకువచ్చిన అనంతరం 17% తేమ ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని,ఒకవేళ తేమశాతం ఎక్కువుంటే అక్కడే ఆరబెట్టాలని, వర్షం వచ్చేలా ఉంటే పక్కనే ఉన్న గోదాంకు ధాన్యాన్ని తరలించాలని సూచించారు.రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ముఖ్యంగా తేమ ఎక్కువగా లేకుండా తాలు, మట్టి పెల్లలు లేకుండా తీసుకురావాలని తెలిపారు.అనంతరం మునుగోడు ఉన్న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఒక్క శాతం తేమ ఎక్కువున్నా సిసిఐ వారు పత్తిని కొనుగోలు చేయడం లేదని,కొనుగోలు కేంద్రంలోనే ఉంటే వర్షానికి పత్తి తడిసిపోతున్నదని, క్వింటాలకు 6000 రూపాయల చొప్పున ఖర్చు అవుతున్నదని, కిలోకు 16 రూపాయల చొప్పున కూలీ చెల్లిస్తున్నామని, అందువలన సరాసరి తేమని పరిగణనలోకి తీసుకొని పత్తిని కొనుగోలు చేయాలని పత్తి రైతులు జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు.పత్తి తేమ



శాతం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని ,వారి నిబంధనలను తప్పకుండా పాటించవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ పత్తిని ఎప్పుడు తీసుకువచ్చారని, కొనుగోలు కేంద్రానికి తెచ్చినప్పుడు తేమ శాతం ఎంత ఉందని? ఇప్పుడు ఎంత ఉందని ప్రశ్నించారు.అనంతరం సీసీఐ ప్రతినిధులతో మాట్లాడుతూ సరైన విధంగా తేమ వచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు.పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తహసిల్దార్ నరేందర్, సిసిఐ ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించండి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 062024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ విద్యార్థుల వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు దీనిని ఇంటర్ బోర్డు ప్రకటించిందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు ఈ నెల 26వ తేదీ వరకు పరీక్షల ఫీజులు చెల్లించవచ్చని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తెలిపారు.రాష్ట్ర ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం నిర్ణయం మేరకు ఆయా గ్రూపుల విద్యార్థుల పరీక్ష ఫీజులను ఆన్లైన్లో నిక్షిప్తం చేయడం జరిగిందని ఆ మేరకు విద్యార్థులు ఫీజులను ఆయా కళాశాలలలో ప్రిన్సిపాల్ ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల, కేజీబీవీ, ఇతర అన్ని రకాల రెసిడెన్షియల్ విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజులను ఈ నెల 26వ తేదీ లోపల ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చని అన్నారు.వంద రూపాయల అపరాధ రుసుము మొదలుకోనీ, 2 వేల రూపాయల అపరాధ రుసుము తో డిసెంబర్ 27వ తేదీ వరకు చెల్లించవచ్చని చెప్పారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వార్షిక పరీక్షకు ఒకేషనల్ విద్యార్థులకు 750, ఆర్ట్స్ కోర్సులకు 520 రూపాయలు, సైన్స్ విద్యార్థులకు 750 రూపాయలు చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. మొదటి సంవత్సరంలో ఫెయిల్ అయిన సప్లిమెంటరీ విద్యార్థులు అదనంగా మరో 520 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మొదటి సంవత్సరం ప్రాక్టికల్ ఫెయిల్ అయిన వారు మరో 250 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి అన్నారు.

# గుర్తు తెలియని అస్థిపంజరం గుర్తింపు



**సిద్దిపేట, నవంబర్ 6 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లిలో గుర్తు తెలియని వ్యక్తి అస్థిపంజరాన్ని బుధవారం గుర్తించినట్లు సిద్దిపేట మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఎన్సాన్ పల్లిలోని లక్ష్మీ కౌసల్య పెట్రోల్ పంపు వెనుక గల బొలగం సురేష్ కుమార్ కు చెందిన భూమిలో ఈ అస్థి పంజారాన్ని గుర్తించామన్నారు. దాదాపు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తి ఆరు నెలల క్రితం చనిపోయినట్లుగా తెలుస్తోందన్నారు. మృతుడికి గడ్డం ఉండి, పైదవడ ముందు రెండు పళ్ళు ఊడిపోయి ఉన్నాయని చెప్పారు. బూడిద



రంగు ప్యాంట్ ధరించి రెండు మడతలు పైకి మడిచి ఉందన్నారు. మృత దేహాన్ని ఎవరూ చూడనందున పూర్తిగా కుళ్ళిపోయి ఎముకలు మాత్రం కనిపిస్తున్నాయని తెలిపారు.

భూమి యజమాని బొలగం సురేష్ కుమార్ చూసి ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి పరిశోధన చేస్తున్నామన్నారు. అస్థిపంజరం ఆచూకీ తెలిసిన వారు సిద్దిపేట మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక జింక మృతి

### - గుర్తు తెలియని వాహనాలు ఇలా ఢీకొని జింకలు మృతి- పట్టించుకోని అడవిశాఖ అధికారులు

**చిన్న కోడూర్ నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)** సిద్దిపేట జిల్లా పరిధిలో చిన్నకోడూరు మండలం రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న చర్ల అంకిరెడ్డి పల్లెలో గుర్తుతెలియని వాహనం ఢీకొని జింక మృతి.రాజీవ్ రహదారి ప్రమాదంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ. గతంలో అనేక వన్యప్రాణులు మృతి చెందినప్పటికీ ఇప్పటికైనా స్పందించి ప్రమాదాల పట్ల వన్యప్రాణులను కాపాడాలని జిల్లా అటవీ శాఖ అధికారులను. పలువురు కోరుతున్నారు



# బరేషన్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిన పాలకుర్తి నాయకులు




**పాలకుర్తి,నవంబర్06 (తెలంగాణ పత్రిక):**బీహార్ రాష్ట్రంలోని అర్ర పార్లమెంటు నియోజకవర్గం సభ్యులు సుధామ ప్రసాద్ గారి ఆత్మీయ సమ్మేళనాని జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలం కార్యకర్తలు తరలి వెళ్లారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట గ్రామంలోని ఓ వేడుకల మందిరంలో సుధామ ప్రసాద్ గారి ఆత్మీయ సమ్మేళనానికి సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి



గుమ్మడి రాజుల సాంబయ్య .మండల కార్యదర్శి కళింగరాజు .జిల్లా కమిటీ సభ్యులు పోలాస సోమయ్య. తాళ్లపల్లి మల్లయ్య. జీడి సోమయ్య. ఆనంతోజు రజిత .గాయాల బాబు. సారయ్య గణపురం ఎల్లయ్య. గాదపాక ప్రవీణ్. ఉమ సంధ్య రాణి తదితరులు వెళ్లినట్లు పార్టీ మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు తెలిపారు.

## చంద్రుగొండ మండలం లో ముమ్మరం గా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### టిడిపికి పూర్వవైభవం తీసుకొస్తాం టిడిపి పార్టీ మండల నాయకులు వారిది సత్యనారాయణ

చంద్రుగొండ మండలం నవంబర్ 06 ( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్లమెంట్ సభ్యత్వ నమోదు కమిటీ మెంబర్ తేల చెన్నయ్యమరియు వారాది సత్యనారాయణ అధ్యక్షతన అయ్యనపాలెం లో సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సున్నం శోభన్ ,చాపల మడుగు వెంకటేశ్వర్లు, ఐటిడీపీ చిట్టిబాబు, బి విజయలక్ష్మి, బాలు, ప్రసాదు, లాలా మధు, పోటు వేణు, ఎం రామారావు, కె మోహన్ రావు, పి శేఖర్, పద్దం వెంకటి, వరుస వీరభద్రం, కాక



సురేష్, కిరణ్ కృష్ణార్జునరావ్ ,పద్దం రామకృష్ణ, ఖమ్మం పార్లమెంటు సభ్యత హడా కమిటీ సభ్యులు కుదుమూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం

-ఘనంగా నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభం

-వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య-డాక్టర్ నజీర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 6 (తెలంగాణ పత్రిక)**నిరంతరం పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యమని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య-డాక్టర్ నజీర్ దంపతులు అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ అశోకా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవచేతన (విశాలాంధ్ర) పుస్తక ప్రదర్శనను ఎంపి డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా విచ్చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సాహించాలని, పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలు, ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితల పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని, ప్రత్యేక తగ్గింపు ధరలతో వీటిని పాఠకులకు అందించడం అభినందనీయమని అన్నారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి కావ్య-డాక్టర్ నజీర్ సూచించారు. నవచేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ.. ఈ పుస్తక ప్రదర్శన సందర్భంగా 10 నుండి 30 శాతం వరకు అన్ని రకాల పుస్తకాలపై ప్రత్యేక తగ్గింపు అందిస్తున్నామని, ఈ ప్రదర్శన ఈ నెలాఖరు వరకూ కొనసాగుతుందని తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, అరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, డాక్టర్ ఎండి. నజీర్, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు,వివిధ సంఘాల నాయకులు నేదునూరి రాజమౌళి, దొమ్మాటి ప్రవీణ్, దండు మోహన్, ఏ. మురళి, ఎండి. ఉస్మాన్ పాషా, తాండూరి గోపి, సంపతి ప్రభాకర్, ఎం.సాంబయ్య, విద్యాలయ హైస్కూల్ ప్రిన్సిపాల్ గోపి, బి. ఇంద్రారెడ్డి, నవచేతన సిబ్బంది రమేష్, సూర్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియ..

స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటి,

చైర్మన్ కనకం సైదులు...



**తెలంగాణ పత్రిక ఖమ్మం: ప్రతినిధి నవంబర్ 6)**ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కే పక్రియను మరింత వేగవంతం చేయాలని బుధవారం ఖమ్మం నగరంలో జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన స్థంభాద్రి జర్నలిస్ట హౌజింగ్ సోసైటీ ,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త సమావేశం నిర్ణయిఅతిధిగ్రహంలోజరిగిన సోసైటీ చైర్మన్ కనకం సైదులు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎప్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు పల్లా కోండల్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా సోసైటీ ద్వారా వీలైనంత తొందరగా అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం గురించి,ప్రభుత్వం కేటాయించిన స్థలాన్నికి నగదు జమ అంశంపై చర్చించారు.వీలైనంత త్వరగా అర్హులైన వారికి సభ్యత్వాలను చెల్లించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది సొసైటి పాలకవర్గం,మూడు జర్నలిస్టు సంఘాలు ఉమ్మడి గా ,ఐక్యంగా కలిసి పనిచేసి జర్నలిస్టుల అకాంక్షను వీలైనంత తొందరగా నేరవేర్చేందుకు క్రీయాశీలంగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్బంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడూ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందడమే లక్ష్యంగా మూడు యూనియన్లు సోసైటీకి వెన్నుదన్నుగా నిలబడటం అభినందనీయమని పేర్కోన్నారు ,మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు సొసైటి వెనక నిలబడటం సొసైటికి కొండంత బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సోసైటి డైరెక్టర్లతో పాటు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సొసైటి సభ్యులు పాల్గొన్నారు .

# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్







**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)**రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని గుంటూరుపల్లె, నాగారం గ్రామాల్లో పెగడపల్లి పాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో అవక తవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. అలాగే రైతులకు ఎవరు ఇబ్బంది కలిగించిన నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్య చెప్తే తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ శాల అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటిబొట్టు ఒడిసిపట్టి-రేపటి తరాలకి అందించాలి





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-6-తెలంగాణ పత్రిక:-** భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ బాబు తెలిపారు. బుధవారం సోఫీనగర్ లోని గురుకుల బాలికల పాఠశాలలో గర్భజలాల ప్రాముఖ్యతపై అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే భూగర్భ జలాల సంరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రజలకు భూగర్భ జలాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షపు నీరు వృధా కాకుండా ఒడిసిపట్టేందుకై ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు. అనంతరం భూగర్భ జలాల సంరక్షణ పై నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డానియల్, హైడ్రాలజిస్టులు సుహాసిని, చంద్రశేఖర్ లు, వ్యవసాయ శాఖ అధికారులు వినోద్, అరుణ్, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే

# పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 6. తెలంగాణ పత్రిక**బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బుధవారం నుండి 8 వ తేది వరకు మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేయడం జరుగుతున్నదని, ఎన్యూమ రెటర్స్ తమకు కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్ లో పర్యటించి గృహాలను సందర్శించి కుటుంబాల జాబితా రాసి ప్రతీ గృహంపై స్టిక్కర్స్ అంటించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో ఎన్యుమారేషన్ కోసం 2366 మందిని ఇన్యుమ రేటర్ గా నియమించామని, 237 మందిని సూపర్వైజర్ లుగా నియమించామని తెలిపారు. జిల్లా మొత్తంలో 2,90,462 కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. ప్రతీ ఎన్యుమరేటర్ గ్రామీణ ప్రాంతంలో 150, పట్టణ ప్రాంతంలో 125 కుటుంబాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో 2023, పట్టణంలో 350 ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎన్యుమా రెటర్లకు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఈ నెల 5 న ఇవ్వడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో సర్వే మానిటరింగ్ కోసం మండల ప్రత్యేక అధికారులను నోడల్ అధికారులుగా, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించామని తెలిపారు. సర్వే లో భాగంగా రెండవ దశలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, ఎన్యూమరెటర్లు 8 పేజీలు కలిగిన 56 ప్రధాన ప్రశ్నలు, 19 ఉప ప్రశ్నలు కలిగిన మొత్తం 75 ప్రశ్నలు కలిగిన వివరాలు ఆయా కుటుంబాల నుండి వివరాలు సేకరిస్తారని తెలిపారు. కుటుంబ యజమాని వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి వివరాలు కూడా సెకరిస్తారని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానంగా వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్ పాల్గొన్నారు.

# శంషాబాద్ లో బంద్ విజయవంతం



**శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 06,తెలంగాణ పత్రిక.**విశ్వహిందూ పరిషత్ హిందూ సంఘాల నాయకుల పిలుపుమేరకు బుధవారం రోజు శంషాబాద్ లో వందలాది హిందూ బంధువులు ఏకమై శంషాబాద్ బస్టాండ్ నుండి పలుకూడల్లలో తిరుగుతూ జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా బంద్ లో శంషాబాద్ టౌన్ మున్సిపల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొనీ మద్దతు తెలిపారు,హిందూ సంఘాల ర్యాలీతో అప్రమత్తమైన పోలీసులు ఎస్వోటీ తో పాటు ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేసి ర్యాలీ వెంబడి ఎలాంటి ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు, వీహెచ్పి, బజరంగ్దళ్ పిలుపుమేరకు శంషాబాద్ లోని అన్ని దుకాణాల యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు, అధ్యక్షుడు మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ మంగళవారం ఎయిర్పోర్ట్ కాలనీలోని విగ్రహాల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఈ దాడికి పాల్పడ్డ నిందితుడిని అతన్ని ప్రేరేపించిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు,తరచూ హిందూ దేవాలయల పైననే దాడులు ఎందుకు జరుగుతున్నాయని మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వీ హెచ్పి బజరంగదళ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి-కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-6-తెలంగాణ పత్రిక:-** బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 17, 18 వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 24 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 8124 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తితే ప్రాథమిక చికిత్స అందించడానికి వీలుగా పరిక్ష కేంద్రాలలో వైద్య సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు సమయానికి చేర్చేందుకు వీలుగా ఆయా రూట్లలో సరిపడినన్ని ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈఓ రవీందర్ రెడ్డి, పరీక్షల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి గంగారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ ఖమర్, ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం రవాణా పై మెరుపు దాడి

# చేసిన సీఐ చరమంద రాజు

తెలంగాణ నుంచి ఆంధ్ర ప్రాంతానికి

తరలిస్తున్న రేషన్ బియ్యం

సరిహద్దు ప్రాంతంలో పోలీస్ నిఘా వైఫల్యం

పోలీసుల అదుపులో ముగ్గురు డ్రైవర్లు 12

మంది కూలీలు.మూడు బొలెరో వాహనంలో

90 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత






తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 06మఠంపల్లి మండలంలో భారీగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు ఆధ్వర్యంలో బియ్యం రవాణాపై మెరుపు దాడి చేశారు. ప్రతినిత్యం వారు తెలంగాణ నుంచి ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నట్లు పోలీసులు విచారణలోతేలింది. ఇట్టి దాడిలో పట్టుకున్న బియ్యం సుమారుగా 80 క్వింటాలు ఉంటాయని బియ్యాన్ని అక్రమంగా బుధవారం తెల్లవారు జామున తరలిస్తున్నారన్న సమాచారం మేరకు వెంటనే నిఘా ఏర్పాటు చేశామని తరలిస్తున్న వారు మిర్యాలగూడ, ఆంధ్ర, మఠంపల్లి మండలంలోని కొత్త తండా గ్రామానికి చెందిన వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు వారితోపాటు ముగ్గురు డ్రైవర్లు 12 మంది కూలీలు ఉన్నారనిఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ జరుగుతుందని పట్టుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టుకున్న వాహనాలు (బియ్యాన్ని )మఠంపల్లి పోలీస్ స్టేషన్లో నిలుపుదల చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు . అక్రమ బియ్యాన్ని తరలిస్తే ఉపేక్షించేది లేదని ఎంతటి వారైనా ఉక్కు పాదం మోపుతామని సీఐ తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో ఐడీ పార్టీ పోలీస్ లు పాల్గొన్నారు. ప్రతినిత్యం సరిహద్దులో పోలీస్ లు గట్టిగా నిఘా ఏర్పాటు చేయాలని ఏమాత్రం ఎవరు పాటుగా ఉండొద్దని జిల్లా ఎస్పీ పలుమార్లు సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించి వారిని హెచ్చరించి చూసనలు ఇచ్చిన తెలంగాణ నుండి ఆంధ్ర ప్రాంతానికి అక్రమ రేషన్ బియ్యం ఎలా వెళుతున్నాయని సామాన్యులు బైకులలో ఆటోలలో ప్రయాణం చేస్తున్నప్పుడు విధిగా తనిఖీలు చేస్తున్న పోలీసులు అక్రమ రేషన్ బియ్యం విషయంలో నిద్రపోతున్నారా అని మండల ప్రజలు వాపోతున్నారు.

# పోలీసులకు చిక్కిన ఎలక్ట్రిక్ వైర్ల దొంగలు

## రూ.12.50 లక్షల నగదు, రెండు మినీ ట్రక్కులు, ఒక బైక్ స్వాధీనం

## షాద్ నగర్ ఏసీపీ సి.హెచ్.రంగస్వామి వెల్లడి

## షాద్ నగర్ లో పోలీసుల మీడియా సమావేశం










**తెలంగాణ పత్రిక** /షాద్ నగర్ రంగారెడ్డి జిల్లా లోని మహబూబ్ నగర్ జిల్లాల్లోని సైబరాబాద్, రాచకొండ, మహబూబ్ నగర్ ప్రాంతాల పోలీసుల పరిధిలో రియల్ వెంచర్లలో ఉన్న అల్యూమినియం వైర్లు, ఎలక్ట్రిక్ వైర్లు మరియు ఇతర ఇనుప సామాగ్రిని దొంగిలించి వాటిని వాహనాల ద్వారా తరలించి సొమ్ము చేసుకునే దొంగల ముఠాను రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో, స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సి. హెచ్. రంగస్వామి మీడియా సమావేశంలో ఈ చోరీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, కట్టా శ్రీనివాస్ (37), కాకునూరి శ్రీకాంత్ (32), బానోత్ రాజు (35) మరియు దిలావర్ (23) అనే నలుగురు ఒక ముఠాగా ఏర్పడి వెంచర్లలోని విద్యుత్ వైర్లు, ఇనుప సామాగ్రిని దొంగిలించి వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు చెప్పారు. ఈ నలుగురిని అనుమానాస్పదంగా పట్టుకున్న పోలీసులు, వారి వద్ద రూ. 12.50 లక్షల నగదు, రెండు మినీ ట్రక్కులు, నాలుగు సెల్ఫోన్లు మరియు ఒక హీరో హోండా ఫ్యాషన్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఈ నలుగురిపై సైబరాబాద్, మహబూబ్ నగర్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో గత ఏడాదిన్నర కాలంగా 17 కేసులు నమోదైనట్లు ఏసీపీ రంగస్వామి తెలిపారు. ఈ నలుగురు షాద్ నగర్, తలకొండపల్లి, కడ్తాల్, నందిగామ, శంషాబాద్, జడ్చర్ల టౌన్, మహేశ్వరం, కందుకూరు, మంచాల ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారని వెల్లడించారు. ఈ నలుగురిపై పీడీ యాక్టు అమలు చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేయనున్నట్లు ఏసీపీ తెలిపారు. చోరీలు చేస్తున్న ముఠాప్రధాన ముద్దాయి కట్టా శ్రీనివాస్, మొదట వెంచర్లలో రిక్కీ నిర్వహిస్తాడని, ఆ తర్వాత అతని బంధువు కాకునూరి శ్రీకాంత్ మరియు బానోత్ రాజు మినీ ట్రక్కులతో వైర్లను తరలించి సొమ్ము చేసుకుంటారని స్పష్టం చేశారు. ఈ సంఘటనలపై ఫిర్యాదులు అందడంతో, సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్, షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో పోలీసులు ఈ ముఠాను పట్టుకున్నారు. పోలీసుల బృందంసమాచారాన్ని అందించిన అధికారుల్లో, షాద్ నగర్ సీసీఎస్ సీఐ పవన్, ఎస్ఐ అవినాశ్, కానిస్టేబుళ్లు మహేందర్ కుమార్, నవీన్, సంజీవ, షాద్ నగర్ సీఐ పి. విజయ్ కుమార్, డి వెంకటేశ్వర్లు, క్రైమ్ బృందం కేసు విచారణాధికారి ఎస్వీ శరత్ కుమార్, కానిస్టేబుళ్లు మోహన్ కర్ణాకర్, జాకీర్, రాజు, రఫీలు తదితరులు ఉన్నారు. రివార్డుజిఈ బృందాన్ని కమిషనర్ అవినాష్ మహంతి ద్వారా రివార్డు ఇవ్వడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు.

## కబ్రస్థాన్ లో లైట్లు ఏర్పాటు చేయాలని వినతి.

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన ముస్లిం నాయకులు



**నర్సాపూర్ నవంబర్:06తెలంగాణ దినపత్రిక** ముస్లిం కబ్రిస్తాన్ లైట్లు అరేంజ్ చేయాలని కోరుతూ బుధవారం నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని ముస్లిం మైనారిటీ నాయకులు అందజేశారు . కబ్రిస్తాన్లో రాత్రిపూట వెల్తురు లేనందున వలన పాముల వల్ల ప్రమాదకరంగా ఉన్నందున వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కబ్రిస్తాన్ లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ముస్లిం మైనార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మెంబర్ మహ్మద్ రషీద్ , సీనియర్ న్యాయవాది ఇక్బాల్ అలీ జఫర్,మహమ్మద్ ఇక్బాల్ , మహమ్మద్ ఇసుఫ్, సయ్యద్ అల్తాఫ్,షేక్ అంజాద్, జమీల్ ముస్లిం పెద్దలు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన పారదర్శకంగా నిర్వహించాలి..

## ఎంపీడీవో బాలరాజు.



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 6:కుల గణన పారదర్శకంగా నిర్వహించాలని నెల్లికుదురు ఎంపీడీవో బాలరాజు గణాంకకులకు సూచించారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో బుధవారం మొదటి రోజు ఎన్యుమరేటర్లు జాబితా ఇళ్లను గుర్తిస్తూ స్టిక్కరింగ్ వేసే విధానాన్ని ఎంపీడీవో విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ యజమానులతో నిదానంగా వివరాలు సేకరిస్తూ తప్పులు దొరలకుండా ఫామ్స్ పూర్తి చేసి గణన చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వేద రాజేశ్వర్, సూపర్వైజర్ మహేందర్, ఎన్యుమరేటర్లు గాయపు విజయలక్ష్మి,చెడుపాక శ్రీలత, పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులు

## నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం

## చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి







మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):– రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల ఆకాంక్షల మేరకే అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని జైపూర్ మండలం నర్వ గ్రామంలో సిసి రోడ్డు, మహిళా భవనం, అదేవిధంగా ఇందారం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలో అన్నిచోట్ల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతున్నామని, ప్రస్తుతం 60 కోట్ల రూపాయల నిధులతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని చెన్నూరు, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలలో 100కోట్ల రూపాయలతో తాగునీటి సరఫరా కోసం పనులు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా 100కోట్ల రూపాయలతో జాతీయ రహదారి. 63 కొత్త రోడ్డు విస్తీర్ణ పనులు చేపట్టడం జరిగిందని, రెండు కోట్లతో రూపాయల నిధులతో మరమ్మత్తు పనులు చేపడుతున్నామని తెలిపారు. సోమనపల్లి గ్రామంలో 125 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేట్ పాఠశాల మంజూరు చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించేందుకు 100 బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భస్థ మహిళ మరణాలు తగ్గించేల పటిష్ట చర్యలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–6–తెలంగాణ పత్రిక:–** బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భం దాల్చిన వెంటనే మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, హై రిస్క్ గర్భిణులను గుర్తించాలన్నారు. అవసరమైన మందులను అందించాలని తెలిపారు. హై రిస్క్ గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన గర్భస్థ మహిళల మరణాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ గర్భిణులను ఫోన్ల ద్వారా సంప్రదించి వారి ఆరోగ్యంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటికి తగిన సూచనలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి సరిపడిన వైద్య సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. వైద్యాధికారుల సమన్వయ సహకారంతో జిల్లాలో గర్భస్థ మరణాలను నియంత్రించాలన్నారు. ప్రతి గర్భిణీ మహిళకు ఆరోగ్యం, పోషక ఆహార ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. రక్తహీనత నివారణ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలలో హృద్రోగాల నిర్ధారణకై సంబంధిత 2%ఙ% ఎకో పరీక్ష నిర్వహించేందుకు అవసరమగు సామాగ్రిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, వైద్యాధికారులు శ్రీనివాస్, సురేష్, సౌమ్య, సరోజ, నయన రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారుల జిల్లా కమిటీ నియామకం

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక) :**జగిత్యాల జిల్లా కేంద్రంలో బుదవారం తెలంగాణ ఉద్యమ కారుల కళాకారుల ఫోరం (టఫ్) రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఉద్యమ కళాకారుల అధ్యక్షులు ఎల్ల పోసెట్టి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బొడ్డు రాములు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్ అధ్వర్యంలో ఉద్యమ కళాకారుల జగిత్యాల జిల్లా కమిటీ నియామకం జరిగింది. అధక్షులుగా బుక్యా గంగాధర్ నాయక్, ఉపాధ్యక్షులుగా కునమల్ల సుమన్, సంగేపు బాపు, ప్రధాన కార్యదర్శిగా మల్యాల సతీష్ కుమార్, కోశాధికారిగా కండ్లే అంజి, సాంస్కృతిక కార్యదర్శిగా ఈదునూరి రమేష్, కార్యవర్గ సభ్యులుగా మారంపెల్లి లక్ష్మణ్, బొదనపు నటరాజ్, నలువాల రాము, జంగిలీ స్వామి, ఉప్పుగండ్ల సాయి, మల్యాల నారాయణ, బేతి సాయి కృష్ణ,షేర్ల సుధాకర్, మానాల శేఖర్, డొలక్ శ్రీను, పరంకుషం సాయి కృష్ణలను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నాచుపెల్లి రెడ్డి, నియోజక వర్గ అద్యక్షుడు కొండ్ర ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, సీనియర్ కళాకారుడు దేవయ్య, ఉద్యమ కారులు కల్లెడ సత్యం రావు, భారతపు లింగారెడ్డి, గుండా మధు, ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు.





# నవగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## - పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్



**శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 06,తెలంగాణ పత్రిక..**శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,శంషాబాద్ మున్సిపల్ పరిధిలో బందు కి పిలుపునిచ్చారు. వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంధు నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ తరపున ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, ఆర్.బి నగర్ కౌన్సిలర్ కొనముల శ్రీనివాస్, కౌన్సిలర్ బుచ్చి రెడ్డి, చిన్న గండు రాజేందర్,హనుమంతు, మోహన్ రావు,కొమ్ము గోపాల్, జంగారావు,మహేష్ యాదవ్,హిందూ బంధువులు అందరూ కలిసి భారీ పోలీస్ బందోబస్తు మధ్య పెద్ద ఎత్తున శంషాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా హిందువులు అందరూ కలిసి జరిగిన సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. దాడికి సంబంధించిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లొ ఫిర్యాదు చేసారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయాం

## ఫర్టిలైజర్ షాపు ముందు రైతుల ఆందోళన



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 06(తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లాపరకాల పట్టణంలోని కళ్యాణి ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాప్ ముందు నకిలీ వరి విత్తనాలతో నష్టపోయామని రైతుల ఆందోళన చేపట్టారు. శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన రైతులు వరి ధాన్యం కొనుగోలు కోసం వస్తే శ్రీ ఆమని సత్య సీడ్స్ రకానికి చెందిన వరి ధాన్యం అధిక దిగుబడి వస్తుందని చెప్పడంతో దాదాపు 70 ఎకరాల వరకు వేసి చూస్తే ఇప్పుడు ఒకే పాదులో మూడు రకాల వరి ధాన్యం వచ్చి పంట చేతికి రావడం లేదని కల్తీ విత్తనాలు ఇచ్చారని షాప్ యజమానితో చెప్పితే తను డీలర్లకు సమాచారం ఇచ్చారని వారు పంటను చూసి అన్యాయం జరిగిందని చెప్పారని కానీ ఇప్పటివరకు కళ్యాణి ట్రేడర్స్ యజమాని కానీ కంపెనీ తరపు డీలర్లు గాని పంటకి రైతులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా జరుపుతున్నారంటూ పరకాల లోని షాప్ ముందు ఆందోళన చేపట్టారు. ఇప్పటికైనా రైతులకు తగిన నష్ట పరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# రావి మొక్కను నాటిన మలిదశ తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకుడు

## : తాళ్లూరి వెంకటేశ్వరరావు.



**చంద్రుగొండ మండలం నవంబర్ 06 (తెలంగాణ పత్రిక )** చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో రావి మొక్కను నాటిన మలిదశ తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోతు రమేష్, గ్రామ పెద్ద అల్లం గాంది, టిఆర్ఎస్ నాయకులు సుంకర రామారావు, షేక్ అబ్జల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే



**తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్** 6. కోటగిరి ఉమ్మడి మండల కేంద్రంలోని ఎత్తోండ పలు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న (సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే) తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వేను ఇంటింట తిరుగుతూ ఇంటి యజమానుల వివరాలను సేకరిస్తూ సర్వేను చేపట్టారు. సర్వే వివరాలను మండల ప్రత్యేక అధికారి పరిశీలిస్తూ ఎనిమినేటర్లకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తి అయిన ఇండ్లను స్టిక్కర్లు అతికించారు. ఈ సర్వేను పరిశీలించిన వారు మండల స్పెషల్ అధికారి వీరస్వామితో పాటు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఈఓ ఉమాకాంత్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కోలిండియా పోటీలో సత్తా చాటాలి

## సింగరేణి ఏరియా మేనేజర్ శ్యాంసుందర్






**మందమర్రి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):**-సింగరేణి కార్మిక క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీలో పాల్గొని, సత్తా చాటి, కోలిండియాలో సింగరేణి ఖ్యాతిని చాటాలని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కోరారు. బుధవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కంపెనీ స్థాయి ఫుట్ బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు కుంగిపోకుండా, క్రీడల్లో మెలకువలు పాటించి, విజయం సాధించాలని సూచించారు. కార్మిక క్రీడాకారులు కంపెనీ స్థాయి ఆటల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఏరియాకు సింగరేణి సంస్థకు పేరు తీసుకు రావాలని కోరారు. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించిన ఫుట్ బాల్ పోటీల్లో శ్రీరాంపూర్ ఏరియా జట్టు విజయం సాధించగా , రన్నరప్ గా రామగుండం1,2 ఏరియా జట్టులు నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన, రన్నర్ గా నిలిచిన జట్టు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. విన్నర్స్ గా గెలిచిన శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులను అభినందించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, నాయకులు దాగం మల్లేష్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు రమేష్,డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ కార్పొరేట్ పాస్నేట్, స్పోర్ట్స్ సూపర్వైజర్లు జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, హెచ్ రమేష్, పి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ కృష్ణ, జనరల్ కెప్టెన్ సాక శ్రీనివాస్, అన్ని ఏరియాల క్రీడాకారులు, అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించండి



**మందమర్రి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):**-పట్టణంలోని ప్రాణహిత కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ను ప్రాణహిత కాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోరారు. ఈ మేరకు సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎస్ రాజశేఖర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు మంద వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, గత కొంతకాలంగా ప్రాణహిత కాలనీలో కొంతమంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, కాలనీలో కాలనీవాసులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కాలనీలోని ప్రజల రక్షణ కోసం కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందని, దానికి సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, అన్ని ప్రాంత ప్రజలు తమ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే సమాజంలో జరిగే నేరాలను నివారించుకోవచ్చునని, అందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిట్ లో ఈ నెల 30 న 'కాన్వకేషన్"



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)**వరంగల్ ఎన్ఐటి 22వ కాన్వకేషన్ ను ఈ నెల 30 న ఉంటుందని నిట్ పి ఆర్ ఓ డా. రాహుల్ ఒక ప్రకటన లో తెలిపారు. కాన్వకేషన్‌కు రక్షణ శాఖ ఆర్ అండ్ డి కార్యదర్శి, డి ఆర్ డి ఓ (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, గ్రాడ్యుయేండ్‌లకు కాన్వొకేషన్ లెక్చర్ అందిస్తారని తెలిపారు. 1989లో డి ఆర్ డి ఓ లో చేరి, గత 25 సంవత్సరాలుగా, డా. కామత్ వివిధ రక్షణ అనువర్తనాలకు మార్గం సుగమం చేశారని, అధునాతన పదార్థాలలో మైక్రోస్ట్రక్చర్-మెకానికల్ ప్రాపర్టీ కోరిలేషన్‌ల ప్రాంతంలో గణనీయమైన కృషి చేశారని, కాన్వకేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు, పట్టభద్రులు ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్ ద్వారా పట్టభద్రుల కాన్వకేషన్ కోసం నమోదు చేసుకోవచ్చని, పట్టభద్రులకు, వారి తల్లిదండ్రులకు వసతి కల్పించడానికి ఇన్‌స్టిట్యూట్ అవసరమైన ఏర్పాట్లు చేస్తోందని అకడమిక్ డీన్ ప్రొఫెసర్ ఎ. శరత్ బాబు పేర్కొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామిఆలయ భక్తుల సౌకర్యార్థానికి విరాళాలు

## ధన,వస్తు, రూపేనా దాతలు అందజేత



**పెబ్బేరు,నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)** పెబ్బేరు మున్సిపల్ కేంద్రం లో బుధవారం రోజు,అయ్యప్ప స్వామి ఆలయంలో ,భక్తులు రోజురోజుకు దీక్షాపరుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో స్వాములకు, వచ్చే భక్తులకు సౌకర్యాలదృష్ట,శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ నిర్మాణంలో భాగంగా కమ్యూనిటీ హాల్(వాష్ రూమ్స్) నిర్మాణం కోసం ఆలయ ఎదురు భాగాన ప్రత్యేక స్థలంను కొనుగోలు చేసి, దీక్షకు,వచ్చే భక్తులకు కమ్యూనిటీ హాల్(వాష్ రూమ్స్) నిర్మాణం కోసం ఆలయ కమిటీ సభ్యులు, దాతలను కోరగా వెంటనే వారికి చేతనైనంత, భక్తులు, కొంతమంది అయ్యప్ప స్వామి స్వాములు స్పందించి..తిమ్మాపురం నారాయణ,చిన్నంబావి మాజీ %వీరా% సోమేశ్వరమ్మమధుసూదన్ రెడ్డి 25,000/దాసరి జమ్ములమ్మ వారి కుమారులు,ఎన్.నాగిరెడ్డి,డాక్టర్ మద్దిలేటి,సురేష్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు,%ఖ%.మోహన్ టీచర్,పరుశరాముడు,తాటిపాముల బాలరాజు,కూరగాయల.ప్రభు,రోహిత్ కుమార్,పెద్ద పెంటయ్య,పి.సతీష్ కుమార్,ధూపం రంగస్వామి,ఎన్ మేస్త్రి రాములు,నజియా కౌసర్,మైబు,కే.వెంకటరావు %వీ.చీ%.శ్రీనివాసులు,శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి కమ్యూనిటీ హాల్ కు వస్తు రూపేనా, ధన రూపేనా విరాళాలు అందించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశార.

# తెలంగాణలో వికలాంగుల లెక్క ఎంతో తేల్చండి

## -వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య



**ఇబ్రహీంపట్నం నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):**-తెలంగాణలో ఉన్నటువంటి వికలాంగుల లెక్క ఎంతో తేల్చండి అని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య అన్నారు. బుదవారం రోజు ఇబ్రాహింపట్నం పట్టణ కేంద్రములో వి హెచ్ పి ఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాళ్ళ జంగయ్య మాట్లాడుతూ తెలంగాణ లో కులగణనలో వికలాంగుల సంఖ్య ఎంతో తేల్చాలని ప్రభుత్వాన్ని కోరారు.వికలాంగుల లెక్క తేల్చాక జనాభా ప్రతిపధికన బడ్జెట్ కేటాయించి ఉపాధి,ఉద్యోగ రంగాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రతి గ్రామములో 10 మంది వికలాంగులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి గువ్వల యాదయ్య,మద్దెల బాల్ రాజు,జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓ ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ...

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన డిపిఓ ఆశాలత...





**(తెలంగాణ పత్రిక ఖమ్మం:తల్లాడ నవంబర్ 6)** తల్లాడ పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి జిల్లా పంచాయతీ అధికారి తో మండల పంచాయితీ అధికారి కలిసి స్థానిక విద్యార్థులతో పాఠశాల మొత్తం 0 ఆవరణంలో కలిసి పాఠశాలలో అన్ని సదుపాయాలు స్వయగా పరిశీలించి విద్యార్థులతో మధ్యాహ్నం కలిసి భోజనం చేసిన డిపిఓ ,ఆశలత మరియు మండల ఎంపీ ఓ శ్రీదేవి అనంతరం మల్లార%శీ% గ్రామ పంచాయితీ సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు గ్రామ పంచాయితీ అభివృద్ధి మరియు పారిశుధ్య పనులు గ్రామ ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని కార్యదర్శి అన్ని వేళలాఅందుబాటులో ఉండాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీదేవి మరియు కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ నవంబర్ 6, తెలంగాణ పత్రిక** జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మ్యాక్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను కలిసి పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి క్షేమంగా ఉందని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ముగ్గురు విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాధిత విద్యార్థుల కుటుంబ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బేటి పడావో బేటి బచావో కార్యక్రమం.



**చిన్నశంకరంపేట: నవంబర్:06 తెలంగాణ పత్రిక**మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలో చందంపేట గ్రామంలో ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం చేపట్టారు. బుధవారం చిన్నశంకరంపేట సెక్టార్ చందంపేట గ్రామంలో ని గ్రామ ఆరోగ్య పోషణ దినం సందర్భంగా ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలకు చిన్నపిల్లల తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించామని గర్భిణీ స్త్రీలు పిల్లలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి అంగన్వాడి టీచర్ ను సంప్రదించి ప్రభుత్వం అందించే పోషకాలతో కూడిన ఆకుకూరలు పాలు గుడ్డు పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ శక్తి స్పెషలిస్ట్ నాగమణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ, రమేష్,ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులతో పాటు టీచర్లు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి కార్యవర్గ సభ్యుడు గా బాలయ్య



**రాజేంద్రనగర్ ప్రతినిధి , నవంబర్ 6, తెలంగాణ పత్రిక..** బీసీ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఐటిసి జిల్లా కార్యవర్గ సభ్యులు అన్యపు ప్రభువు ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలో బుధవారం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా శంషాబాద్ మండల్ తరఫున ఎన్నుకోబడ్డ ఏం బాలయ్య ని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రా గిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు అన్య ప్రభు మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి,నవంబర్06(తెలంగాణ పత్రిక):**అక్బర్ పేట-భూంపల్లి మండలం అక్బర్ పేట గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రజల బాగు కొరకు సర్వే చేస్తున్నది అన్నారు. సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కులగణన సర్వే లో ప్రతి కుటుంబాన్ని సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అంజయ్య గారికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు:



తెలంగాణ పత్రిక ప్రతినిధి నవంబర్ 6 సంగారెడ్డి జిల్లా రైయికోడ్ మండలం యూసఫ్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీ సంగయ్య గారు ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాజా మియా గారు మరియు కార్యకర్తలు రమేష్ పటేల్ జైపాల్ రెడ్డి భద్రప్ప మరియు యువ నాయకులు మొహమ్మద్ ఆజాం అలీ మొగులయ్య గారు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అంజయ్య గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదరాజ నరసింహారావు గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమం స్థానిక సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది

# చెరువులో మునిగి మూగజీవాలు మృతి



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):**ప్రమాదవశాత్తు చెరువులో మునిగి రెండు ఆవులు మృతి చెందిన ఘటన బుధవారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నగర్ గ్రామంలోని చిన్న గంగన్నకి చెందిన రెండు ఆవులు గ్రామ సమీపంలోని చెరువులో నీరు తాగేందుకు వెళ్లాయి. గతంలో చెరువులో జేసీబీతో తవ్విన గుంతలో చిక్కుకొని మృతి చెందినట్లు బాధితరైతు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

# కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరించాలి

- మండలంలో కెనాల్ నిర్మాణం కోసం 230ఎకరాలు సర్వే..
- గ్రామసభల్లో కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ వెల్లడి...
- బొమ్మనపల్లి,ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో గ్రామసభలు...




చిగురుమామిడి,నవంబర్ 06(తెలంగాణ పత్రిక):గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తీస్తున్న కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరించాలని కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ కోరారు.కెనాల్ భూసేకరణ నోటిఫికేషన్ పై బుధవారం చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి, ఉల్లంపల్లి,కొండాపూర్ గ్రామాల్లో ఆర్డిఓ కే మహేశ్వర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా చిగురుమామిడి మండలంలో కాలువల నిర్మాణం కోసం దాదాపు 230ఎకరాల భూమిని సర్వే చేసినట్లు పేర్కొన్నారు.డి 4ఉపకాలవల నిర్మాణంలో భాగంగా బొమ్మనపల్లి గ్రామంలో 31మంది రైతులకు చెందిన 8ఎకరాల 24గుంటలు భూమి,ఉల్లంపల్లి గ్రామంలో 11మందికి చెందిన 4ఎకరాల 15గుంటలు భూమి,కొండాపూర్ గ్రామంలో 10రైతుల నుండి 3ఎకరాల 7గుంటల భూములను కాలువల కోసం సర్వే చేసినట్లు ఆర్డీవో పేర్కొన్నారు.కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరిస్తే యుద్ధ ప్రాతిపదికన గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు అధికారులు పూర్తి చర్యలు తీసుకుంటున్నారని ఆర్డిఓ రైతులకు తెలిపారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు నిరంతరం పనిచేస్తున్నారని ఆర్డీవో గుర్తు చేశారు.కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల్లో ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు,సమస్యలు, సందేహాలు,తప్పులు ఉన్నట్లయితే ఉంటే కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఇస్తే సరిచేస్తామని రైతులు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాములు,స్పెషల్ ఆఫీసర్ సువిశాల,ఆర్ ఐ అరుణ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ



**ముస్తాబాద్ నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని,ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.కావాలనే బిఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రజల్లో కూడా వ్యతిరేకత తేవాలనే ఆలోచన మానుకోవాలన్నారు.ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని వెల్లడించారు.కుల గణన విషయంలో బిసిలు,ఎస్సిలు ఏదో జరుగుతుందని చెందవలసిన అవసరం లేదన్నారు.ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి తప్పుడు సమాచారం వలన అనేక మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలలో నష్టపోయారని,తెలిపారు జనాభా ప్రాతిపదికన కుల గణన చేయడం వలన ఏ కులానికి ఎంత అనే దానిపై అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. కాబట్టి దీనిపై ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు.తదనంతరం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను బి ఆర్ ఎస్ ప్రభుత్వం చెల్లించకుండా ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయడం సమంజసం కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మీరు సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా వారి జీవితాలను రోడ్డుపైకి తెచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పల్లి మాజీ సర్పంచ్ జగ్గు నరేష్, మొ(రాపూర్ మాజీ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఎంపీటీసీలు గుండెలి శ్రీనివాస్,దుబ్బాక స్వేచ్ఛ రాజు ,బద్ది బాను, యారటి కర్ణాకర్, రేసు మల్లేష్ , ఎన్ ఎస్ యు ఐ మిరుదొడ్డి భాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యారం రాజు, మమిన్ల ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా మౌలానా ఆజాద్ జయంతి ఉత్సవాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–6–తెలంగాణ పత్రిక:–** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శేఖ్ సాహెబ్ పేట్ లో స్వాతంత్ర సమరయోధులు దేశ తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వారోత్సవాలలో భాగంగా కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ బోధనలను ప్రతి ఒక్కరు అనుసరిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ తొలి ప్రభుత్వ విద్యాశాఖ మంత్రిగా తనదైన రీతిలో సేవలందించి విద్య, సాంకేతిక పరమైన అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ అబ్రార్ రుల్ హసన్, మాజీ కౌన్సిలర్ శేఖ్ షాకీర్, సయ్యద్ మజహర్ ఓద్దీన్, మహమ్మద్ సర్దార్, సొసైటీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ బిన్ అలీ, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ మసూద్ ఖాన్, పట్టణ యువజన విభాగ అధ్యక్షుడు శేఖ్ షకిల్, మహమ్మద్ జుబేర్ హుస్సేన్ ఖాన్, తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు

## ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 తెలంగాణ పత్రిక** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ కి చెందిన డప్పు కళాకారుడు జల్లాపురం అబ్బులయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల ఎస్సీ పెడరేషన్ సభ్యులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు వారి దినకర్మ సందర్భంగా కుటుంబానికి అంబేద్కర్ కాలనీ కులపెద్దల ఆధ్వర్యంలో 5400/రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు బి రమేష్,జె.పర్వతాలు,జె.ఆశన్న, కె రవి, బి.సంపత్ కుమార్,జె.గోల్డెన్ బాయ్ వంశీ,పి.శ్రీనివాసులు,కె.రవి కుమార్,జె.రాముడు,జె.లక్ష్మణ్, కె.శ్రీనివాసులు,ఎస్సి పెడరేషన్ కుల పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముతరాశి,తెనుగు, తెనుగోళ్లు, బంటు, ముత్రాసి కాదు "ముదిరాజ్"

## అబ్రమేని నవీన్ కుమార్



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. నవంబర్ 06.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర జన గణన సర్వేలో ప్రతి ముదిరాజ్ ఫారం 7వ కులం కాలంలో ముదిరాజ్ అని తప్పకుండా రాయించాలి గతంలో జరిగిన సమగ్ర సర్వేలో ముదిరాజ్ కి బదులుగా ముతరాశి,తెనుగు, తెనుగోళ్లు, బంటు, ముత్రాసి అని కొందరు రాయించడం మూలంగా రాష్ట్రంలో మన జనాభా వ్యత్యాసం వచ్చింది.. ఈ సందర్భంగా కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ అబ్రమేని నవీన్ మాట్లాడుతూ,దయచేసి కుల బంధువులందరూ తప్పనిసరిగా కులం కాలంలో ముదిరాజ్ అని వృత్తి చేపలు పట్టడం అని రాయించగలరని విజ్ఞప్తి చేసున్నాము.ఏళ్లుగా ముదిరాజ్ ల కుల వృత్తి చేపలు పట్టడమే.అదే.. చేపలు పట్టుకుంటూ, జీవిస్తున్న మన కుల ఆధారాన్ని మనం చిన్న చూపు చూడకూడదు.కొంతమంది నాయకుల వలనే మనం రాజకీయంగా ఎదగాలేక పోయాము... మన కులమే మనకు బలం అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

# అప్రెంటిస్ షిప్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**మందమర్రి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):**–పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నవంబర్ 11న నిర్వహించు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళాను జిల్లాలోని ఐటిఐ పూర్తి చేసిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పట్టణంలోని ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవనంద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీలు ఈ అప్రెంటిస్ షిప్ మేళాకు హాజరవుతున్నట్లు తెలిపారు.

# జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్ధంతి



**తెలంగాణ పత్రికకోటగిరి నవంబర్ 6**: కామ్రేడ్ జార్జిరెడ్డి వారసత్వాన్ని కొనసాగిస్తూ పి.డి.ఎస్.యు. నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్ధంతి సభను అయన స్వగ్రామం కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామంలో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, రిటైర్డ్ ఎంఈఓ శంకర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో లోపాలను సరి చేయడం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వస్తువులు కల్పన కోసం ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. విద్యార్థి హక్కుల కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి.మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్,నాయకులు మౌనిక, అంభిక, భూమిక,గౌతం, విద్యార్థులన్నారు.

# ముదిరాజ్ ల అభివృద్ధి కొరకై 10 లక్షల చేపలు చెరువులోకి విడుదల

## ౧కాంగ్రెస్ నాయకులు వివిధ రకాల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగింది





వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 తెలంగాణ పత్రిక : వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మెఘా రెడ్డి ఆదేశానుసారం పెబ్బేరు మండలం కృష్ణానది బ్యాక్ వాటర్ గుమ్మడం గ్రామంలోని ముదిరాజ్ బిడ్డల అభివృద్ధి కొరకై బుధవారం 10 లక్షల చేప పిల్లలను ప్రముఖులు, ముఖ్యులు,నాయకులు అందరూ కలిసి వివిధ రకాల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పెబ్బేరు మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదినిపాండేశ్వర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మండల యువజన అభ్యర్థి యం.రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి, డైరెక్టర్ నరసింహ,మాజీ డైరెక్టర్ రాములు,బుర్రమోని రాములు, శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి గుమ్మడం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద లక్ష్మయ్య మాజీ ఎంపిటిసి కురుమన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల వెంకటరామిరెడ్డి, పరశురాముడు వెంకటేశ్వర్లు, మల్లయ్య,రాజు,మహేష్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా సర్వే ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 06(తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హసన్పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామం నందు కులఘనన సర్వేను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 175 కుటుంబాలు ఒక్క బ్లాకు గా వర్గీకరణ చేసి ప్రతి పదిమంది ఎనిమిది ఎనిమినేటర్లకు ఒక పరిశీలకుడు గా సూపర్వైజర్ గా సమాచారం సేకరించి రోజు 10 కుటుంబాలు సర్వే చేసి సమాచారం సేకరించి కంప్యూటరీకరణ చేసి ఈ నెల 30వ తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఎమ్మార్వో చల్లాప్రసాద్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఎంపీఓ కర్ణాకర్ రెడ్డి ఏపీవో విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–6–తెలంగాణ పత్రిక:–** నిర్మల్ పట్టణ కేంద్రంలోని ఆల్ఫోర్స్ కాలేజ్ విద్యార్థులకి అవగాహన కార్యక్రమాన్ని నిర్మల్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ లాంటి అంశాలను విద్యార్థులకు తెలియజేశారు అందులో భాగంగా విద్యార్థులు బాహ్య ప్రపంచంలోకి అడుగుపెట్టినాక ఎటువైపు నుంచి ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో ఎవరికి తెలియని పరిస్థితి అని అందుకు విద్యార్థులంతా సెల్ఫ్ డిఫెన్స్ చేసుకునేలా సమయం కావాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాలను ఇంటివారికి సైతం తెలిసేలా అవగాహన కలిగి ఉండాలని అందుకు విద్యార్థులు తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో 100 కి కాల్ చేయొచ్చని తెలిపారు.

# విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## 27 మందికి కమ్యూనిటీ సర్వీస్ శిక్ష




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):–** వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, వాహనాలు నడపాలని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి సత్యనారాయణ సూచించారు. ఇటీవల జిల్లా కేంద్రంలో మద్య సేవించి వాహనాలు నడిపి, పట్టుబడ్డ 27 మంది వాహనదారులను బుధవారం మంచిర్యాల లోని ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పర్చగా, 27 మందికి కమ్యూనిటీ సర్వీస్ శిక్షలో జిల్లా మాత శిశు కేంద్రం ఆసుపత్రిలో వారం రోజులపాటు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని శిక్షను విధించారు.

# దుబ్బాక ఐటిఐ లో అప్రెంటీస్ షిప్ మేళా



**దుబ్బాక ప్రతినిధి,నవంబర్06(తెలంగాణ పత్రిక):**ఈనెల 11న దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ లో పీఎం నేషనల్ అప్రెంటీస్ షిప్ మేళా నిర్వహించునున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి కనకయ్య బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పరిధిలోని ఐటిఐ పూర్తి చేసుకున్న యువతీ యువకుల కోసం నిర్వహిస్తున్న అప్రెంటీస్ షిప్ మేళాలో పాల్గొని విజయవంతంచేయాలన్నారు. ఈ మేళాలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఐటిఐ చేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తెలంగాణ లో జరుగుతున్న సమగ్ర జన కులగణన, భారతదేశ భవిష్యత్తును మార్చుతున్నదా ?

- తెలంగాణలో జరుగుతున్న సమగ్ర జనకుల గణన భారతదేశ భవిష్యత్తు మార్చబోతుందా .
- కాంగ్రెస్ కొత్త నినాదం హిస్సేదార్, భారత దేశ ప్రజలను జాగృతం చేస్తుందా.
- దోపిడీ కులాల పతనం మొదలైందా, ఇది ఆరంభమే అంటున్న బహుజన మేధావులు.
- 2025 లో జరగబోయే జనగణనలో కుల గణన చేర్చకపోతే భారత దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం జరగబోతుందా. - మరొకసారి బిజెపి దేశంలో అధికారం చేపట్టాలంటే ఆర్ఎస్ఎస్ మార్గదర్శకం చేసిన జనకులగణన తప్పదా.- ఓబీసీ నాయకుడిగా మోడీ బహుజన వర్గాలకు న్యాయం చేయబోతున్నాడా.

హన్మకొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 06(తెలంగాణ పత్రిక)గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన ప్రధాన ఎజెండాగా మార్చిన సమగ్ర జనకుల గణన, రాహుల్ గాంధీ జూడో యాత్రలో రాజ్యాంగాన్ని చేత పట్టుకొని హిస్సేదార్ ఎజెండా అని ముందు తీసుకురావడం జరిగింది, అంటే ఈ దేశంలో మెజార్టీ ప్రజలకు ఇన్ని ఏళ్లుగా రావాల్సినటువంటి హక్కులు తమ జనాభా దామాస ప్రకారం దక్కలేదని వారికి ప్రయోజనం కలగాలంటే ఈ దేశంలో జనాభా లెక్కలు జరుగుతున్నప్పుడే కులాల వారిగా లెక్కలు కూడా బయటకు తీయాలని ఎవరు ఎంతమందో లెక్కలు తేల్తే ఆ లెక్కల ప్రకారం వారికి హక్కులను కల్పించాలని వారికి రిజర్వేషన్లను రాజ్యాంగపరంగా కల్పించే బాధ్యత నాది అని రాహుల్ గాంధీ తమ జోడోయాత్రలో గత పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా చెప్పడం జరిగింది, తన మాటలను సమర్థిస్తూ బహుజన కులాలు అంతా కాంగ్రెస్ వైపు నిలుచుని కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలిచేందుకు దోహబడ్డారు కానీ అధికారంలోకి రాలేకపోవడం జరిగింది ఆయన రాహుల్ గాంధీ తమ ప్రమాణ స్వీకారం లో రాజ్యాంగం చేత పట్టుకొని భవిష్యత్తు మొత్తం కూడా రాజ్యాంగం ఇచ్చిన హక్కుల మీద నడిపిస్తామని బిజెపి ఎజెండా ఆర్ఎస్ఎస్ జెండా ఒక్కటేనని కాంగ్రెస్ నూతన ఎజెండా అందరికీ సమాన హక్కులు కల్పించడం అని వారు చెప్పడం జరిగింది పార్లమెంట్ సాక్షిగా వారు జనాభా లెక్కల్లో కులగనలను కూడా చేపట్టాలని అంశాన్ని బలంగా వినిపించడం జరిగింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు వారు కామారెడ్డి డిక్లరేషన్ చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటాను కల్పిస్తామని చెప్పడం జరిగింది కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ అంశాన్ని నీరుగాడ్చే ప్రయత్నం చేస్తుంటే బీసీ వాదులు నాయకులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడిపించి రాహుల్ గాంధీ పైన మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఒత్తిడి పెంచడం జరిగింది, ఉద్యమాల వలన మరియు బీసీ ప్రజల ఒత్తిడికి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర జనకుల గణనకు మార్గదర్శకాలు చేసి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. నవంబర్ 5న రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటించి తెలంగాణ సమగ్ర జనకుల గణన దేశానికి ఆదర్శంగా నిలబోతుందని తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో నిలిచే విధంగా తాము ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. బహుజన కులాల్లో కొత్త ఆశ చిగురించింది చివరికి స్థానిక సంస్థల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా తమ ప్రాతినిధ్యం పెరగాలని తమ ప్రజల్ని చైతన్యపరిచే విధంగా సమగ్ర కుల జనగణనన లో వార్డు మెంబర్ నుండి మంత్రుల వరకు తమ బాధ్యతగా మన ప్రజల్ని సమగ్ర జన కుల గణనలో పాలుపంచుకునే విధంగా నిజాయితీగా తమ సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేసే విధంగా తోడ్పాటు చేయాలని తద్వారా భవిష్యత్తులో మనకు రావాల్సినటువంటి హక్కులను రిజర్వేషన్లను సాధించుకునే అవకాశం ఉంటుందని, అందరూ ఈ సమగ్ర కుల జనగణన లో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను, మరొక అంశం రాహుల్ గాంధీ తమ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే 50% క్యాప్ అనే విధానాన్ని సుప్రీంకోర్టులో అడ్డంకులు సృష్టిస్తున్న సందర్భంగా , రాజ్యాంగ సవరణ ద్వారా ఆ 50% క్యాపిటల్ కూడా ఎత్తివేస్తానని ప్రకటించడం జరిగింది తద్వారా సమగ్ర కుల జన గణన జరిగిన తర్వాత హీస్సేధార్ అంటే బహుజనకు రాలే కాకుండా అప్పర్ క్యాస్ట్ కులాలకు కూడా సమాన హక్కులు రిజర్వేషన్లు దక్కుతాయని జనాభా దామాషా ప్రకారం చిరు ఉద్యోగం నుండి రాష్ట్రపతి వరకు అవకాశాలు అందరికీ వస్తాయని తద్వారా మెజార్టీ ప్రజలకు న్యాయం జరుగుతుందని రాజ్యాంగం ద్వారా మనకు వచ్చే హక్కులను ఎవరు ఆపలేరు అనేది సుస్పష్టం, ఈ సమాజం మార్పు కోసం మొదట అడుగు వేసినటువంటి గౌతమ బుద్ధుడు, జైనుడు, అశోకుడు, చత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రి భాయ్ పూలే, చత్రపతి సాహు మహారాజ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి మరి ఎంతోమంది మహనీయులు కోరుకున్న సమాజ నిర్మాణానికి ఇది నూతన అడుగులని భావిస్తూ ఇప్పటినుండి మన ప్రజల అప్రమత్తంగా ఉండి మనకు రావాల్సిన వాటాన్ని కోర్టు ద్వారా సాధించే విధంగా దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల మీద నిరంతరం ఒక కన్ను వేసి ఉంచాలని భవిష్యత్తు తరాల కోసం మనం అంటే ఈ తరం త్యాగాలకు సిద్ధపడాలని, పోరాటం వల్ల సాధించలేకపోతే కనీసం ఓటు ద్వారానైనా సాధించే అవకాశం మనకు ఉందని మర్చిపోకుండా అందరూ విధిగా తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ తద్వారా భవిష్యత్తు ప్రయోజనాలు మన పిల్లలకు దక్కుతాయని ప్రతి ఒక్కరిని వేడుకుంటూ ఈ సమగ్ర జన గణనలో భాగస్వాములై పూర్తి సమాచారాన్ని నిజాయితీగా ఇవ్వాలని కోరుకుంటూ ధన్యవాదాలు. ఆర్టికల్ రాసింది:తాడిశెట్టి క్రాంతి కుమార్ తెలంగాణ ఉద్యమకారుడు, రాజకీయ విశ్లేషకుడు, హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్, వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట్.

## విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):-** గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 10వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులను మంచిర్యాల ఏసిపి ప్రకాష్, ఆర్ఎంఓ శ్రీధర్ లతో కలిసి పరామర్శించారు. విద్యార్థుల అనారోగ్యానికి కారణం తెలుసుకునేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులతో త్రాగునీరు, ఆహారం నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పాఠశాలలో ఇతర విద్యార్థుల ఆరోగ్య పరీక్షల నిమిత్తం ప్రత్యేక వైద్య నిపుణులను పంపించి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి తెచ్చుకున్న పచ్చడిని తినడం వల్ల అస్వస్థతకు గురయ్యారని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు వేసిన ఇండ్లే టార్గెట్గే దొంగలు





**వెల్దుర్తి నవంబర్ 06 తెలంగాణ పత్రిక**వెల్దుర్తి మండలం లోని ఉప్పు లింగాపూర్ గ్రామంలో గుర్తుతెలియని దొంగలు రెచ్చిపోయి పలు ఇళ్లలో దొంగతనానికి పాల్పడ్డారు అర్థం రాత్రి వెల్దుర్తి మండలం లో ఉప్పులింగాపూర్ గ్రామంలో గుర్తు తెలియని దొంగలు తాళం వేసిన ఇళ్లను ఎంచుకొని దొంగతనానికి పాల్పడి విలువైన వస్తువులను దొంగిలించారు, గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన చాకలి నర్సింలు, ఇంట్లో రెండున్నర తులాల బంగారపు నగలు, రూ 1,50,000 నగదు, సత్తి వినోద ఇంట్లో రూ 50 వేల నగదు 35 తులాల వెండి పట్టీలు, సటి పెద్ద పోచయ్య ఇంట్లో నుంచి రెండు తులాల బంగారం ఆభరణాలు 17 ద్వారా వెండి పట్టీలు 50వేల నగదు కుట్ల ముత్యాలు ఇంట్లో 5 తులాల వెండి చెక్కుడి గుత్తి, అరటిలో బంగారంను దొంగలు దోచుకెళ్లారు, అదే గ్రామానికి చెందిన చాకలి వెంకటయ్య వంచ లక్ష్మారెడ్డి తలకొక్కుల దత్తు శ్రీనివాసులకు చెందిన ఇంటి తాళాలను పగలగొట్టారు అంతటితో ఆగని దొంగలు గ్రామంలోని పలు వీధులలో ఇంటి ముందు నిలిపి ఉన్న ద్విచక్ర వాహనంలో నుండి పెట్రోలు కూడా దొంగిలించారు, ఈ సంఘటనతో ఉప్పు లింగాపూర్ గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు, సంఘటన స్థలాన్ని పోలీసులు క్లూస్ టీం తో సందర్శించి దొంగతనం జరిగిన వివరాలను సేకరించారుదొంగతనం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు పూర్తి వివరాలు పోలీసు దర్యాప్తులో తెలియాల్సి ఉంది తెలియాల్సి ఉంది

## పుట్టిన రోజు సందర్బంగా అన్నదానం

**రాయికల్ నవంబర్ 6(తెలంగాణ ప్రతిక):**రాయికల్ మండలం కిష్టంపేట గ్రామం లోని కోమిరెల్లి తన్మయి-రవి గార్ల కూతురు నిహన్య పుట్టినరోజు సందర్భంగా బుధవారం రోజున జగిత్యాల లోని విశ్వకర్మ వృద్ధాశ్రమం, వాల్మీకి అవాసం తో పాటు 200 మంది పేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు నిండు నూరేళు ఆయురారోగ్యాలతో చిరునవ్వులు చిందిస్తూ..చిరంజీవి గా వర్ధిల్లాలని మనస్పూర్తిగా ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా కిష్టంపేట తాజా మాజీ సర్పంచ్ జానా స్వరూప గోపి మాట్లాడుతూ ఇలా పుట్టినరోజు సందర్భంగా అన్నదానాలు చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని మిగతావారు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోని పుట్టినరోజు నాడు, పెళ్లి రోజులకు ఇలాంటి పుణ్య కార్యక్రమాలు చేసి బీదల ఆశీస్సులు తీసుకోని బావి తరాలకు మార్గదర్శకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కొమురెల్లి రాధ- భాస్కర్, ఆడెపు హరి




కృష్ణ, ఆడెపు వినోద్, కోల రాజ్ కుమార్, మారంపెల్లి గంగారెడ్డి, దానవేణి మల్లేష్, ముత్యాల సతీష్, చాందుపాషా, జోగిని తిరుపతి గౌడ్, బొచ్చు అజయ్, బొంతల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన చంద్రుగొండ లోని బ్రాహ్మణ వీధి

**చంద్రుగొండ మండలం నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)** చంద్రుగొండలోని బ్రాహ్మణ వీధి అధ్వానంగా మారింది. పైప్ లైన్ లు లీకేజ్ అవుతుండడంతో , ఇళ్లల్లో వాడే మురికి నీరు రోడ్లపైకి చేరి ఇబ్బందికరంగా మారింది. వీధిలో వివిధ ఆలయాలు మసీదులు ఉండడంతో నిత్యం భక్తుల రాకపోకలతో రద్దీగా ఉన్న రోడ్డు ఈ విధంగా అధ్వానంగా మారడం భక్తులకు అలాగే ఆ వీధిలో ఉన్న ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ద్విచక్ర వాహనాలకు అలాగే కాలినడకల్లా వెళ్లే ప్రయాణికులకు నిత్యం రద్దీగా ఉన్న బస్టాండ్ కూడా పక్కనే ఉండడంతో ఈ సమస్యను ప్రభుత్వ అధికారులు తీర్చాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## ఉదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక) :**మేడిపల్లి మండలం కాసారం గ్రామానికి చెందిన న్యాత నరసయ్య-రాదాల కూతురు అక్షయ చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతోంది. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయింది.నాన్నకి సరిగ్గా కంటిచూపు లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఎంసెట్ పరీక్ష రాయాగా ఆసిఫాబాద్లో బీఎస్సీ నర్సింగ్ సీటు వచ్చింది. నిరుపేద కుటుంబం కావడంతో ఎంట్రెన్స్ పిజుతో పాటు అడ్మిషన్ ఫీజు కు డబ్బులు అవసరం ఉన్నదని మన ఉదయం ఫౌండేషన్ ను సంప్రదిచగా బుధవారం రూ. 8 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పంచతి బాలరాజు, దండికం మహేష్, న్యాత అక్షయ,



న్యాత రాజం, గడుగు చిన్న రాజయ్య, మ్యాకల గంగాధర్, బర్ల అనుదీప్, దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో విద్యార్థి కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,

**వేద్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 6 (తెలంగాణ పత్రిక)**బుధవారం ధరావత్ జగన్ నాయక్ ఆహ్వానం మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని శంకర్ నగర్ లో రామ్ రెడ్డి చికెన్ మార్కెట్ ప్రారంభించిన కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, హరిప్రసాద్, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ గౌడ్, అధికార ప్రతినిధి కవిడ కుమార్ గణేష్ నగర్ కాలనీ అధ్యక్షులు ఐలయ్య యాదవ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్ నందిత గౌడ్ , అంజమ్మ, తదితరులు ఈ చికెన్ మార్కెట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి,నవంబర్06 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలంలోని కొండాపూరం,పూసల తండా, బొమ్మెర,వల్మిడి, మంచుప్పుల,తీగారం, మైలారం గ్రామాలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన వారి ఇంటికి అలాగే మృతి చెందిన కుటుంబాల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండండి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్,మండల నాయకులు,గ్రామ నాయకులు,యువజన నాయకులు,సోషల్ మీడియా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## హెగ్డోలిలో బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్ 6: పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో ఓబిసి అధ్వర్యంలో బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం బుదవారం నిర్వహించారు. హెగ్డోలిలోని మత్స్యకారులకు బీజేపి సభ్యత్వ నమోదు చేయించారు. కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకుడు మక్కయ్యా బాన్సువాడ ఓబిసి కన్వీనర్ నాగం సాయిలు,రాజు. సాయిలు తదితరులున్నారు.



## ఉపేందర్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వివేక్



మందమర్రి, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఉపేందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పట్టణ పర్యటన భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, ఉపేందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-6-తెలంగాణ పత్రిక:- ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. మామడ మండలం న్యూ సాంగ్వి లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన క్యాడర్ స్కీం, ప్రమోషన్ పాలసీకై కృషి చేస్తాం - ఐఎన్టియుసి



నస్పూర్, నవంబరు 06, (తెలంగాణ పత్రిక): ఐఎన్టియుసి నేతృత్వంలో ఎస్ అండ్ పిసి సిబ్బంది సమస్యలపై ఫిట్ సెక్రటరీ పూదరి సాంబయ్య అధ్యక్షతన బుధవారం ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ అడిషనల్ మేనేజర్ జక్కరెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు హాజరై మాట్లాడుతూ, ఎస్ అండ్ పిసి సిబ్బందికి మెరుగైన క్యాడర్ స్కీం - ప్రమోషన్ పాలసీకై జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారని స్థానికంగా క్వార్టర్ల కేటాయింపు ప్లేడేల వర్తింపు ఔట్ పోస్టులలో మౌలిక సౌకర్యాల కల్పన ఎన్నికల సందర్భంగా విధుల నిర్వహనలో ఎదుర్కొంటున్న సమస్యలు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియుసి గా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు కలవేణ శ్యామ్, గరిగే స్వామి, భీంరావు, ఏరియా నాయకులు వెంగల కుమారస్వామి, నీలం సదయ్య, రౌతు సత్యనారాయణ, వనదీప్, ఫిట్ కమిటీ నాయకులు తోట మల్లేష్, పోలెం శ్రీనివాస్, చక్రధర్, సత్యనారాయణ గడమల్ల శ్రీనివాస్, ఆంజనేయులు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- కులగనలతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం**

**- ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు బంటు చొక్కాయ్య గౌడ్**



తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 06:అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా దేశంలోనే కులగనన ప్రారంభించిన మొదటి రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర నాయకులు బంటు చొక్కాయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి పటేల్ రమేష్ రెడ్డి ఫోటోలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలన్న కులాల వారిగా ఉద్యోగాలకు కల్పించాలన్న సరైన డేటా లేనందున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వివరాల సేకరించి కుల గనలతోనే అన్ని వర్గాలకు,ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లను ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ లో కులగనన చేసి అందరికీ న్యాయం అందించి దేశానికే ఆదర్శంగా నిలవడమే ప్రభుత్వ ఆలోచన కాబట్టి అందరూ దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి రాజారాం డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కౌన్సిలర్లు షఫీ ఉల్లా, ఏలి వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15,16,17, 40,అశోక్ నగర్ కాలనీ లో,ఇంకుడు గుంతలు పూడ్చివేత

**-మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 6. తెలంగాణ పత్రిక కామారెడ్డి పట్టణంలోని బుధవారం అశోక్ నగర్ కాలనీలో 15,16,17, 40,వార్డులో ఎన్నో రోజుల నుంచి ఇంకుడు గుంతలు ఉండడంవల్ల కాలనీవాసులు ఇబ్బందుల పాలవుతున్నందున విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, వెంటనే మున్సిపల్ అధికారులను తీసుకువచ్చి, దగ్గరుండి ఇంకుడు గుంతలను పూడ్చి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, పట్టణ కౌన్సిలర్లు,చాట్ల వంశీ,వనిత రామ్మోహన్, అవధూత నరేందర్,భాస్కర్ గౌడ్, మున్సిపల్ ఏఈ శంకర్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కు అందజేత



భీమారం, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక): భీమారం మండలంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సెగ్యం .లక్ష్మీ అనారోగ్యం తో బాధపడుతున్నారని తెలుసుకున్న చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి 1, 75 , 000 రూపాయల సిఎంఓ నుండి ఎల్ఓసి ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా సెగ్యం లక్ష్మీ స్థానిక ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల నరేష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి శిరీష



మునగాల - ప్రతినిధి, నవంబర్ 6, (తెలంగాణ పత్రిక) మునగాల మండల ప్రత్యేక అధికారి శిరీష మండలంలోని బరాకత్ గూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. రైతులందరూ సన్న రకాల వడ్లను ప్రభుత్వము ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధరతో పాటుగా ప్రభుత్వం అందించే రు 500 బోనస్ ని కూడా పొందాలని సూచించారు. మండల వ్యాప్తంగా 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని అందులో ఏడు కేంద్రాలలో ఆకుపాముల, బరాకత గూడెం, మునగాల, విజయ రాఘవపురం, గణపవరం, నేలమర్రి, నరసింహుల గూడెం, గ్రామాలలోని కేంద్రాలలో సన్న వడ్లను కొనుగోలు చేస్తారని తాడ్వాయి స్టేజ్ దగ్గర గల కొనుగోలు కేంద్రంలో దొడ్డు రకం వడ్లను మాత్రమే కొనుగోలు చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీనదయల్, మండల వ్యవసాయ అధికారి బి రాజు, ఏపీఓ శైలజ, సహకార సంఘం సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ, రైతులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన పిడి విష్ణువర్ధన్‌కు ఘన సన్మానం

**- 11సంవత్సరాలుగా పాఠశాలలో సేవలు..**



సైదాపూర్,నవంబర్06(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమవారం మోడల్ స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేసిన ఉయ్యాల విష్ణువర్ధన్ మానకొండూరుకు బదిలీపై వెళ్లగా బుధవారం మోడల్ స్కూల్ లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విష్ణువర్ధన్ గత 11సంవత్సరాలుగా ఫిజికల్ డైరెక్టర్గా పాఠశాలలో పనిచేసే తమ అమూల్యమైన సేవలు అందించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎస్ఎంసి చైర్మన్ అనగోని రమేష్,మోహన్ రావు, పాకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల ఘన సర్వేకు అందరూ సహకరించాలి చీకటి వెంకన్న గౌడ్



తుంగతుర్తి : నవంబర్ 5 ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి : తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి వెంకన్న గౌడ్ వారు మాట్లాడుతూ. తుంగతుర్తి మండలంలోని తుంగతూర్తి అనీ గ్రామా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది రాజకీయ, మరియు కుల సర్వే కోరకు సమగ్ర ఇంటింటి కుంటుంబ సర్వే 06-11-2024 నుండి 18.11.2024) సర్వే అధికారులు గ్రామంలోని ఇంటింటి కి వచ్చి ప్రతి ఇంట్లోని కుటుంబానికి నెంబరింగ్ స్టికర్ ఇవ్వబడుతుంది.కావున మీ ఇంట్లో ఉన్న కుటుంబీకుల సంఖ్య అధికారులకు తెలిపి వారికి సహకరించగలరని మన ప్రభుత్వం చేసే కులగణన సర్వే వచ్చేటువంటి అధికారులకు సహకరించాలని కోరుచున్నాను.

# పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులకు వినతి పత్రం

**-పుడా సాధన సమితి సభ్యులు.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-06 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడా) ఏర్పాటు కొరకు ఒక్కరోజు కోర్టు విధులను బహిష్కరించి మద్దతు తెలుపాలని న్యాయవాదులకు వినతి పత్రం సమర్పించిన పుడా సాధన సమితి సభ్యులు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ సభ్యులను కలసి పెద్దపల్లి జిల్లా ఏర్పడిన నాటి నుండి పెద్దపల్లికి జరుగుతున్న అన్యాయాలపై సుధీర్ఘంగా చర్చించి, ఈ మధ్యన రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, జిల్లా కేంద్రమైన పెద్దపల్లి పేరున కాకుండా, రామగిరి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పేరుతో జీవో ను తీసుకొని రావడం, పెద్దపల్లి పేరున పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడా) ఏర్పాటు కొరకు పుడా సాధన సమితి చేస్తున్న న్యాయమైన పోరాటానికి, బార్ అసోసియేషన్ మద్దతునిచ్చి ఒక్క రోజు విధులను బహిష్కరించాలని కోరడం తోనే వెంటనే స్పందించి, బార్ అసోసియేషన్ ద్వారా తీర్మానం చేసి మీ న్యాయమైన పోరాటానికి మద్దతుగా కోర్టు విధులను ఒక్క రోజు బహిష్కరిస్తామని అధ్యక్షులు లకిడి భాస్కర్,సెక్రటరీ కోటగిరి వాసు, సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు,లైబ్రరీ సెక్రటరీ బొంకూరి సంతోష్ బాబ్జి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బర్ల రమేష్ బాబు,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్,పుట్ట రవి న్యాయవాదులు బొంకూరి మమతా,ఝాన్సీ ,దోనేటి కిష్టయ్య, తదితరులు హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో పుడా సాధన సమితి నాయకులు బూషణ వేణి రమేష్ గౌడ్, బొంకూరి సురేందర్ సన్ని,కావేటి రాజ గోపాల్, తూముల శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి, అలువాల రాజేందర్, కల్లెపల్లి రవి,తాళ్ళ పల్లి అంజయ్య, గద్దల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షల్లో ఎక్కువ 10 జి.పి.ఏ లు సాధించేలా కార్యాచరణ





**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-06 (తెలంగాణ పత్రిక): రాబోయే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అధిక సంఖ్యలో 10 జీపిఏ వచ్చేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.ఎల్.ఐ.పి అమలు, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు అమలు చేస్తున్న ఎల్.ఐ.పి కార్యక్రమం పకడ్బందీగా జరగాలని, విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ వారికి పాఠ్యాంశాలు సరిగ్గా అర్థమయ్యే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే సరిపోదని, రాబోయే పరీక్షలలో ఎక్కువ మంది విద్యార్థులకు 10/10 జిపిఏ వచ్చే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నల్లగొండ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులుగా పోగుల సైదులు గౌడ్



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 06: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నల్లగొండ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులుగా పోగుల సైదులు గౌడ్ ని నియమించారు. అనంతరం పోగుల సైదులు గౌడ్ మాట్లాడుతూ తనపై కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణాలో పార్టీకి పూర్వ వైభవం సాధనకు తన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తానని అన్నారు. ఇంతటి అవకాశాన్ని కల్పించిన నారా చంద్రబాబు నాయుడు కి సహకరించిన బక్కన నరసింహులు నన్నూరి నర్సిరెడ్డి నెల్లూరి దుర్గాప్రసాద్, జడ రాములు యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ రేషన్ బియ్యం రవాణా పై మెరుపు దాడి చేసిన సీఐ చరమంద రాజు

**- మూడు బొలెరో వాహనంలో 90 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత**

**- తెలంగాణ నుంచి ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్న రేషన్ బియ్యం**

**- సరిహద్దు ప్రాంతంలో పోలీస్ నిఘా వైఫల్యం**

**- పోలీసుల అదుపులో ముగ్గురు డ్రైవర్లు 12 మంది కూలీలు.**

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 06 మఠంపల్లి మండలంలో భారీగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు ఆధ్వర్యంలో బియ్యం రవాణాపై మెరుపు దాడి చేశారు. ప్రతినిత్యం వారు తెలంగాణ నుంచి ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నట్లు పోలీసులు విచారణలోతేలింది. ఇట్టి దాడిలో పట్టుకున్న బియ్యం సుమారుగా 80 క్వింటాలు ఉంటాయని బియ్యాన్ని అక్రమంగా బుధవారం తెల్లవారు జామున తరలిస్తున్నారన్న సమాచారం మేరకు వెంటనే నిఘా ఏర్పాటు



చేశామని తరలిస్తున్న వారు మిర్యాలగూడ, ఆంధ్ర, మఠంపల్లి మండలంలోని కొత్త తండా గ్రామానికి చెందిన వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు వారితోపాటు ముగ్గురు డ్రైవర్లు 12 మంది కూలీలు ఉన్నారనిఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ జరుగుతుందని పట్టుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టుకున్న వాహనాలు (బియ్యాన్ని )మఠంపల్లి పోలీస్ స్టేషన్లో నిలుపుదల చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు . అక్రమ బియ్యాన్ని తరలిస్తే ఉపేక్షించేది లేదని ఎంతటి వారైనా ఉక్కు పాదం మోపుతామని సీఐ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఐడీ



పార్టీ పోలీస్ లు పాల్గొన్నారు. ప్రతినిత్యం సరిహద్దులో పోలీస్ లు గట్టిగా నిఘా ఏర్పాటు చేయాలని ఏమాత్రం ఎవరు పాటుగా ఉండొద్దని జిల్లా ఎస్పీ పలుమార్లు సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించి వారిని హెచ్చరించి చూసనలు ఇచ్చిన తెలంగాణ నుండి ఆంధ్ర ప్రాంతానికి అక్రమ రేషన్ బియ్యం ఎలా వెళుతున్నాయని సామాన్యులు బైకులలో ఆటోలలో ప్రయాణం చేస్తున్నప్పుడు విధిగా తనిఖీలు చేస్తున్న పోలీసులు అక్రమ రేషన్ బియ్యం విషయంలో నిద్రపోతున్నారా అని మండల ప్రజలు వాపోతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రినీ తనికి చేసిన కలెక్టర్



చిగురుమామిడి,నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,పీహెచ్ సీని తనిఖీ చేసిన కలెక్టర్.జిల్లాలోని చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్ తో కలిసి ఫార్మసీ రూమ్,ఐపీ వార్డు,ఓపీ వార్డులు,ల్యాబ్,లేబర్ రూమ్ పరిశీలించారు.ప్రజలకు అందుతున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.స్టాక్ రిజిస్టర్ లో మందుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వైద్యాధికారి సందీప్ రెడ్డి, స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ లీలా తదితరులు ఉన్నారు.

# ఫోటోగ్రాఫర్లు కుటుంబ భరోసాను సద్వినియోగం చేసుకోవాలి

**- తెలంగాణ ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్**

**- చనిపోయిన ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రూ.1,60,000/-ల చెక్కు అందజేత**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–06 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటో,వీడియోగ్రాఫర్స్ అందరూ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ పిలుపునిచ్చారు. స్థానిక పంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా మొదటి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన కన్నం వెంకటకృష్ణ ఆకస్మిక మరణం చేందటంతో కుటుంబ భరోసా పథకం ద్వారా వారి కుటుంబం సభ్యులకు రూ.1,60,000/– (ఒక లక్ష అరవై వేలు ) చెక్కును అందించారు.ప్రమాదవశాత్తు గాయపడిన ఫోటోగ్రాఫర్ వైద్య రాజేందర్ కు రూ.10,000 చెక్కును అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ మాట్లాడుతూ,కుటుంబ భరోసా పథకం నుండి నూతనంగా రూ.100/– పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఫోటోగ్రాఫర్ ల భార్యలకు కుటుంబ భరోసా పథకాన్ని వర్తింపచేయనున్నట్లు తెలిపారు.మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటో, వీడియోగ్రాఫర్స్ కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. ఫోటోగ్రఫీ బిజినెస్ ను అభివృద్ధి చేసుకోవడానికి మేలుకువలను వివరించారు.జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. కాలపరిమితి ముగిసిన పట్టణ, మండల అసోసియేషన్ ఎన్నికలు డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని అన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కొరకు సంఘ అభివృద్ధి కొరకు పలు తీర్మాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా శాశ్వత సభ్యత్వాలలో మహిళా ఫోటోగ్రాఫర్లకు,వికలాంగ ఫోటోగ్రాఫర్లకు 50% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యలను ఘనంగా సన్మానించారు. నూతనంగా నియామకమైన జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,రాష్ట్ర ముఖ్య సలహాదారులు



మహిమాల కేదార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్, న్యాయ సలహాదారులు కుడిక్యాల శ్రీధర్,జిల్లా గౌరవ సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, కుర్మ రమేష్ బాబు, తూర్పాటి సత్యనారాయణ,మోదుంపల్లి రామస్వామి, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు...

రాయికల్ నవంబర్ 6 (తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో గురువారం నుండి శనివారం వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు హోమ



కార్యక్రమం శుక్రవారం శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# సైబర్ జాగృత దివస్ “ కార్యక్రమం ద్వారా సీనియర్ సిటిజన్స్ ను చైతన్యం చేయాలి

**- అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) వెల్లడి**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ హైదరాబాద్ వారి ఆదేశానుసారంగా బుధవారం నిజామాబాద్ ఇంచార్జీపోలీస్ కమీషనర్ సింధూశర్మ, ఐ.పి.యస్.నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ జాగృత దివాస్ లో భాగంగా “ సీనియర్ సిటిజన్స్” ను చైతన్యం చేయడం కోసం అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) పి. కోటేశ్వర రావు పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై.వి.రావు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) మాట్లాడుతూ సాంకేతిక వినియోగం ఎక్కువ కావడం వల్ల సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరిగి పోయిందని, సైబర్ నేరాలకు చెక్ పెట్టడం, సీనియర్ సిటిజన్ కు సమర్ధవంతంగా సేవలందించడం లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని సాంకేతిక పద్దతులకు తగ్గట్టుగా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్నా నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ల యొక్క అవశ్యకత చాలా ఉన్నదని, ఇందు కోసమే పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి 1930 ద్వారా కూడా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని, ప్రధానంగా భాదితులు డబ్బులు పోయిన వెంటనే ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలని, మోసపూరిత లావాదేవీలు జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే వాటిని తక్షణం నిలిపి వేసి సంబంధిత వారి యొక్క ఖాతా ను ఫ్రీజ్ చేసే విధంగా చూడవచ్చని,సైబర్ నేరాల కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి నేరస్థులను గుర్తించడం జరుగుతుందని,వారికి శిక్ష పడేలా చేయడం తద్వారా భాధితులకు న్యాయం చేయడం జరుగుతుంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ కు డిజిటల్ అరెస్టు స్కామ్స్, ఇన్వేస్టుమెంటు (స్టాక్) ఫ్రాడ్స్, ఇంపర్సొనేషన్ (వేషదారణ) ఫ్రాడ్స్ మొదలగు వాటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇందుకోసం నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసులు పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆహ్వానితులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై. వెంకటేశ్వర రావు నిజామాబాద్ ఎ.సి.పి



రాజా వెంకట్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం నిజామాబాద్ సీనియర్ సిటిజన్ ఫారం అధ్యక్షులు మరియు సీనియర్ సిటిజన్స్ మరియు పోలీస్ కార్యాలయం సిబ్బంది. సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–06 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడ్, కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల హాస్టల్లో అన్నదాన కార్యక్రమం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, ఇతర మండల కేంద్రాల్లో కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆరు మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, నల్ల ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలి

**- శంషాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్**

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్: శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలోని హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ, విశ్వహిందూ పరిషత్ బుధవారం రోజున శంషాబాద్ బంద్కు పిలుపునిచ్చింది. ఈ పిలుపుకు మద్దతుగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు కూడా బంద్లో పాల్గొన్నారు.బుధవారం, శంషాబాద్ బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీలో వందలాది హిందూ బంధువులు పాల్గొని జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. విహెచ్పి, బజరంగ్ దళ్ పిలుపు మేరకు శంషాబాద్లోని దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేయబడ్డాయి.అధ్యక్షుడు మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, “హనుమాన్ దేవాలయంలో నవగ్రహాలపై జరిగిన దాడిని తీవ్రంగా



ఖండిస్తున్నాను. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా, ఈ దాడికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. తరచూ హిందూ దేవాలయాలపై ఇలాంటి దాడులు జరుగుతుండటంతో, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని” ప్రభుత్వాన్ని కోరారు.

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామానికి చెందిన జి.మంజుల అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 2,50,000/- రూపాయలు మంజూరు చేపించారు.అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పిడిఎఫ్ బియ్యం పట్టివేత



పాలకుర్తి నవంబర్06 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో మహమ్మద్ వలీషాషా ఇంటి వద్ద అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నాయని సమాచారం రావడంతో పాలకుర్తి ఎస్ఐ డి .పవన్ కుమార్ , కానిస్టేబుల్ రాజ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి తో కలిసి గూడూరు లోని షేక్ వాలీబాషా ఇంట్లో చెక్ చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన 52 బస్తాల పిడిఎస్ రైస్ అవి సుమారు 20 క్వింటాలు వరకు ఉండగా షేక్ వలీపాషా ను విచారించగా తన తమ్ముడైన మహమ్మద్ నజీర్ తో కలిసి పిడిఎస్ రైస్ ను తక్కువ రేటుకు చుట్టుపక్క గ్రామాల్లో కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు కోళ్ల ఫారమ్స్ కు అమ్మి డబ్బు సంపాది స్తున్నామని చెప్పగా వారిద్దరినీ అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి 20 క్వింటాలు పిడిఎస్ రైస్ ను స్వాధీనం చేసుకోనైంది.

# పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలి...

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి**

కొండపాక, నవంబర్ 06, (తెలంగాణ పత్రిక):గ్రామ పంచాయితీ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, జీఓ నెం.51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలను అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం రోజు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిఎల్పిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాముని గోపాలస్వామి మాట్లాడుతూ 11వ పిఆర్సి ప్రకటించిన విధంగా జిఓ నెం 60 ప్రకారం గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, పంచాయితీ కార్మికుల వేతనాలకు ప్రభుత్వమే ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలని, అన్ని అంశాలపైన ప్రభుత్వం స్పందించి తక్షణమే గ్రామ పంచాయతీ కార్మిక, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలతో పాటుగా నిరవధిక సమ్మెకు సిద్ధమౌతామని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు, ఇంటి పన్నులు, భూమి శిస్తులు, మార్కెట్ల నిర్వహణ, దుకాణాల పన్నుల వసూలు, ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక ఎన్నికల పనులు, జనగణనకు సహకారంలో కూడా గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర కీలకమైనదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా తమ ప్రాణాలను సైతం ధారబోస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ సేవలందిస్తున్నారని. అటువంటి పంచాయతీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. 1959లో పంచాయతీరాజ్ శాఖ ఏర్పడిన నాటి నుండి నేటివరకు సంవత్సరాల తరబడి పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని, తరాలు మారుతున్నాయి తప్ప కార్మికుల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేస్తున్న పని పర్మినెంటుకు నోచుకోలేదని, కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2018లో గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మికుల పోరాట ఫలితంగా 2019 అక్టోబర్లో గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51ని విడుదల చేసి సిబ్బంది వేతనాలను రూ.8,500/-లకు పెంచిందని, వేతనాలు పెంచుతూనే పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, మల్టీపర్పస్ వర్కర్లుగా మార్చిన తరువాత ఎవరైనా ఏ పనినైనా చేయాలనే నిబంధన పెట్టి కార్మికులపై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో ఇతర పనులపై వారికి నైపుణ్యం లేక అనేక జిల్లాలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారని, మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. దీంతో ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోనే దిక్కు లేక రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 500 మంది జనాభాకు ఒక కార్మికుడు చొప్పున 36,500 మందిని ఖరారు చేసి ఆన్లైన్లో వారి పేర్లను పొందుపర్చారన్నారు. గడిచిన 15 సంవత్సరాల కాలంలో మరల జనగణన జరగలేదని, ఈ కాలంలో గ్రామ పంచాయతీల విస్తీర్ణంతో పాటు గ్రామలలో ప్రజల సంఖ్య పెరిగిందని, దీంతో గ్రామాలలో పారిశుధ్య అవసరాలు కూడా పెరగడంతో సుమారుగా 13,500 మంది అదనపు కార్మికులను అనేక పంచాయతీలలో నియమించారన్నారు. నియమించిన కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో వారి వేతనాల చెల్లింపులోను, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేక పోతున్నారన్నారు. పంచాయతీల అవసర ప్రాతిపాదికన అదనపు కార్మికులను నియమించి వారికి చెల్లించే వేతనాలు చెల్లించకుండా పాత కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలను అదనపు కార్మికులకు కలిపి పంచి యివ్వడం వల్లన ప్రతినెల రూ.9,500/-లు అందుకోవాల్సిన కార్మికులకు ఈ విధానం వలన రూ.3,000/-ల నుండి రూ.4,000/-ల వేతనాలు మాత్రమే అందుతున్నాయని అన్నారు. చాలీ చాలని వేతనాలతో కార్మికులు పనులు చేస్తున్నారని, 2023లో గత ప్రభుత్వం పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను సేకరించి 2023 ఆగస్టు వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో 52 వేల మంది పంచాయతీ కార్మికులు రాష్ట్రంలో వున్నారని తమ లెక్కలలో ప్రకటిస్తూ ప్రతి కార్మికుడికి రూ.5,00,000 ల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అదనపు కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని, పాత కేటగిరీలను రద్దు చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకొచ్చారని, మల్టీపర్పస్ వర్కర్ పేరుతో అనేక పనులు చేయిస్తున్నారని, జీఓ నెం.51 విడుదల కానంత వరకు పంచాయితీ కార్యదర్శులు,



ఉన్నతాధికారులు లేని గ్రామ పంచాయితీ పరిపాలనలో, గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన కారోబార్, బిల్ కలెక్టర్లు నేడు ఆత్మగౌరవాన్ని చంపుకొని పని చేయాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కలం పట్టుకొని పనిచేసిన కారోబార్, బిల్ కలెక్టర్ల చేత చెత్త ఎత్తించడం, కాలువలు తీయించడం, ట్రాక్టర్ నడిపించడం దారుణమన్నారు. చెల్లిస్తున్నదే అతితక్కువ వేతనాలు, అవి కూడా నెలలతరబడి చెల్లించకపోవడంతో వేతనాలు సరైన సమయంలో అందక కుటుంబాల పోషణ భారమై కుటుంబ అవసరాల కోసం అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. బకాయి వేతనాలు చెల్లించాలని మా యూనియన్ చేసిన అనేక ఆందోళనల తర్వాత కార్మికుల బకాయి వేతనాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పటికీ అనేక పంచాయతీలలో నేటికి కార్మికులకు వేతనాలు అందలేదన్నారు. బకాయి వేతనాల సమస్య తీవ్రంగా ఉన్నదని, కావున ప్రభుత్వం జోక్యం చేసుకొని పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సేవలను గుర్తించాలని, పంచాయితీ సిబ్బంది పర్మినెంట్, జీఓ నెం. 51ని సవరణ, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, జీపీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బర్మ కొమురయ్య, తునికి మహేష్ లు, జిల్లా నాయకులు శంకర్, కనకయ్య, జాలిగామ ప్రభాకర్, పల్లె శ్రీనివాస్, ఆరుట్ల నర్సింలు, పిల్లి లచ్చవ్వ, గడ్డల మల్లవ్వ రాజమౌళి, బాలనర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సి.యం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

మేడిపల్లి, నవంబర్ 6 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన అంకం బక్కన్నకు 19.500/- రూపాయల చెక్ ను వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సహాయంతో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మాజీ యం.పి.పి దొనకంటి ఉమాదేవి రాజరత్నాకర్ రావు, మేడిపల్లి మండల అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి, మేడిపల్లి మాజీ యం.పి.టి.సి మకిలి దాసు, అజిత్ రావు, మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, అన్సర్, ఓలుపుల గంగరాజు లు అందచేయడం జరిగినది.



# మగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ..

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లినియోజకవర్గం,నవంబర్06,(తెలంగాణపత్రిక)తెలంగాణప్రభుత్వంప్రతిష్టాత్మకంగాచేపట్టిన.సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే. (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో భాగం గా చందానగర్ సర్కిల్ లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పి ఎ సి చైర్మన్ అరికపూడి గాంధీ, చందానగర్ కార్పొరేటర్ మంజుల రగునాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో చందానగర్ లొ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ప్రారంభించారు.ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మాట్లాడుతూ ఈ ఇంటింటి సర్వే కార్యక్రమానికి కేటాయించింబడిన ఎన్యుమరేటర్ లు,సూపర్వైజర్ లు క్షేత్ర స్థాయి ప్రతి వివరాలు నమోదు చేస్తూ.ఈ నెల 6 నుండి 19 తేదీ వరకు 14 రోజుల్లో. ఇట్టి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పూర్తి చేయాలని, ప్రజలందరు ఈ యొక్క సర్వే కు సహకరించాలని కోరారు.డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి. మాట్లాడుతూ సుపర్ వైసర్లు, ఎన్యుమరేటర్లు తమ కు కేటాయించిన కుటుంబాలను గుర్తించి ఇంటి నంబరు వగైరా వివరాలను నమోదు ప్రక్రియ నాలుగు వార్డ్ లలో (107 మాదాపూర్, 108- మియాయర్, 109 - హాఫిజ్పేట్, 110 - చందానగర్) ప్రతి ఇంటికి స్టిక్కర్ ను



అతికిస్తున్నారని, ప్రతి వార్డ్ కి ఒక ఇంచార్జి మరియు వార్డ్ లలో ప్రతి సూపెర్వైసర్ కింద 10మంది ఎన్యుమరేటర్ల తొ ఈ యొక్క సర్వే మొదలైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారిని ఉషా రాణి, సుపర్ వైసర్లు, ఎన్యుమరేటర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-6-తెలంగాణ పత్రిక:- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం చేపట్టింది. రాష్ట్రంలోని ఎస్టీ నియోజకవర్గాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కను ఇన్చార్జిగా ఏఐసీసీ నియమించింది. ఇందులో భాగంగానే బుధవారం 'అక్కల్కువ' అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కే.సి.పడవి తరుపున మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క విస్తృత ప్రచారం చేపట్టారు. అస్లీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో లాగ ప్రజాపాలన అందిస్తామని ఓటర్లకు వివరించారు.



# కాలువను సందర్శించిన జూపల్లి అరుణ్

తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి మాధవరావుపల్లి, దావూద్ ఖాన్ పల్లి గ్రామాల రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం %ణ%-28 కాలువను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జూపల్లి అరుణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన %౧%-28 కాలువ సమస్యపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి తక్షణమే చర్యలు చేపట్టి రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోవర్ధన్ సాగర్, మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్**

కుకునూరుపల్లి, నవంబర్ 06, (తెలంగాణ పత్రిక ):సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండలలోనీ లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రైమ్ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు ఉపయోగించే క్రమంలో ఎవరైనా కొత్త నంబర్ నుండి కాల్ చేసి అకౌంట్ న%శీ%బర్, ఓటీపీ గాని అడిగితే చెప్పవద్దని సూచించారు. అటువంటి సమస్య ఏదైనా వస్తే 1930 కాల్ చేసి తెలియపరచాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలపై కూడా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది



పాల్గొన్నారు.

# ప్రమాదాలను పెంచుతున్న రోడ్లపై ధాన్యం కుప్పలు

**- జ్వేల్ సిఐ, సైదా**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 06, (తెలంగాణ పత్రిక):రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం, ధాన్యం రాశుల నిల్వ ఉంచడం వల్ల ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని గజ్వేల్ సీఐ సైదా పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాహనదారులకు రాత్రి సమయాలలో రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పలను గమనించక ప్రమాదం జరిగి చనిపోతున్నారన్నారు. బావి దగ్గర, ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం ఆరబెట్టడం, నిల్వ చేయడానికి ఏర్పాటు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని సూచించారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి రోడ్డుపై పడి చనిపోవడం జరుగుతుందన్నారు. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఇంటింటి సర్వేకు సహకరించాలి: కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06 ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న ఇంటంటి కుటుంబసర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు. బుధవారం ధర్పల్లి మండలం సీతాయిపేట్లో సర్వే తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలో 3,245 ఎన్యుమరేషన్ బ్లాక్లను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ జరుగుతుందని, 9న సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందన్నారు.



## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా దగ్గుపాటి బాబురావు



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 06 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌడిన్య ఫంక్షన్ హాల్ నందు బుధవారం మాల మహానాడు రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగినది. ఇట్టి సదస్సుకు మాల మహానాడు జాతీయ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరైనారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వీర్జాల వేణు బలరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో హుజూర్ నగర్ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ గా దగ్గుపాటి బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ జెఏసి సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ముక్తకంఠంతో ఖండించారు. వర్గీకరణ అంశం పై న్యాయస్థానానికి పార్లమెంటులో చట్టం చేయాలని తెలిసి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ కులాలతో ఆటలాడుకుంటున్నాయన్నారు. నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి తన వంతుగా నిస్వార్ధంగా పనిచేస్తానని తెలియజేశారు. సమావేశానికి వచ్చిన మాల కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్రమల రాములు, తాళ్లమల్ల హుస్సేన్, పోతుల జ్ఞానయ్య, నరసింహారావు, బెంజిమెన్ శ్రీను, కోల్లపూడి దయాకర్, రాములు, మాజీ ఎంపీపీ నిర్మల సైదులు, పున్నయ్య, నరేందర్, కామళ్ల క్రాంతి, కోటమ్మ, భిక్షంసావిత్రి, రాములు, అరుణ్. దశరథ, హరీష్, వినోద్, కిషోర్, బాబు, అరుణ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, ప్రవీణం, రవి, జాన్, బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరికీ మూడేళ్ల జైలు శిక్ష

### - గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి

వర్గల్, నవంబర్ 06, (తెలంగాణ పత్రిక):వర్గల్ మండలంలోని గోవిందా పూర్, వేలూరు తదితర గ్రామాలలో ఆరు నెలల క్రితం జరిగిన దొంగతనాలకు సంబంధించిన నిందితులను గుర్తించి కోర్టులో అప్పగించగా న్యాయమూర్తి మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు గౌరవరం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం వాసర గ్రామం బీబ్యా నాయక్ తండా వాసులు జాదవ్ జయరాం (38), రాథోడ్ (34) లు పలు దొంగతనాలకు పాల్పడగా నిందితులపై 8 కేసులు నమోదైనట్లు తెలిపారు. వీరిపై విచారణ చేపట్టి నూతన టెక్నాలజీ ద్వారా వీరి దొంగతనాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి బంగారు ఆభరణాలు రికవరీ చేయడమే కాకుండా కోర్టులో పూర్తి వివరాలతో చార్జిషీట్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మంగళవారం నిందితులపై నేరం రుజువు కావడంతో గజ్వేల్ అదనపు ప్రథమ శ్రేణీ న్యాయమూర్తి ప్రియాంక నేరస్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఈ కేసు ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన విజయ సుధా, కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, గౌరారం అప్పటి ఎస్సై శివకుమార్, ప్రస్తుత ఎస్సై కరుణాకర్ రెడ్డి, ములుగు సీఐ విజయకుమార్, కోర్టు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అభినందించారని, త్వరలో రివార్డు కూడా అందజేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

## విద్యార్థి నాయకుడు నాగరాజు కు డాక్టరేట్



మునగాల - ప్రతినిధి, నవంబర్ 6, (తెలంగాణ పత్రిక) మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు సోమపంగు నాగరాజు (నాగేంద్రబాబు) కు ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో పబ్లిక్ , ప్రైవేట్ రంగ బ్యాంకుల ఉద్యోగిపై వృత్తిపరమైన ఒత్తిడి ప్రభావం పనితీరు - ఎంపిక యొక్క తులనాత్మక అధ్యయనం అనే అంశంపై సీనియర్ ప్రొఫెసర్ శ్రీరాములు పర్యవేక్షణలో పి ఎచ్ డి థీసీస్ సమర్పించినందుకు గాను డాక్టరేట్ ప్రకటిస్తున్నట్టు ఓయు ఒక ప్రకటన విడుదల చేసింది. సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన నాగరాజు చిన్నతనం నుంచి విద్యార్థి, సమాజిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అడుగుపెట్టి, 2009 జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం జరిగింది. అంతేకాక ఉస్మానియా వేదికగా జరిగిన అనేక విద్యార్థి, సామాజిక ఉద్యమాలలో చురుకుగా, పాల్గొన్నారు. పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్ల కోసం రాష్ట్రం లో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం జరిగింది. వైఎస్ షర్మిల స్థాపించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేసిన నాగరాజు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ , విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై రాజీ లేని పోరాటం చేశారు. ఎప్పుడు తను చదువును నిర్లక్ష్యం చేయలేదు ఉద్యమాలతో పాటు తన చదువును సమన్వయ పరచుకుంటూ డాక్టరేట్ డిగ్రీ సాధించటం గొప్ప విషయంగా తోటి విద్యార్థులు కొనియడుతున్నారు. నాగరాజు కు డాక్టర్ డిగ్రీ రావడం పట్ల పలువురు ప్రొఫెసర్లు విద్యార్థి నాయకులు, స్నేహితులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ప్రజా ఉద్యమాలను బలపరచండి....

### - రైతు భరోసా రుణమాఫీ అమలు పరచాలి
### - రోడ్లు సాగునీటి కాలువలు నిర్మాణం చేయాలి
### - రైతు భరోసా ఏకకాలంలో చెల్లించాలి
### - పరిశ్రమలు నిర్మించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
### - మహాసభలో తీర్మానాలు చేశారు

కొండపాక, నవంబర్ 06, (తెలంగాణ పత్రిక):ప్రజా ఉద్యమాలు ఊపిరిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఎం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం దుద్దెడలో గ్రామంలో పార్టీ మండల మూడవ మహాసభ జగపతి నాగరాజు, మూడోజు కనకచారి అధ్యక్షతనలో నిర్వహించారు. మహాసభ అనంతరం ఉమ్మడి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, శశిధర్ లు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయని అన్నారు. రైతాంగానికి సాగునీరు అందించడంలో ప్రభుత్వం నత్తనడకన నడుస్తుందన్నారు. మండలంలోని గ్రామాలకు రోడ్లు వేయకపోవడంతో అనేక గ్రామాల ప్రజలు వర్షం పడితే నడవలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. మండలంలో కుటీర పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, తదితర సమస్యల పైన ఈ మహాసభలో తీర్మానాలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో పది నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు పూను కోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే ప్రజలు సహించరన్నారు. గత ప్రభుత్వాలకు చెప్పిన బుద్ధి వీరికి కూడా చెపుతారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ మాఫి చేయడంలో లోపాలు ఉన్నాయని నలభ శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని, ఆరు గ్యారెంటీల అమలకు స్పష్టమైన ప్రణాళిక లేదన్నారు. హామీల అమలకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఎర్రజెండా నీడలో ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. సిపిఎం పార్టీ మండలంలో అన్ని వర్గాల, తరగతుల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుంది అన్నారు. కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల తదితర ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని మండల సమగ్ర అభివృద్ధి కోసం అనేక ఆందోళనలు, పోరాటాలు చేస్తుందని అన్నారు. డిసెంబర్ 1,2 తేదీలలో గజ్వేల్ పట్టణంలో జరిగే జిల్లా సిపిఎం పార్టీ మూడవ మహాసభల జయప్రదానికి ప్రజలు, శ్రేయోభిలాషులు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలనికోరారు. అనంతరం సిపిఎం పార్టీ ఉమ్మడి మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నికను నిర్వహించారు. ఉమ్మడి మండల సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా అమ్ముల బాల్ నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ పార్టీ నమ్మకంతో పెట్టిన భాధ్యతను ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతానన్నారు. ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజల సమస్యలు గాలికి వదిలేసి ఒకరిపై ఒకరు మాటల యుద్ధం సాగించడం సరైనది కాదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్మికులతో చెలగాటమాడడం ఏమిటి అని ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు



పరచకుండానే సమగ్ర సర్వేల పేరుతో వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు రూ. 26వేలు పెంచాలని, ఈఎస్ఐ, పిఎఫ్ చట్టబద్ధ సౌకర్యాలు అమలు కోసం ప్రభుత్వపై ఒత్తిడి తేవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల సాధన సిపిఎం ఎప్పుడు ముందుంటుదని అన్నారు. ఉమ్మడి మండల కమిటీ కార్యదర్శిగా అమ్ముల బాల్ నర్సయ్య సభ్యులుగా మూడోజు కనకాచారి, జగపతి నాగరాజు, మీసా ఐలయ్య, తాటోజు రవీంద్రచారి, కొమురయ్య, ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బండకంధి ఆరుణ్ కుమార్, చొప్పరి రవి కుమార్, దాసరి ప్రశాంత్ నాయకులు దాసరి బాలమల్లు, గజబింకరి బాలకిషన్, దొమ్మాట రోడ్డ బెల్లమయ్య, మూత ఎల్లయ్య, జక్కుల నర్సింలు, పోశయ్య, నర్సింలు, మల్లేశం, లింగయ్య, సుధాకర్, రాజు, శ్రీనివాస్, అమ్ముల బాల్ లక్ష్మి, బర్మ భారతి, లచ్చవ్వ, కళావతి భాగ్యమ్మ, లక్ష్మి, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 06, (తెలంగాణ పత్రిక):గురుకుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వాటిని నిర్వీర్యం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురుకులాల్లో జరుగుతున్న వరుస సంఘటనల వల్ల పిల్లల్ని చదివించాలంటేనే భయపడే పరిస్థితులు గురుకులాల్లో నెలకొన్నాయని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దళిత, గిరిజన, బహుజన, మైనార్టీ వర్గాల్లో ఉన్న పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని మహోన్నత లక్ష్యంతో ఏర్పాటుచేసిన గురుకుల విద్యాలయాలన్నీటిని సమస్యల కూపంలోకి నెడుతూ వాటిని పర్యవేక్షించే దిక్కు లేక నిర్వీర్యం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యార్థుల్ని ఎవరెస్టు ఎక్కిస్తే ఇవాళ ఎలుకలు కరిచే పరిస్థితికి గురుకులాల్ని దిగజార్చారన్నారు. కేసీఆర్ ఒక్కో విద్యార్థి మీద 1,20,000 ఖర్చు చేస్తూ కార్పొరేట్ స్థాయి విద్యనందించి వాళ్లను ఇంజనీర్లుగా డాక్టర్లుగా లాయర్లుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తే నేడు గురుకుల విద్యార్థులు సరైన ఆహారం అందక ఆసుపత్రి పాలయ్యే దుస్థితికి తీసుకువచ్చారన్నారు. వరుసగా గురుకులాల్లో పాముకాటుతో, కరెంట్ షాక్ లతో, ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తుందన్నారు. వెంటనే గురుకులాల్లో హెల్త్ సూపర్వైజర్లను నియమించడంతోపాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించి అదేవిధంగా పౌష్టికాహారం కల్తీ లేకుండా పిల్లలకు అందించాలని కోరారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ



నిర్లక్ష్య వైఖరి వల్ల గురుకుల విద్య మీదనే కుట్ర చేస్తుందనే అనుమానం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఒకవైపు ప్రపంచ స్థాయి గురుకులాల్ని చెబుతూనే మరోవైపు ఉన్న గురుకులాల్ని నిర్వీర్యం చేసే చేయడం దుర్మార్గమని, గురుకులాల్లో చదువుతున్నది పేద దళిత బడుగు బలహీన వర్గాల పిల్లలేనని వారి సంక్షేమాన్ని చూసే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. పదేపదే గురుకులాల్లో వరస సంఘటనలు జరుగుతున్న విద్యార్థుల ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి గురుకులాల్లో జరుగుతున్న సంఘటన మీద సమీక్షించి వారికి కావలసిన అన్ని వసతుల్ని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటా..

### - 9న టెంట్ వేసుకొని ఇంటి వద్ద ఉంటా దరఖాస్తులు ఇవ్వండి
### - దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వం
### - రైతు పండించిన ప్రతి గింజ కొనాలి, బోనస్ ఇవ్వాలి
### - ప్రభుత్వంపై నమ్మకం లేకనే ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకుంటున్నారు
### -హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ నవంబర్ 6 (తెలంగాణ పత్రిక)దళిత బంధు విషయంలో తన ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హుజరాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పాయిలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజురాబాద్ లోని సుమారు 20వేల కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తుందన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో పాటు తనపై కూడా కాంగ్రెస్ నాయకులు కావాలని బదనాం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలు పలుమార్లు దళిత బందు పై ప్రభుత్వాన్ని నిలదీశానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. దళిత బంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని, వెంటనే నియోజకవర్గంలోని దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 9న తాను హుజురాబాద్ లోని ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు. దరఖాస్తులను కలెక్టర్ వద్దకు స్వయంగా తానే తీసుకువెళ్లి కలెక్టర్కు అందజేస్తానన్నారు. ఈనెల 20 లోపు దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు. ఒక్కో రైతు క్వింటాల్ పై 900 రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని మిగిలిన 60% రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సన్న వడ్లను గుర్తించేందుకు కొత్తగా మిషన్లు తీసుకువచ్చి దానిలో ఒక గింజను వేసి నిర్ధారించడం ఎంతవరకు సరైందని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో 90%



దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు. రైతులను రుణమాఫీ, బోనస్, రైతు బీమా, రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దిగముంచిందన్నారు. రైతులు ప్రభుత్వానికి అమ్మిన వడ్లకు కూడా డబ్బులు ఇస్తారో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే పత్తి పండించిన రైతులకు కూడా 7000 నుంచి 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 5000 కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ కొండ్ర నరేష్, తొగరు సదానందం, మారపల్లి సుశీల, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టుకు గౌరవ డాక్టరేట్

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 06 నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కుంచం శ్రీనివాస్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీలంక యూత్ పార్లమెంట్ విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి, అంతర్జాతీయ దౌత్య వేత్తల అధ్యక్షుడు అహమ్మద్ సాదిక్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. కుంచం శ్రీనివాస్ జర్నలిజం వృత్తిలో 25 ఏళ్లుగా కార్మికులు, బడుగు, బలహీన వర్గాల పక్షాన అనేక వార్తా కథనాలతో జాగృత పరిచినందుకు గాను ఈ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ చైర్మన్ రెహమాన్ వెల్లడించారు. సామాజిక సేవలందిస్తూనే ప్రజా జాగృతి తెలుగు దినపత్రిక మరియు టీవీతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండడం అభినందనీయమని కొనియాడారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని సరస్వత పరిషత్ లో జరిగిన కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్ కు గౌరవ డాక్టరేట్ తో పాటు గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ చైర్మన్ రెహమాన్ చేతులమీదుగా గ్లోబల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఎక్సెలెన్స్ అవార్డు అందుకున్నారు. మీడియా రంగంతో పాటు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కుంచం శ్రీనివాస్ కు గౌరవ డాక్టరేట్ ఇవ్వడం సంతోషకరంగా ఉందని ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మన దేశ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ డాక్టర్ సంకిత్ సంపత్ కార్పుడే, శ్రీలంక యూత్ పార్లమెంట్ కు చెందిన ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ మంత్రి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముక్తి మూన్, జిహెచ్ఆర్ టి చైర్మన్ ఎంఎచ్ రెహమాన్ , తెలంగాణ అధ్యక్షులు శ్రీనివాస్ జి హెచ్ ఆర్టి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

